ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 175 పేజీలు: 16 వెల: 6.50




## ఎపి, కర్ణాటకకు 'రైలు' వరాలు

రూ. 1264 కోట్లతో మల్టీ ట్రాకింగ్ రైలు ప్రాజెక్టు 5లో

2028-29 నాటికి పూర్తి: కేంద్ర కేబినెట్ నిర్ణయం

రూ. 3030 కోట్లతో భవ్య రసాయన స్కీమ్‌కి ఆమోదం

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



## యువత స్పందనకు మోడీ ధన్యవాదాలు

### ఇన్‌స్టా వీడియోలో ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 24:** పేపర్ లీకేజీలను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టనున్న చర్యలపై యువత నుంచి వచ్చిన సానుకూల స్పందనకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. పేపర్ లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న కార్యాచరణపై తాను ఇన్‌స్టాగ్రామ్‌లో విడుదల చేసిన వీడియోకు యువత విశేష స్పందన తెలిపిందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా తమ విలువైన సూచ >>2

## పేపర్ లీక్ కేసుల్లో కఠిన శిక్షలు 2లో

పదేళ్ల జైలు, పదికోట్ల జరిమానా

బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

## రైల్వే సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ రాజీనామా 2లో

# ధర్మేంద్ర ప్రధాన్‌పై నేడు నిర్ణయం!



శుక్రవారం న్యూఢిల్లీలో సిజెపి ప్రతినిధులు సౌరవ్‌దాస్, అశుతోష్‌లతో చర్చలు జరిపిన కేంద్రమంత్రులు నడ్డా, జితేంద్ర

### సిజెపి రెండు డిమాండ్లకు కేంద్రం ఓకే

### ఢిల్లీలో తీవ్రస్థాయి ఆందోళనల మధ్య కీలక చర్చలు జరిపిన కేంద్రమంత్రులు నడ్డా, జితేంద్ర

### విద్యామంత్రి రాజీనామా చేస్తేనే ఆందోళన విరమిస్తామన్న సిజెపి

**న్యూఢిల్లీ,జులై 24:** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై నిరసనల నేపథ్యంలో, పరీక్షలలో జరిగిన అవకతవకలకు సంబంధించిన డిమాండ్లపై పరిష్కారం కనుగొనే ప్రయత్నంలో భాగంగా శుక్రవారం ఢిల్లీలోని విఠల్‌భాయ్ పటేల్ హౌస్‌లో కేంద్ర ప్రభుత్వం, కాక్‌రోచ్ జనతా పార్టీ (సిజెపి) ప్రతినిధుల మధ్య కీలక సమావేశం జరిగింది. ప్రభుత్వం తరపున >>2

# ఎన్‌టిఎలో భారీ ప్రక్షాళన



## 47 మంది అధికారుల తొలగింపు

### పరీక్షల నిర్వహణలో సంస్కరణలకు కేంద్రం శ్రీకారం

### చర్యలపై సుప్రీం ప్రశ్నించడంతో వెంటనే ప్రకటించిన ప్రభుత్వం

### కొందరిపై క్రిమినల్ చర్యలు మొదలైనట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,జులై 24:** జాతీయ స్థాయిలో పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వరుస పేపర్ లీక్ ఆరోపణలతో విమర్శలు ఎదుర్కొంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఎన్‌టీఏలో పనిచేస్తున్న 47 మంది అధికారులు, సిబ్బందిని సేవల నుంచి తొలగించినట్లు సమాచారం. వీరిలో కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కొందరిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎన్‌టిఎ సంస్థలో పూర్తిస్థాయి పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నారు. సంస్థ యొక్క పరిపాలనా నిర్మాణాన్ని పూర్తిగా మార్చి, నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు కొత్త సంస్కరణలను అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఒక నెలలో ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తవుతుందని తెలుస్తోంది. ఇటీవల రాజ్యసభలో కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ ఎన్‌టీఏలో ప్రస్తుతం మొత్తం 39 శాశ్వతపోస్టులే ఉన్నాయని, అందులో 16 కొత్త పోస్టులు కూడా ఉన్నాయని వెల్లడించారు. అవసరానికి అనుగుణంగా సంస్థ తాత్కాలిక ప్రాతిపదికన అధికారులు, సిబ్బందిని నియమించుకుంటుందని ఆయన తెలిపారు. ఎన్‌టిఎ ఒక స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా పనిచేస్తోందని పేర్కొన్న మంత్రి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు డైరెక్టర్ స్థాయిలో 8, జాయింట్ డైరెక్టర్ స్థాయిలో 8 పోస్టులను కేంద్ర స్టాఫింగ్ పథకం ద్వారా భర్తీ చేసేందుకు సృష్టించినట్లు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో వివరించారు. కేంద్ర విద్యాశాఖ పరిధిలోని ఉన్నత విద్యా విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ఎన్‌టిఎను 2017లో స్థాపించారు. దేశవ్యాప్తంగా ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఈ సంస్థ నిర్వహిస్తోంది. ఇదిలా ఉండగా, ఎన్‌టీఏ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం. పరీక్షల నిర్వహణలో ఉన్న అన్ని లోపాలను గుర్తించి, వాటిని నెల రోజుల్లో సరిదిద్దే కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే అవకాశం లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, నీట్ యూజీ-2026 పరీక్ష >>2

## పార్లమెంటులో ఐదోరోజునా ప్రతిష్టంభన

### రాజ్యసభలో ప్రవేశపెట్టిన 'వందేమాతరం' బిల్లు, విపక్షాల నిరసన 2లో



# ముందు ముందు ఎఐ టీచర్ వస్తున్నారు..

### డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి: మంత్రి లోకేష్

**పోలవరం జిల్లా ప్రతినిధి, జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పోలవరం జిల్లా (రంపచోడవరం)లో శుక్రవారం నిర్వహించిన పిటిఎం కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి, ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు క్యూ కట్టేలా చర్యలకు శ్రీకారం చుట్టినట్టు ఆయన ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరంలో వివిధ ప్రైవేటు పాఠశాల నుంచి 1,10,000 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అదనంగా చేరినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పోలవరం జిల్లాలో వివిధ మారుమూల గ్రామాల్లో 200 పాఠశాలలకు శాశ్వత భవనాలను నిర్మించి, పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. తల్లికి వందనం ద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య పట్ల జోష్ నింపినట్టు ఆయన ప్రకటించారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, మళ్ళీ డి ఎస్ సి నిర్వహించి 3వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలను స్పందించి భవిష్యత్తులో కలెక్టర్, ఐపీఎస్ ఇంజనీర్, టీచర్ ఇలా విద్యార్థుల మక్కువను బట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిం >>2

# సర్కారీ బడులకు రాజయోగం

### యేడాదిలో ప్రైవేటు స్కూళ్ల నుంచి వచ్చి చేరిన 1.10లక్షల మంది విద్యార్థులు

### హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలు 10శాతం పెంపు, గిరిజన విద్యార్థులకు ఐఐటి కోచింగ్

### పోలవరం జిల్లాను రాష్ట్రంలో నం.1 చేస్తా: మెగాపేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో సిఎం చంద్రబాబు

**పోలవరం జిల్లా ప్రతినిధి,జులై 24 ప్రభాత వార్త:** పోలవరం జిల్లాను రాష్ట్రంలో నెంబర్ 1 జిల్లాగా అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అల్లూరి సీతా రామరాజు నాడయాడిన ఈ నేల భారత స్వాతంత్రోద్యమములో ఒక మైలు రాయి అని, అందుకే ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. శుక్రవారం పోలవరం జిల్లా పర్యాటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద రంపచోడవరం యం. ఎల్ ఏ. మిరియాల శిరీష దేవి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా రంపచోడవరం జిల్లా పరిషత్ పాఠశాల వద్దకు చేరుకున్న ముఖ్య మంత్రికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. పాఠశాల ఆవర్ణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి, అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు,



శుక్రవారం రంపచోడవరం జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, సభకు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

మంత్రి లోకేష్ విద్యార్థుల చదువు, విద్యాబోధన్, మధ్యాన భోజనం, మొక్కల పెంపకం వంటి అంశాలను చర్చించారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం డబ్బులు ఖాతాల్లో జమా అయింది లేనిది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నాటి సంరక్షిస్తున్న మొక్కలను పరిశీలించి చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములో సిఎం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. విద్యా వ్యవస్థలో >>2

# 8 కొత్త డ్రై పోర్టులకు ఓకే

### శ్రీసిటీ, చిట్యాల సహా 9 ప్రతిపాదనలపై కేంద్రం పరిశీలన



కేశినేని శివనాథ్

**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి, ఎగుమతి లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల కల్పనపై విజయవాడ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) పార్లమెంట్‌లో ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపోలు కంటైనర్ ఫ్రైట్ స్టేషన్ల సాధారణంగా డ్రై పోర్టులు (పొడి రేవులు) అని పిలిచే అంతర్గత రేవుల విస్తరణ, వాటి మంజూరు ప్రమాణాలపై ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ ఈరోజు లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, నౌకాయానం మరియు జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ ఎంతో సానుకూలమైన లిఖితపూర్వక సమాధానాన్ని ఇచ్చారు. ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నల ఆధారంగా, దేశవ్యాప్తంగా కస్టమ్స్ (దితీ।ది) అంతర్ మంత్రిత్వకమిటీ 8కొత్త డ్రై పోర్టుల ప్రతిపాదనలకు అధికారికంగా ఆమోదం తెలిపిందని, మరో 9 నూతన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోందని కేంద్ర మంత్రి సభకు వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని లేవనెత్తిన ఈ ప్రశ్న ద్వారా కేంద్ర భవిష్యత్తు ప్రణాళికలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణలోని ఫతేపూర్ డ్రై పోర్టు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా ఆమోద ముద్రవేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి అత్యంత కీలకమైన శ్రీసిటీ (ఆంధ్ర ప్రదేశ్) ప్రతిపాదనతో పాటు చిట్యాల (తెలంగాణ) డ్రై పోర్టు ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ చురుకైన పరిశీలన మరియు మూల్యాంకనంలో ఉన్నాయని మంత్రి తెలిపారు.

**నిబంధనల సడలింపు జోనింగ్ విధానం:** కొత్త డ్రై పోర్టుల ఏర్పాటుకు >>2

## ఎంఎంసి వైద్య విద్యార్థి ఆత్మహత్య



**విశాఖపట్నం, జులై 24 ప్రభాతవార్త:** ఆంధ్రా వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఫొరెన్సిక్ మెడిసిన్ చదువుతున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థి కాశీ మళ్ల ఠాకూర్ నాథ్ (30) పీజీ హాస్టల్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు వన్ టౌన్ పోలీస్‌లు తెలిపారు. విజయవాడ పడమటకు చెందిన హైకోర్టు న్యాయ వాది కుమారుడు ఠాకూర్‌నాథ్ ఈఏడాది ఫిబ్రవరిలో ఫస్ట్ ఇయర్ ఫొరెన్సిక్ పీజీలో చేరారు. లోగడ సిద్దార్థ మెడికల్ కాలేజీలో యంబీబీయస్ చదువుతున్నప్పటి నుంచి ఠాకూర్ నాథ్ మానసిక అనారోగ్యంతో భాధ పడుతూ మందులు వాడుతూ >>2

## అమరావతి నిర్మాణం వేగంగా జరపండి

### కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ.జులై 24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ సి.ఎన్. సురేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలో పైప్‌లైన్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ నిర్మాణ పనుల పురోగతి, టెండర్ల ప్రక్రియ, నిర్మాణ పనుల కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అమరావతిలో నిర్మించనున్న సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ పూల్ ఆఫీస్ అకామోడేషన్ ప్రాజెక్టుకు రూ.1,299.08 కోట్ల అంచనా వ్యయంతో రాయపూడి గ్రామంలో 5.53 ఎకరాల విస్తీర్ణంలో 2,16,032 చదరపు మీటర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను సెప్టెంబర్ మొదటి వారంలో పిలవనున్నట్లు వెల్లడించారు. ఇందులో జీ+13 అంతస్తులతో ఒక బ్లాక్, బి+10 అంతస్తులతో మరో బ్లాక్ నిర్మించనుండగా, సుమారు 8,000 మంది అధికారులు, ఉద్యోగులకు అవసరమైన కార్యాలయ వసతులు కల్పించనున్నారు. జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకమోడేషన్ ప్రాజెక్టుకు రూ.1,234.91 కోట్ల అంచనా వ్యయంతో ఇనవోలు గ్రామంలో 17 ఎకరాల విస్తీర్ణంలో 2,90,762 చదరపు మీటర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను ఆగస్టు మొదటి వారంలో పిలవనున్నట్లు తెలిపారు. ఇందులో రెండు బేస్‌మెంట్‌లతో 11 టవర్లు, మొత్తం 1,504 నివాస గృహాలు నిర్మించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను 2029 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఈ భవనాలు 4స్టార్ గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించబడనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరా గాంధీ నేషనల్ >>2

## ఎన్‌హెచ్ 42 అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.679 కోట్లు: డి.సిఎం పవన్

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఎన్‌హెచ్ 42 అభివృద్ధి పనుల కోసం రూ.679.71 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌హెచ్42 అప్‌గ్రేడేషన్‌కు భారీగా నిధులు కేటాయించడంతో ఏపీలో రహదారి కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రవాణా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ఈ ప్రాజెక్ట్ కీలకంగా మారనుందని పేర్కొన్నారు. మెరుగైన రహదారి సౌకర్యాల వల్ల పరిశ్రమలు, వ్యాపార కార్యకలాపాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. లక్షలాది మంది ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణ సౌకర్యం అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# ప్రధాని పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

### డిజిపి హరీష్ కుమార్ గుప్తా

**విజయనగరం, జులై 24 ప్రభాతవార్త:** భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి ఆగస్టు 1న విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన ఎయిర్ పోర్టు టెర్మినల్, ట్రంపెట్, మీటింగ్ నిర్వహించే ప్రజా వేదిక, వీఐపీ వాహనాలు పార్కింగ్ చేసేందుకు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం, మీటింగ్ హాజరయ్యేందుకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాల పార్కింగ్ కు కేటాయించిన పార్కింగ్ స్థలాలను, సందర్శించి, ఏర్పాట్లును పరిశీలించి, సంబంధిత అధికారులకు డిజిపి పలు సూచనలు చేసారు. ప్రధాన మంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఇబ్బందులు తలెత్తకుండా భద్రత చర్యలు



శుక్రవారం ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలను రెగ్యులేట్ చేసేందుకు, వాహనాలకు పార్కింగ్ స్థలాల్లో నిలిపేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను ఏ ప్రాంతంలోని పార్కింగ్ చేయాలో స్పష్టంగా మార్గ నిర్దేశం చేయాలన్నారు. ఎయిర్ పోర్టు పరిసరాలు, సభా స్థలం, పార్కింగ్ స్థలాలను మరియు ఎయిర్ పోర్టు పరిసరాల్లోని ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా యాంటీ సెబిటేజ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్, ఎస్.పి.జి. భద్రత సిబ్బందితో సమన్వయంతో పని చెయ్యాలని అధికారులను డిజిపి ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు పార్కింగ్ కు ప్రత్యేకంగా ఐదు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు, వీటికి అదనంగా మరో 9 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ డిజిపికి పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ప్రధాని పర్యటనకు భద్రత ఏర్పాట్లను 17 విభాగాలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేపట్టామని, భద్రత పర్యవేక్షణకు సీనియర్ పోలీసు అధికారులను నియమించామన్నారు. ప్రారంభోత్సవంకు విజయనగరం, >>2

25-7pg2exHMNWJQE.qxd:25-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1



# సర్కారీ బడులకు రాజయోగం



శుక్రవారం రంపచోడవరంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్

>> సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని అన్నారు. పాఠశాల విద్యాశాఖ రూపొందించిన డ్రగ్స్ వద్దు బ్రో హ్యాండ్‌బుక్‌ను ఆయన ఆవిష్కరించారు. బడి కోసం డోనర్ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టల్ ప్రారంభించిన వెంటనే రంపచోడవరం ఉన్నత పాఠశాల అభివృద్ధికి మీ సేవా ఆపరేటర్ పూర్వ విద్యార్థి చిట్టిబోయిన ఉదయ్ కుమార్ రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పారిశ్రామికవేత్త పూర్ణచంద్రరావు రూ.4 కోట్ల విరాళాన్ని ప్రకటించి ముఖ్య మంత్రికి చెక్కులను అందజేశారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో వివిధ శాఖల పనితీరును సభలో చదివి వినిపించి, చక్కటి పనితీరు కనబరిచిన అధికారులను అభినందించారు. వారికి సభికులతో చప్పట్లు కొట్టించారు. తల్లిదండ్రులిద్దరూ పిల్లల బాధ్యత తీసుకోవాలని అన్నారు. కొత్తగా జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి సారి పోలవరం జిల్లాకు వచ్చానని, అందరూ ఎంతో ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొంటూ తాను కూడా ఒక టీచర్‌గా మారానని, నేర్చుకోవడానికి విద్యార్థిగా, తల్లిదండ్రులకు చెప్పడానికి మెంటర్‌గా వ్యవహరిస్తున్నానని పేర్కొన్నారు. పిల్లల బాధ్యతను తల్లి, తండ్రి ఇద్దరూ తీసుకోవాలని, తల్లిదండ్రులిద్దరూ పిల్లల భవిష్యత్తుపై శ్రద్ధ పెడితే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. పేరెంట్-టీచర్స్ సమావేశాలకు తల్లులతో పాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రజల ఆదరణ పెరుగుతోందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు ప్రారంభమయ్యాయని సీఎం అన్నారు. విద్యార్థుల మార్కులు తగ్గితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మార్కులు తగ్గినట్లేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు వెళ్లే పరిస్థితి ఉన్నప్పటికీ, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారు 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది చేరారని తెలిపారు. గిరిజన విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలను మరింత పెంచుతామని తెలిపారు. హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థుల డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని చెప్పారు. విద్యే పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి అని, విద్య ద్వారానే తెలుగు వారు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు పిల్లలను భారంగా భావించే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు పిల్లలే కుటుంబానికి సంపద, ఆదాయ వనరులుగా మారుతున్నారని అన్నారు. ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లుల ఖాతాల్లో ఎక్కువ మొత్తంలో తల్లికి వందనం నిధులు జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, ప్రతి నెలా మొదటి తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, సోలార్ విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించేలా చర్యలు తీసుకుం టున్నామని, సంక్షేమ పథకాలతో పాటు ప్రజలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నా రు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్టీ కమిషన్ చైర్మన్ బుజ్జి రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో ఐదో రోజూ ప్రతిష్టంభన

## రాజ్యసభలో ప్రవేశపెట్టిన 'వందేమాతరం' బిల్లు

### సోమవారానికి సభలు వాయిదా

**న్యూఢిల్లీ,జులై 24:** ప్రశ్నాపత్రం లీక్ వివాదం, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ తదితర అంశాలపై పార్లమెంట్ ఉభయ సభల్లో శుక్రవారం వరుసగా ఐదో రోజూ తీవ్ర ప్రతిష్ఠంభన నెలకొంది. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యుల నిరసనలతో సమావేశాలు సజావుగా సాగకుండా వాయిదా పడ్డాయి. మధ్యాహ్నం 12 గంటలకు లోక్‌సభ తిరిగి సమావేశమైన సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడారు. నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపడానికి ప్రభుత్వం పలుమార్లు ప్రతిపక్షంతో సంప్రదింపులు జరిపిందని తెలిపారు. ప్రతిపక్షంలోని పలువురు సభ్యులు చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ సభ్యులను కూడా చర్చకు ఒప్పించాలని రాహుల్ గాంధీకి సూచించారు. చర్చకు ముందస్తు షరతులు విధించడం, సాకులు చెప్పడం దేశ ప్రజలకు తప్పుదోవ పట్టించే సంకేతాలను పంపుతుందని రిజిజు వ్యాఖ్యానించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారని, నిందితులపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ జరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ప్రతిపాదిత చట్టంపై కేంద్ర మంత్రివర్గం శుక్రవారం నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిపారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించుకున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తమ డిమాండ్‌ను కొనసాగించాయి. "ఇస్తీఫా దో" అంటూ సభలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా, సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ముందుగా మంత్రులు సభ పత్రాలను టేబుల్‌పై ఉంచిన అనంతరం అవకాశం ఇస్తానని చెప్పారు. అయితే ఆ తర్వాత సభను సోమవారం వరకు వాయిదా వేయడంతో రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం లభించలేదు. గత ఐదు రోజులుగా నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రతిపక్ష నిరసనల కారణంగా లోక్‌సభ సమావేశాలు పదేపదే వాయిదా పడుతున్నాయి.

# రైల్వే సహాయ మంత్రి రవ్‌నీత్‌సింగ్ రాజీనామా: ఆమోదించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ,జులై 24:** దేశ వ్యాప్తంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీ వేదికగా పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళన చేస్తుండగా అనూహ్యంగా కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజీనామా చేయడం ఆమోదించడం కూడా జరిగిపోయింది. ప్రధాని మోడీ సూచన మేరకు వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రవ్‌నీత్ సింగ్ రాజీనామాను ఆమోదించారు. ఆకస్మిక పరిణామంలో రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కేంద్ర మంత్రివర్గం నుంచి తన రాజీనామాను సమర్పించారు. రాజ్యసభ ఎంపీగా ఉన్న రవ్‌నీత్ సింగ్ పదవీకాలం జూన్‌లో ముగిసింది. మరోసారి అవకాశం దక్కలేదు. ఇదిలా ఉంటే వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్‌లో పోటీ చేసేందుకు రాజీనామా చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉంది. అయితే పంజాబ్‌లో అధికారంలోకి వచ్చేందుకు రవ్‌నీత్ సింగ్‌ను బీజేపీ రంగంలోకి దింపుతున్నట్లుగా తెలుస్తోంది. పంజాబ్‌లో బీజేపీ వ్యూహంలో భాగంగానే జరిగినట్లుగా సమాచారం.

# మోడీ ధన్యవాదాలు

>> నలు అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో విడుదల చేసిన తాజా వీడియోలో ప్రధాని మాట్లాడుతూ, "నిన్న రాత్రి మీతో మాట్లాడే అవకాశం లభించింది. నిన్న నేను పోస్ట్ చేసిన వీడియోకు మీరు ఇచ్చిన స్పందన ఎంతో సానుకూలంగా ఉంది. చాలా మంచి సూచనలు అందాయి. స్పందించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. పరీక్షల్లో పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతోందని, ఈ అంశంపై యువత నుంచి వచ్చిన అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి మరింత దోహద పడతాయని ప్రధాని మోడీ తెలిపారు. యువత భాగస్వామ్యంతో పారదర్శకమైన, నమ్మకమైన పరీక్షా వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన సంకేతమిచ్చారు. తాను ఇన్‌స్టా విడియోలు విడుదలచేయడమే కాకుండా ప్రధాని మోడీ కేబినెట్ సమావేశంలో మంత్రివర్గ సహచరులను కూడా ఇన్‌స్టా వినియోగించుకుని యువత, జన్‌జీకి చేరువకావాలనిపిలుపునివ్వడం గమనార్హం.

# ధర్మేంద్ర ప్రధాన్‌పై నేడు నిర్ణయం!

>> కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా, ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ పాల్గొనగా, సిజెపి తరపున అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా హాజరయ్యారు. నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ అంశంపై కొనసాగుతున్న ఆందోళనల మధ్య కేంద్రం ముందుంచిన మూడు ప్రధాన డిమాండ్లలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే అత్యంత కీలకమని సిజెపి వెల్లడించింది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన సిజెపి ప్రతినిధులు, మిగిలిన రెండు డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందన్నారు. నీట్ పరీక్షకు సిద్ధమైన విద్యార్థుల ఆత్మహత్యలతో బాధపడుతున్న కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు, ఇతర న్యాయపరమైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సిజెపి ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై ప్రభుత్వం రేపు మధ్యాహ్నం వరకు గడువు కోరింది. ఆయనను త్వరలోనే పదవి నుంచి తప్పిస్తారని ఆశిస్తున్నాం. నష్టపరిహారం, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ అంశాలకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. స్పష్టమైన నిర్ణయం వెలువడే వరకు మా ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. మరోవైపు కేంద్ర మంత్రి జెపి నడ్డా మాట్లాడుతూ, దాదాపు రెండు గంటలపాటు సమావేశం జరిగినట్లు చెప్పారు. వారి నుంచి మూడు ప్రధాన డిమాండ్లు, పరీక్షల సంస్కరణలకు సంబంధించిన ఐదు సూచనలు వచ్చాయి. వాటిపై ప్రభుత్వంలో చర్చించి, రేపు మధ్యాహ్నం మరోసారి సమావేశమై మానిర్ణయాన్ని వారికి తెలియజేస్తామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ హామీల నేపథ్యంలో సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులుగా కొనసాగించిన నిరాహార దీక్షను గురువారం అర్ధరాత్రి విరమించిన కొన్ని గంటలకే ఈ సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం, సిజెపి మధ్య ఇది మూడో అధికారిక సమావేశం. అంతకుముందు జూలై 20న కేంద్ర మంత్రి నడ్డా నివాసంలో వరుసగా రెండు సమావేశాలు నిర్వహించగా, వాటిలో కూడా సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా పాల్గొన్నారు

# భారీ ప్రక్షాళన

>> ప్రశ్నపత్రం లీక్ అయినట్లు ఆరోపణలు రావడంతో, మే 3న నిర్వహించిన పరీక్షను మే 12న ఎన్‌టిఎ రద్దు చేసింది. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జూన్ 21న తిరిగి పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ వ్యవహారంతో ఎన్‌టిఎ పనితీరుపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తగా, ఇప్పుడు సంస్థలో చేపడుతున్న భారీ సంస్కరణలు కీలకంగా మారాయి.

# పేపర్ లీక్ కేసుల్లో కఠిన శిక్షలు

**న్యూఢిల్లీ, జులై 24:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గతంలో ఇచ్చిన హామీ మేరకు, పేపర్ లీక్‌లు, పరీక్షల అవకతవకల కేసుల్లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడం, కఠిన శిక్షలు విధించడం లక్ష్యంగా రూపొందించిన ఒక బిల్లుకు, దానికి సంబంధించిన నిబంధనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత ఈ చట్టాన్ని వచ్చే వారం పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. కఠిన చర్యలకు సంబంధించిన నిబంధనలతో కూడిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు గురువారం ప్రధానమంత్రి మోడీ ప్రకటించగా, మరుసటి రోజే కేబినెట్ సంబంధిత బిల్లును ఆమోదించడం విశేషం. బిల్లులో సూచించినట్లుగా, ప్రతిపాదిత ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మూడు నెలల్లోగా విచారణలను పూర్తి చేసి, తీర్పులను వెలువరించాల్సి ఉంటుందని వర్గాలు తెలిపాయి. అలాగే వ్యవస్థీకృత పేపర్ లీక్ సిండికేట్‌లకు పాల్పడిన వారికి గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా నిబంధనలు తీసుకురానున్నారు.

# కూటమి పరిధిలోనే 'స్థానిక' పోటీ

## యువత, మహిళల చైతన్యంతో జనసేన పార్టీ తొలి అడుగులు: మంత్రి నాదెండ్ల

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** యువతను, మహిళలను చైతన్య పరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందని ఆ పార్టీ రాజకీయవిభాగ సంచాలకులు , మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. తమ పార్టీలో ఎటువంటి వర్గాలుండవని ఉన్నందల్లా పవన్ గ్రూపు మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల నాటి పొత్తులు అప్పటి పరిస్థితులను బట్టి జరిగాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు ఆయా అంశాల ఆధారంగా ఉంటాయన్నారు. జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని అన్నారు. శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను అప్రజాస్వామిక పద్ధతిలో ఏకగ్రీవాలు చేసుకోవాలని ప్రయత్నిస్తే, ఎదురొడ్డి నిలబడిన కార్యకర్తలు జనసేనలోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని పునరుద్ఘాటించారు. విజయవాడ జనసేన పార్టీ సమీక్ష సమావేశం శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాదెండ్ల మనోహర్ పాల్గొని, ప్రసంగించారు. కార్యకర్తలతో స్వయంగా మాట్లాడి, వారి సూచనలను విన్నారు. పార్టీ ప్రత్యేకంగా రూపొందించిన అప్లికేషన్ ఫాంను అందరికీ పంచి, వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని, జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని, క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి అంటూ పిలుపునిచ్చారు. ఇప్పుడు పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే రెండో స్థానంలో పవన్ కల్యాణ్ నిలబెట్టారని మంత్రి తెలిపారు. విజయవాడలోని 64 డివిజన్లలో జనసేన బలోపేతం కావాలన్నారు.




# 8 కొత్త డ్రైపోర్టులకు ఓకే

>> కేంద్రం అనుసరిస్తున్న వ్యూహాత్మక మార్గదర్శకాలను మంత్రి వివరించారు. లాజిస్టిక్స్ సాంద్రత ఆధారంగా రాష్ట్రాలను మూడు జోన్‌లుగా వర్గీకరించినట్లు పేర్కొన్నారు.

**గ్రీన్ జోన్:** లాజిస్టిక్స్ విస్తరణకు అపార అవకాశాలున్న తెలంగాణ వంటి రాష్ట్రాలను గ్రీన్ జోన్‌లో చేర్చారు. ఇక్కడ సరికొత్త పరిశ్రమలను ప్రోత్సహించేందుకు డ్రై పోర్టుల కనీస విస్తీర్ణ పరిమితిని 7హెక్టార్ల నుండి 3 హెక్టార్లకు సడలిస్తూ కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంది.

**బ్లూ జోన్:** పారిశ్రామికంగా ముందంజలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఈ జోన్‌లో ఉంది. ఇక్కడ పారిశ్రామిక డిమాండ్ ఎక్కువగా ఉండి, వసతులు తక్కువగా ఉన్న ప్రత్యేక ప్రాంతాలలో (శ్రీసిటీ వంటి పొజిషన్స్) కొత్త డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తారు.

**దూర పరిమితి:** డ్రై పోర్టుల ఆర్థిక మనుగడను కాపాడటానికి ఒకదానికి ఒకటి 100 కిలోమీటర్ల పరిధిలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులను అనుమతించరు. సముద్ర ఓడరేవు నుండి 200 కిలోమీటర్లకంటే ఎక్కువ రవాణా దూరం ఉంటేనే రైల్వే అనుసంధాన ఐసీడీలకు ప్రాధాన్యత ఇస్తారు.

## నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా
# విద్యాసంస్థల బంద్

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నీట్ పేపర్ లీక్ వివాదానికి వ్యతిరేకంగా శుక్రవారం వివిధ విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జరిగింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళనలు చేపట్టారు. ఎస్ఎఫ్ఐ పీడీఎస్‌యూ , ఏఐఎస్ఏ , ఎన్ఎస్‌యూఐ, డీవైఎఫ్ఐ ఏఐవైఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. విజయవాడలో విద్యార్దులు లోక్‌భవన్‌ను ముట్టడించే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. గుంటూరు హిందూ ఫార్మసీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. శ్రీకాకుళం విశాఖ, మచిలీపట్టణం, నగరం, ఏలూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, గుడివాడ, విజయనగరం, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల్లో ఢిల్లీలో విద్యార్దులకు మద్దతుగా ఆందోళనలు చేపట్టారు.

# ఆత్మహత్య

>> పలుమార్లు కౌన్సిలింగ్ తీసుకునే వాడని. మందులు సక్రమంగా వడకుండా మధ్య మధ్యలో ఆపేసేవాడని సహచర వైద్య విద్యార్థులు తెలిపారు. ఏఎంసీ లో చేరిన తర్వాత కూడా విశాఖ మానసిక ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నట్టు తెలిపారు గత మే నెల నుంచి ఇప్పటి వరకు రెండుసార్లు అతడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడని వారి తల్లి దండ్రులుకు తెలియజేసామని ఫారెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ వెంకట రమణతెలిపారు. శుక్రవారం ఠాకూర్ నాథ్ విధులకు హాజరు కాకపోవడంతో తన రూమ్ మేట్ డాక్టర్ సూర్య ను పీజీ హాస్టల్ కు పంపగా రూమ్ తలుపులకు గడవేసుకొని బెడ్ షీట్ తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకో వ్రేలాడుతూ కనించే సరికి సహచర విద్యార్థుల సాయంతో తలుపు లు బద్దలు కొట్టి ఫ్యాన్ కు వేరేలాడుతున్న ఠాకూర్ నాథ్ ను క్రింద కు దించి పరీక్షించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు తెలిపారు. తన గదిలో ఎవరు లేనప్పుడు సుమారుగా పదకొండు పన్నెడు గంటల ప్రాంతలో అతడు ఆత్మ హత్య కు పాల్పడినట్టు వన్ టౌన్ సీఐ వరప్రసాద్ తెలిపారు. మెడికల్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టు మార్టంకు తరలిచి దర్యాప్తు చేస్తున్నట్టు సి ఐ చెప్పారు.

# ముందు ముందు ఎఐ టీచర్ వస్తున్నారు..

>> చాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. లీప్ యాప్ ను ప్రతి తల్లిదండ్రులు వారి వారి మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, మీ పిల్లల హాజరు, విద్య ప్రమాణాలు మీరే నేరుగా తెలుసుకోవచ్చు అని సూచించారు. భవిషత్తులో ఏ ఐ టీచర్ ను అందుబాటులో కి తెస్తామని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయించారు. వేధికమీద తన తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళ్ళకు నమస్కారించి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, చిన్నారుల కళ్ళలో ఆనందాన్ని నింపారు. పోలవరంజిల్లా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ పర్యటన జోష్ నింపింది.



శుక్రవారం కుంకీ ఏనుగులకు పచ్చజెండా ఊపి పార్వతీపురం జిల్లాకు పంపిస్తున్న డి.సిఎం పవన్

## కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యుకు
# స్వాగతం పలికిన డి.సిఎం పవన్
### విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో పంట పొలాలను ధ్వంసం చేస్తున్న ఏనుగులు తరిమేందుకు 'కుంకీ'లు రంగప్రవేశం

**విజయవాడ, జులై 24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న అడవి ఏనుగుల గుంపును అదుపు చేసేందుకు అటవీశాఖ కుంకీ ఏనుగులను రంగంలోకి దించింది. ఈ నేపథ్యంలో పలమనేరు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు బయలుదేరిన జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులకు మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా స్వాగతం పలికారు. కుంకీ ఏనుగులకు పూలమాలలు వేసి, స్వయంగా చెరుకు గెడలను ఆహారంగా తినిపించిన పవన్ వాటికి వీడ్కోలు పలికారు. ఈ రెండు కుంకీ ఏనుగులను మొదట పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపునకు తరలించి, అక్కడి నుంచి అడవి ఏనుగులు తిరుగుతున్న ప్రాంతాలకు తీసుకెళ్లి వాటిని నియంత్రించేందుకు అటవీ అధికారులు పక్కా ప్రణాళిక రూపకల్పన చేశారు. జయంత్, అభిమన్యులకు గతంలో కూడా ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించిన అనుభవం ఉండటంతో అధికారులు మొదట వీటినే రంగంలోకి దించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ముఖ్యంగా ఒడిశా సరిహద్దుల నుంచి ఏనుగులు రాష్ట్రంలోకి వచ్చి పంటలను నాశనం చేస్తున్నందున, ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమన్వయం చేసుకోవాలని సూచించారు. అవసరమైతే ఒడిశా నుంచి కూడా మరి కొన్ని కుంకీ ఏనుగులను రప్పించి ఏనుగుల దాడులకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఆలోగా మన వద్ద ఉన్న కుంకీలతోనే జనవాసాల్లోకి వచ్చిన ఏనుగులను వీలైనంత త్వరగా తిరిగి అడవుల్లోకి మళ్లించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# ప్రధాని పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

>> విశాఖపట్నం, అనకాపల్లి, అరకు, పార్వతీపురం మన్యం జిల్లాల నుండి సుమారు రెండు లక్షల మంది ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున క్రౌడ్ మేనేజ్మెంట్ కు ప్రత్యేకంగా చర్యలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. సుమారు 5 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వివరించారు.

ఈ కార్యక్ర మంలో శాంతిభద్రతల అడిషనల్ డీజీ ఎన్. మధుసూదన రెడ్డి, విశాఖ కమీషనర్ శంకుబ్రత బాగ్చి, విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, ఐజీ కే.శ్రీకాంత్, ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ, శాంతి భద్రతల డీఐజీ ఫకీరప్ప, రోడ్డు సేఫ్టీ డీఐజీ సిహెచ్.విజయారావు, డీజీ పర్సనల్ డీఐజీ అన్బురాజన్, గ్రేహౌండ్స్ డీఐజీ అట్టాడ బాపూజీ, విజయనగరం ఎస్పీ ఎఆర్ దామోదర్, శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, పార్వతీపురం ఎస్పీ ఎస్.వి.మాధవ రెడ్డి, అనకాపల్లి తుషీర్ సిన్హా, అదనపు ఎస్పీలు పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ పి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపి చింతకాయల విజయ్

**విశాఖపట్నం, జులై 24 ప్రభాతవార్త:** పారిశ్రామిక వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సచివాలయం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యసభ నిబంధనావళిలోని రూల్ 269(1) ప్రకారం రాజ్యసభ ఛైర్మన్ ఈ నియామకాన్ని చేపట్టినట్లు సచివాలయం ప్రకటనలో తెలిపింది. 2026 జూలై 23వ తేదీ నుండి ఈ నియామకం అమలులోకి వచ్చినట్లు పేర్కొంది. దేశంలో పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలకమైన విధానపరమైన నిర్ణయాలు, సమీక్షలు నిర్వహించే ఈ కమిటీలో చింతకాయల విజయ్ సభ్యుడిగా వ్యవహరించనున్నారు. కమిటీ సభ్యుల జాబితాతో పాటు అవసరమైన సమాచారాన్ని రాజ్యసభ డైరెక్టర్ నియాంగ్ ఖాన్నేమ్ గుయ్తే ఎంపీకి పంపారు.



## అమరావతి నిర్మాణం వేగంగా జరపండి

>> ఓపెన్ యూనివర్సిటీ భవన నిర్మాణం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, కెనరా బ్యాంక్ భవనాలను 2028 జనవరి నాటికి, నాబార్డ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్మాణాలను త్వరలో ప్రారంభించి అదే గడువులో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయం, విదేశ్ భవన్ (ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం), న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ భవనాలను 2028 జూలై నాటికి సిద్ధం చేయనున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, అమరావతి అభివృద్ధికి ఈ కేంద్ర ప్రభుత్వ నిర్మాణ ప్రాజెక్టులు చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

## తూర్పులో
# పెరుగుతున్న కరోనా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూలై 24, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లాలో కరోనా కేసులుపెరుగుతున్నాయి. రాజమహేంద్రవరం జిజి హెచ్ లో శుక్రవారం 19 మందికి రాపిడ్ టెస్ట్ చేయగా ఒక్కరికి కూడా కోవిడ్ లక్షణాలు లేవని డీఎంహెచ్ ఓ కోమలి తెలిపారు. ఈనెల 19న ఒకటి 21న రెండు 22న మూడు 23న ఐదు చొప్పున కేసులు నమోదు అయ్యాయి. కేసులు పెరుగుతున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని మాస్కులు భౌతిక దూరం పాటించాలనిసూచించారు. జ్వరము దగ్గు ఒళ్ళు నొప్పులు గొంతు నొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే కోవిడ్ టెస్ట్ చేయించుకోవాలని కోరారు.

## వారం - వర్జ్యం

25-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
ఏకాదశి ఉ.11.34, జ్యేష్ఠ పూర్తి
వర్జ్యం : ఉ.10.54-మ.12.42
దు.తె.5.45-ఉ.7.25
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొన్ని విషయాలలో తొందరపాటు వద్దు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. సాంకేతిక విద్యావకాశాలు వస్తాయి.

**వృషభం:** ఉద్యోగులకు బదిలీల సూచన. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. ఆర్థికంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులుండవు.

**మిథునం:** పట్టుదలతో ముందుకుసాగి పనులు చక్కబెట్టుకుంటారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. దైవ చింతన కలిగివుంటారు. బంధువుల కలయిక

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కన్య :** చర్చలు, శుభకార్యాలలో ఎక్కువగా పాల్గొంటారు. సంతానంపట్ల ప్రత్యేక శ్రద్ధకనబరుస్తారు. వాహనసౌఖ్యం.

**తుల:** పెట్టుబడులు కొద్దికాలం వాయిదా వేయటం మంచిది. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:** సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తిలో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మకరం:** ఎదుటివారికి సైతం మీ సహాయ సహకారాలు అందిస్తారు. మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**కుంభం:** అమ్మకాలు, కొనుగోలు వ్యవహారాలకు దూరంగా ఉండండి. ఎదుటి వారి మాట సావధానంగా ఆలకించండి.

**మీనం:** పొదుపు పథకాలు అవలంభిస్తారు. మీ తొందరపాటు తనంవల్ల కాంట్రాక్టులు చేజారిపోయే పరిస్థితి వుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-7Pg3exHMNWJQECLRG.qxd:25-7Pg3exHMNWJQECLRG.qxd 1/1/02 6:50 AM Page 1



# రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్

## మరో ఐదు రోజుల్లో పదవీ విరమణ



**అనంతపురం క్రైమ్, జూలై 24 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఎసిబి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. దేవాదాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న మల్లికార్జున ప్రసాద్ లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ పుట్లూరు మండలం రామలింగేపల్లిలో గుడి నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (శ్రీవాణి ట్రస్ట్) రూ.10 లక్షలు మంజూరు చేసింది. అందులో రూ.2 లక్షల మంజూరు కోసం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ రూ.25 వేలు లంచం అడిగారన్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. అయితే అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ ఈ నెల 31న రిటైర్డ్ అవుతున్నట్లు సమాచారం ఉందన్నారు. మల్లికార్జున ప్రసాద్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితున్ని కర్నూలు ఎసిబి కోర్టుకు తరలిస్తున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో ఎసిబి డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, సిఐ హమీద్ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## జోగి రమేష్ కుటుంబీకులపై గృహహింస కేసు

**విజయవాడ, జూలై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబ సభ్యులపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ భార్య మేఘన ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యుల నుంచి తనకు నిరంతరం వేధింపులు ఎదురయ్యాయని, మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేశారని మేఘన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. మేఘన ఫిర్యాదులో గృహ హింస వరకట్న వేధింపులు హత్యాయత్నం వంటి తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మాజీ మంత్రి జోగి రమేష్, జోగి రాము కుటుంబాలకు చెందిన మొత్తం 11 మంది సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో పేర్కొన్న ఆరోపణలపై అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం పిఎస్‌లో జోగి రమేష్ కుటుంబసభ్యులపై జోగి రాజీవ్ భార్య మేఘన ఫిర్యాదు చేసారు.

## రౌడీషీటర్ డిస్కొ వెంకీపై పిడి యాక్ట్

**నెల్లూరు (క్రైం), జూలై 24 ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ మండలం సుందరయ్య కాలనీకి చెందిన దేవళ్ల వెంకటేష్ అలియాస్ డిస్కొ వెంకీపై వేదాయపాలెం పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్ వుంది. ఓ వ్యక్తికి కత్తి చూపించి నగదు దోచుకున్న ఘటనలో డిస్కొ వెంకీని గత నెల 21న వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి డిస్కొ వెంకీ జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో వున్నారు. జిల్లా కలెక్టర్ అనుమతితో వెంకీపై పిడి యాక్ట్ నమోదు చేసి 23న కడప కేంద్ర కారాగారానికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.

### భూ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు

## పముజుల దశరథ రామయ్య కన్నుమూత



**నెల్లూరు(అగ్రికల్చర్), జూలై 24 ప్రభాతవార్త:** ఉద్యమాలే ఊపిరిగా పేద ప్రజల పక్షాన నిలిచి అనేక పోరాటాలు సాగించి ఎన్నో సంస్కరణలు అణగారిన వర్గాల కోసం ధారబోసిన కామ్రేడ్ పముజుల దశరథ రామయ్య శుక్రవారం కన్నుమూశారు. ఒక్కసారిగా అస్వస్థతకు గురైకారుకు హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో సాయంత్రం 6:10 నిమిషాలకు తుది శ్వాస విడిచారు. అయినా ఆయన బతికి ఉన్నాడన్న చివరి ఆశతో కుటుంబ సభ్యులు, సిపిఐ నేతలు అపోలో హాస్పిటల్‌కి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ వార్త నెల్లూరు జిల్లాలో దావానలంలా వ్యాపించింది. ఆయన స్వగ్రామం సౌత్ మోపూరు శోకసంద్రంలో మునిగిపోయింది. అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి నిలిచి పోరాడి నెల్లూరు రూరల్‌లో వేల ఎకరాల భూమిని, ఇళ్ల స్థలాలను పేదలకు పంచిన ఘనత నేత లేరన్న వాస్తవం తలచుకుని ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. ఆయన మృతదేహం వద్దకు చేరి గ్రామస్తులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## కాలువలో మునిగి ముగ్గురు బాలురు మృతి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో కాలువలో మునిగి ముగ్గురు బాలురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక పంట కాలువలో స్నానానికి దిగిన బాలురు మృతి చెందారు.మృతులను కనికెళ్ల రంజిత్ (15), బొక్క వీరేంద్ర (19), వేమన పావని (14)గా గుర్తించారు. ఈ ఘటనతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల మృతి పట్ల కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు.

### పలమనేరు నుండి విజయవాడ వరకు

## డ్రగ్స్ నియంత్రణపై యువకుడు సైకిల్ యాత్ర



సైకిల్‌యాత్రను ప్రారంభిస్తున్న డీఎస్పీ దేగల ప్రభాకర్

**పలమనేరు, జూలై 24 ప్రభాతవార్త:** డ్రగ్స్ నియంత్రణపై ప్రజలను చైతన్య పరుచుటకు చేయాలనే ఉద్దేశంతో బషీర్ అనే యువకుడు పలమనేరు నుండి విజయవాడ వరకు సుమారు 700 కి.మీలు సైకిల్ యాత్ర చేపట్టారు. శుక్రవారం ఈ యాత్రను పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద డీఎస్పీ దేగల ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. సిఐ మోహన్‌రెడ్డి, ఎసిఐ లోకేష్ సంఘీభావం తెలిపారు. పలమనేరుకు చెందిన బషీర్ డ్రగ్స్ నియంత్రణకు తన వంతు సహకారం అందించడానికి శ్రీకారం చుట్టారు. ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. దీనిపై సైకిల్ యాత్ర ద్వారా వాడవాడలా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ దేగల ప్రభాకర్ వెన్ను తట్టి ప్రోత్సహించారు. దీంతో బషీర్ పలమనేరు నుండి సైకిల్ యాత్ర ప్రారంభించారు. నెల రోజుల పాటు సైకిల్ యాత్ర పూర్తి చేసి తిరిగి పలమనేరుకు చేరుకుంటారు.





ఆషాడం సారె సమర్పించి దుర్గమ్మకి మొక్కుతున్న భక్తులు

# ఆషాఢం సారె తెచ్చిన భక్తులతో ఇంద్రకీలాద్రి రద్దీ

**ఇంద్రకీలాద్రి, జూలై 24 ప్రభాతవార్త:** దుర్గమ్మకి ఆషాఢం సారె తెచ్చిన భక్తజనంతో ఆలయంలో రద్దీ నెలకొంది. శ్రీ కనకదుర్గమ్మని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర, సారెలతో ఇంద్ర కీలాద్రికి 10వ రోజు శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు 42 సారె బృందాలకు చెందిన 16890 మంది భక్తులు సారె సమర్పణ చేశారు.

దుర్గమ్మ దర్శనానంతరం 6వ అంతస్తులోని శ్రీ అమ్మవార్లకు సారెను సమర్పించి పూజాధికాలు నిర్వహించారు. భవానీ అనుగ్రహ దర్శన్ రూ.100లు క్యూ లైన్ దర్శనం సారె భక్తులకు కేటాయించారు.

**వేదవిద్య విద్యార్థులకు ధ్రువపత్రాలు:** బెజవాడ దుర్గమ్మ ఆలయ నిర్వహణలోని పోరంకి వేదపాఠశాలలో వేదవిద్యనభ్యసించి విజయవంతంగా పూర్తిచేసుకున్న విద్యార్థులకు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్ శుక్రవారం ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు శ్రీనివాసశాస్త్రి, వేదపాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# యేటా డిఎస్సీ... ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

- విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు
- మెగా డిఎస్సీపై వైసిపి అసత్య ప్రచారం
- మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



**జె. పంగులూరు, జూలై 24 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జె.పంగలూరు మండలం రేణింగవరం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎస్.కె.కాలేషావలి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కి ముఖ్యఅతిథిగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రేణింగవరం ఉన్నత పాఠశాలలో 88 మంది విద్యార్థిని, విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి విద్యా రంగ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే మెగా డిఎస్సీ ద్వారా 16,000కు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేశామని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం డిఎస్సీ ద్వారా మంత్రి లోకేష్ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తూ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం ద్వారా పేద విద్యార్థుల చదువులకు సుమారు రూ.8,500 కోట్లను వ్యయం చేస్తున్నది దేశంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తం ఇచ్చిన దాఖలు లేవు లేవని, ఒక్క కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. మంత్రి లోకేష్ మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశారన్నారు. విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ స్థాయి ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. విద్యార్థిని, విద్యార్థులందరూ బాగా చదవాల న్నారు. విద్యా వ్యవస్థకు నష్టం కలిగించేలా మెగా డిఎస్సీపై వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు... అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండి పడ్డారు. దీని వలన విద్యా వ్యవస్థతో పాటు సమాజానికి నష్టం జరిగిందన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతమైతే అన్ని వ్యవస్థలూ గాడిన పడతాయని ఆయన వివరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే పిల్లలను మంచి విద్యార్థులుగా, భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఇంధన శాఖలో 630కు పైగా ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ప్రక్రియ కూడా పూర్తయిందని ఆయన తెలిపారు. చివరగా మంత్రి గొట్టిపాటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల పలు సమస్యల అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం: మంత్రి నారాయణ



**నెల్లూరు(వైద్యం), జూలై 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని డీఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్‌టీచర్స్ మీట్ 4.0లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఆత్మీయంగా మాట్లాడి పిల్లల చదువు, భవిష్యత్తు లక్ష్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2024 ఎన్నికల సమయంలో వీఆర్ పాఠశాల అభివృద్ధికి ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే నిలబెట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో పునర్నిర్మించామని చెప్పారు. వీఆర్ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. పిల్లల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించిన మంత్రి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. పేరెంట్‌టీచర్స్ మీటింగ్ ఉద్దేశం విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలను తల్లిదండ్రుల ద్వారా తెలుసుకుని వాటికి అనుగుణంగా ప్రోత్సహించడమేనని వివరించారు. ప్రతి పాఠశాలలో తరగతి గదులతో పాటు విద్యార్థుల ప్రతిభ, వికాసానికి అవసరమైన 18రకాల ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చదువుతో పాటు సంగీతం, క్రీడలు తదితర రంగాల్లో విద్యార్థులకు ఆసక్తి ఉన్న వాటిలో శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, డిఇఓ బాలాజీ రావు, ఎంఇఓ తిరుపాల్, ప్రిన్సిపాల్ పద్మావతి, డివిజన్ టిడిపి నేతలు అనంగి ప్రసాద్, బిజెపి నేత మిడతల రమేష్, టీచర్స్, పేరెంట్స్ పాల్గొన్నారు.

# 'తల్లికి వందనం'తో పేద కుటుంబాల్లో ఆనందం నింపాం: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**కోవూరు, (నెల్లూరు), జూలై 24 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో 34,253 మంది విద్యార్థులకు రూ.51.38 కోట్ల ఆర్థిక సాయం అందిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. తల్లికి వందనం పథకం అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ఆమె శుక్రవారం సాయంత్రం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి వాటిని సూపర్‌హిట్‌గా మార్చామని తెలిపారు. పిల్లల చదువులకు తోడ్పాటుగా కూటమి ప్రభుత్వం ఇటీవలే రెండో ఏడాది తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసిందన్నారు. తల్లిదండ్రులు తమకు అందిన సాయంపై సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తనకు స్వయంగా ధన్యవాదాలు చెప్పేందుకు వస్తుండటం ఆనందంగా ఉందన్నారు. పేద కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### రేబలా హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తా

**బుచ్చి (నెల్లూరు), జూలై 24 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో కోవూరు శాసనసభ్యులు రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ రేబాల జడ్‌పి హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న గదులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు రమణారెడ్డి, నాటరరాణి ప్రసాద్, తూపిలి వెంకటరమణారెడ్డి, లఘంతోటి మస్తానయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'నీట్' వివాదం సాకుతో విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ, జూలై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును పరమావధిగా చేసుకుని పనిచేస్తోందని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా రంగంలో మోడీ ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిందని, దేశవ్యాప్తంగా ఐఐటిలు, ఐఐఎంలు, గిరిజన విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంతో పాటు మెడికల్ సీట్లను భారీగా పెంచిందని వివరించారు. గత ప్రభుత్వాల హయాంతో పోలిస్తే తమ పాలనలోనే విద్యా పేపర్ లీకేజీలు గణనీయంగా తగ్గాయని, నీట్ వ్యవహారంలో సమస్య వెలుగుచూడగానే కేంద్రం తక్షణమే కఠిన చర్యలు తీసుకుందని తెలిపారు.

నీట్ వివాదాన్ని సాకుగా చూపి కొందరు విపక్ష నేతలు ఢిల్లీ వేదికగా మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నీట్ సాకుతో ప్రధానితో పాటు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నటుడు ప్రకాశ్‌రాజ్ సహా కొందరు విద్రోహకర, దేశ వ్యతిరేక వ్యాఖ్యలకు పాల్పడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొన్ని విద్యా సంఘాలు విద్యార్థుల ప్రయోజనాలను పక్కనబెట్టి వారి భవిష్యత్తును నాశనం చేసేలా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి దమ్ముంటే తమ సొంత పాలనలో జరిగిన పేపర్ లీకేజీలపై పార్లమెంట్‌లో మాట్లాడాలని, సభలో చర్చల్లో పాల్గొనే ధైర్యం లేకనే ఆయన దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సవాల్ విసిరారు.

# అమరావతి ఎన్‌జిఒ టవర్స్ నిర్మాణ పనుల్లో కీలక అడుగు

**విజయవాడ, జూలై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (ఎన్‌జీఓ) టవర్స్ నిర్మాణ పనుల విషయంలో మరో కీలక అడుగు పడింది. నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ టవర్స్ తుది దశ నిర్మాణ పనుల కోసం రూ. 83.99 కోట్ల విలువైన కాంట్రాక్టును ఎల్ అండ్ టీ సంస్థకు అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ గ్రీన్‌ఫీల్డ్ సిటీస్ లిమిటెడ్ అందజేసింది. శుక్రవారం రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో ఎల్ అండ్ టీ సంస్థకు ఎల్ఓఏను ఎజీఐసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్ అందజేశారు. టెండర్ ప్రక్రియలో ఎల్ 1 బిడ్డర్‌గా నిలిచిన ఎల్ అండ్ టీకి ఈ పనులను అప్పగించారు. ఈ ఒప్పందం ప్రకారం ఎన్‌జీఓ టవర్స్‌లో మిగిలిన తుది దశ పనులను ఈ సంస్థ పూర్తి చేయనుంది. ముఖ్యంగా భవనాల అంతర్గత పనులతోపాటు ఫినిషింగ్ పనులు, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, అంతర్గత మౌలిక వసతులతోపాటు ఇతర అనుబంధ పనుల నిర్మాణం చేపట్టనుంది.రాజధాని అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్‌తోపాటు వివిధ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఈ నిర్మాణ పనుల వేగం ఊపందుకుంది. ఎన్‌జీఓ టవర్స్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

# ఎస్వీయూలో న్యూట్రి-టెక్ అంతర్జాతీయ సదస్సు

**తిరుపతి (విద్య), జూలై 24 ప్రభాతవార్త:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం హోమ్ సైన్స్ విభాగం, రూసా-2.0 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో న్యూట్రి-టెక్-2026, ప్రిసిషన్ న్యూట్రిషన్ అండ్ స్మార్ట్ అండ్ సస్టైనబుల్ ఫుడ్ టెక్నాలజీస్ ఫర్ గ్లోబల్ హెల్త్ అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ఎస్వీయూ సెనెట్ హాల్‌లో ప్రారంభమైంది. ఉపకులపతి ఆచార్య టాటా నరసింగ రావు సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ, వ్యవసాయం, ఆరోగ్యం, సాంకేతికత, సుస్థిర అభివృద్ధి వంటి రంగాలను అనుసంధానించడంలో ఆహార శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రపంచ ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనే పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య సి.హెచ్. అప్పారావు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షి త మైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ఆహార కల్తీ, కాలుష్య నివారణపై శాస్త్రవేత్తలు మరింత దృష్టి సారించాలని సూచించారు. ఆహార భద్రతలో ఆధునిక సాంకేతికత పాత్ర కీలకమని చెప్పారు. సదస్సు కన్వీనర్, హోమ్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వి.సుచరిత మాట్లాడుతూ, ప్రపంచం సాధారణ పోషకాహార విధానాల నుంచి ప్రిసిషన్ న్యూట్రిషన్ వైపు అడుగులు వేస్తోందన్నారు. వ్యక్తిగత ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా స్మార్ట్ ఫుడ్ టెక్నాలజీల అభివృద్ధి అవసరమని వివరించారు. జాతీయ పోషకాహార సంస్థకు చెందిన డా. జి. సుబ్బారావు అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాల వల్ల పెరుగుతున్న అంటు వ్యాధేతర వ్యాధులపై ప్రసంగించగా, సిఎఫ్‌టిఆర్ఐ శాస్త్రవేత్త డా.రాజగోపాల్ సాంప్రదాయ ఆహారాల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రధానోపన్యాసకు రాలు డా. లావణ్య పేగు చిన్న జీవ వ్యవస్థ ఆరోగ్యంపై పాలీఫినాల్స్ ప్రభావాన్ని వివరించారు.

రెండు రోజుల సదస్సులో స్మార్ట్ ఫుడ్ టెక్నాలజీలు, సుస్థిర ఆహార వ్యవస్థలు, ప్రిసిషన్ న్యూట్రిషన్, ప్రపంచ ఆరోగ్యానికి వినూత్న ఆవిష్కరణలపై జాతీయ, అంతర్జా తీయ నిపుణుల ఉపన్యాసాలు, సాంకేతిక సమావేశాలు, పరిశోధనా పత్రాల సమర్పణలు జరగనున్నాయి. మొత్తం 66 మౌఖిక పరిశోధనా పత్రాలు, 22 పోస్టర్ ప్రజెంటేషన్లు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కోనలో నృసింహా స్వామికి తిరుప్పావడ సేవ



**రాపూరు (నెల్లూరు), జూలై 24 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి శుక్రవారం అన్నకూటోత్సవం (తిరుప్పావడ సేవ) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి అభిషేకం, 9 గంటలకు స్వామి వారి సన్నిధిలో ఆలయ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా తిరుప్పావడ సేవ నిర్వహించారు. భక్తుల తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.

# కన్నుల పండుగగా అర్జున తపస్సు



అర్జున తపస్సుకు హాజరైన జనం

**శ్రీకాళహస్తి, జూలై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి తిరునాళ్ళలో ప్రధాన ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. సాయంత్రం అర్జున తపస్సు కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగింది. ఆలయంలో అర్జునుని చక్కగా అలంకరించారు. ఏర్పాట్లను ఇఓ బికె వెంకటేశులు స్వతహాగా పర్యవేక్షించారు. ఉత్సవాలు నుంచి ఊరేగింపు వరకు అలంకారాలను ఆయనే దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అర్జున తపస్సు సందర్భంగా ఆలయంలో అర్జుని ఉత్సవ మూర్తికి చక్కగా అలంకారం జరిపారు. అలంకారాల్లో సిద్ధహస్తులైన రాజేష్‌గురుకుల్ పర్యవేక్షించారు. ఆలయం నుంచి ఊరేగింపు జరిపారు. ఆలయ ఆవరణలో తాటి చెట్టును ఏర్పాటు చేసారు. ఇక్కడ విశేష పూజలు జరిపారు. గుమ్మడికాయను కొట్టి కర్పూర హారతులిచ్చి అర్జునుడు పాశుపతాస్త్రాన్ని చేసిన తపస్సును నిర్వహించారు.కార్యక్రమాల నిర్వహణలో ఈ ఏడాది ఇఓ బికె వెంకటేశు, డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం, ఇన్‌చార్జి దుర్గా ప్రసాద్‌లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, సభ్యుడు గుర్రప్పశెట్టి, మహాలక్ష్మమ్మ పాల్గొన్నారు.

# గోసంరక్షణకు హైదరాబాదువాసుల విరాళం



**శ్రీకాళహస్తి, జూలై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలకు భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గోసంరక్షణకి హైదరాబాదు వాసులు కోడాలి వెంకటేశ్వరరావు రూ.1,01,516లు విరాళంగా అందించారు. కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ బికె వెంకటేశులు, బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, పి.హేమావతి, కడప శ్రీను పాల్గొన్నారు. విరాళం అందించిన కోడాలి వెంకటేశ్వరరావుకు ఆలయంలో వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

# విజయవాడలో ఎంఎస్ఎంఇ కాన్‌క్లేవ్

**విజయవాడ, జూలై 24 ప్రభాతవార్త:** యువపారి శ్రామికవేత్తలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో బిఎన్ఐ ఆధ్వర్యంలో విజయవాడలో యంఎస్‌యంఈ ఎక్స్‌పో కాన్‌క్లేవ్ శుక్రవారం ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ పరిశ్రమల స్టాళ్ళను అతిథులు స్టాళ్ళను పరిశీలించి ఉత్పత్తుల తయారీ విధానం, బ్రాండింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్, వ్యాపార విస్తరణ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ వివిధ కంపెనీలు తయారు చేసిన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నమూనాలు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో పరిశ్రమలు స్థాపించాలనుకునే యువతకు అవసరమైన సమాచారం సులభంగా లభిస్తుందన్నారు. ఎక్స్‌పో చైర్మన్ త్రినాథ్ నండూరి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాంచారరావు, బిఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జె.దేశాయ్, విశాల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కాంట్రాక్టర్‌ల సమస్యలు పరిష్కరించాలి

**విజయవాడ, జూలై 24 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలకు మెటీరియల్ సరఫరా చేసిన కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ మెటీరియల్ సప్లయ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి జెవిఎస్ రెడ్డి, అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కమీషనర్‌కు విజ్ఞప్తి చేసారు. గ్రామపంచాయతీలకు మెటీరియల్ సరఫరాచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి పి.భువనసుందర్‌రెడ్డి, వివిఎన్ చౌదరి, వి.వేణు, ఎస్.శ్రీవెంకటస్వామి, బి.మణికంఠ, అడబాల విజయ్, పిఎన్‌వి శ్రీనివాస్, నన్నపనేని దుర్గారావు పాల్గొన్నారు.

# ఉమ్మడి కృష్ణాలో సజావుగా రిజిస్ట్రేషన్‌లు

**విజయవాడ, జూలై 24 ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ రిజిస్ట్రేషన్ సేవలు యధావిధిగా అందుతున్నాయని రాష్ట్ర రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ విజయవాడ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కె.రామారావు తెలిపారు. ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా పెండింగ్‌లో ఉన్న దస్తావేజుల నమోదును త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నాలుగురోజులుగా పెండింగ్‌లో ఉన్న దస్తావేజులను నమోదు చేసేందుకు శుక్రవారం రాత్రి 9గంటల వరకు అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పనివేళలను పొడిగించినట్లు తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
...విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
డీ.నెం.9-13-45/2/8/1, 8వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ప్రకటన
పంజాబ్ నేషనల్‌బ్యాంక్ యొక్క గౌరవనీయ కస్టమర్లకు తెలియజేయునది ఏమనగా!!!
ప్రియమైన ఖాతాదారులారా!
ఆర్‌బిఐ నిబంధనల ప్రకారము కస్టమర్లందరికీ సమయానుసారంగా కెవైసి అప్‌డేషన్ తప్పనిసరి. మీ ఖాతాకు కెవైసి అప్‌డేషన్ గడువు 30.06.2026 ... PNB One ... 31.07.2026 ...
సం/- అధీకృత సంతకదారు

# విలువలతో కూడిన విద్యే ప్రభుత్వ లక్ష్యం

● కూటమి ప్రభుత్వం వచ్చాక విద్య వ్యవస్థలో సమూల మార్పులు ● రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్లలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ ఒక రికార్డు ● పది ఉత్తీర్ణతలో కృష్ణా జిల్లాను మొదటి మూడు ర్యాంకుల్లో నిలబెడతాం ● తాళ్లపాలెం జెడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర




**విజయవాడ, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులకు మెరుగైన విద్యతో పాగా విలువలతో కూడిన జీవన విధానం అలవర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తాళ్లపాలెంలోని జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జి బిషన్‌ను పరిశీలించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులతో తల్లి దండ్రులకు పాదపూజ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ అత్యంత ఘనంగా నిర్వహించుకుంటున్నందుకు సంతోషంగా ఉంది. కూటమి అధికారంలోకి వచ్చాక పిల్లలు ఎలా చదువుతున్నారో వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో తెలుసుకోవడమే లక్ష్యంగా పేరెంట్ టీచర్ మీటింగ్స్ నిర్వహిస్తున్నాం. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 85 శాతం పాస్ పర్సెంటేజీ రావడం అభినందనీయమని, వచ్చే ఏడాది మాత్రం మొదటి మూడు ర్యాంకుల్లో జిల్లాను నిలబెట్టే బాధ్యత తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. విద్యతో పాటుగా విలువలు నేర్పించడమే లక్ష్యంగా చాగంటి కోటేశ్వరరావుతో తరగతులు చెప్పిస్తున్నాం. విద్య వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా రూ.32 వేల కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. అదే సమయంలో తల్లికి వందనం పథకాన్ని ప్రతి విద్యార్థికి అందిస్తామన్న హామీ మేరకు 67 లక్షల మందికి రూ.10,500 కోట్లు చెల్లించాం. అర్హత కలిగిన ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం అమలు చేశాం. ఏపీని నాలెడ్జి కేంద్రంగా మార్చే లక్ష్యంతో విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చాం. హామీ మేరకు 16,300 ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేశాం. త్వరలోనే మరో డీఎస్సీ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను మార్చబోతున్నాం. భవిష్యత్ తరాలను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తుంటే.. జగన్ రెడ్డి అండ్ కో రోజుకో కుట్ర చేస్తున్నారు. చివరికి ఉపాధ్యాయ నియామకాలపై కూడా తప్పుడు ఆరోపణలు, కేసులతో డీఎస్సీని అడ్డుకోవాలని ప్రయత్నించారు. ఎవరు కుట్రలు చేసినా, అవాంతరాలు సృష్టించినా రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్ తరాల పురోభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరి వద్దు.. ఆరుతడి పంటలే సాగు చేయండి

● జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి



**విజయవాడ, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా మంచి నీటికి ఇబ్బంది లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టాలు కనిష్ఠస్థాయిలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రజల మంచినీటి అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ వరకు నీటిని తాగునీటికి కేటాయించి మిగతా జలాలను ఆరుతడి పంటలకు అందించేలా ప్రణాళిక రచించినట్లు ఇరిగేషన్ ఇఎన్‌సి తెలిపారు. రైతులు విజ్ఞతతో నడుచుకుంటూ సహకరించాలని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి కొరతను అధిగమించాల్సి ఉంటుందని ఈఎన్‌సీ నరసింహామూర్తి పేర్కొన్నారు. గోదావరి నదిలో ఇంత తక్కువ స్థాయిలో నీటి ప్రవాహం ఉంటుందని అనుకోలేదన్నారు. లక్షల క్యూసెక్కుల నుంచి ఒక్కసారిగా వేల క్యూసెక్కులకు పడిపోవడాన్ని ప్రస్తుతం చూస్తున్నామని చెప్పారు. గోదావరి డెల్టా పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను రేపు అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతానికి గోదావరి డెల్టాకు పరిస్థితులు కొంత ఆశాజనకంగానే ఉన్నప్పటికీ, కృష్ణా డెల్టాకు లోటు ఏర్పడిందని స్పష్టం చేశారు. సాధారణంగా వర్షాలు సమృద్ధిగా ఉన్నప్పుడే కృష్ణా డెల్టా 150 టీఎంసీల నీరు అవసరమవుతుందని, ఒకవేళ వర్షాలు లేకపోతే ఆ డెల్టాకు అంతకంటే ఎక్కువ నీటి అవసరం ఉంటుందని వివరించారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకే తొలి ప్రాధాన్యత ఇస్తూ తాము ముందుకు వెళ్లాల్సి ఉంటుందని ఈఎన్‌సీ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో జలాశయాల్లో నీటి లభ్యత బట్టి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని నరసింహామూర్తి వెల్లడించారు. అనధికారిక పంపుల వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్ఎంసీ పరిధిలో రైతులు ప్రస్తుతం వరి సాగు చేయవద్దని సూచించారు. నీరు లేక పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఇఎన్‌సి హెచ్చరించారు. భవిష్యత్తులో నీటి లభ్యత పెరిగితే వ్యవసాయ శాఖతో కలిసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులను సూచించారు. అసాధారణ పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని విజ్ఞతతో వ్యవహరించాలని ఇంజినీర్ నరసింహామూర్తి అన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటి సరఫరా కొనసాగుతోందన్నారు. గోదావరిలో ప్రవాహాలు తగ్గడంతో పట్టిసీమ పంపింగ్‌పై ప్రభావం పడిందని తెలిపారు. సీలేరు నీటి లభ్యత కూడా తగ్గిందని ప్రస్తావించారు. కృష్ణా డెల్టా సాగుకు అవసరమైన నీటి లభ్యత ప్రస్తుతం అందుబాటులో లేదని అన్నారు. పట్టిసీమలో అన్ని పంపులను ఒకేసారి నడపడం సాధ్యం కావట్లేదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఆర్ఎంసీ నుంచి అనధికారికంగా నీరు తీసుకోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారికి గుర్తింపునిస్తాం

● తగిన సమయంలో జనసేనాని ప్రాధాన్యతనిస్తారు ● జనసేన పార్టీ శ్రేణులతో మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ కోసం గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు సొంతంగా పనిచేశారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పార్టీ కోసం వారు చేసిన త్యాగాలను తమ నేత పవన్ కల్యాణ్ మరచిపోరు అన్నారు. వారికి తగిన సమయంలో ప్రాధాన్యతను ఇస్తారన్నారు. విజయవాడలో శుక్రవారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర బాగు కోసం కూటమి విజయం సాధించాలని అందరం కలిసి పని చేశామని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మిత్రపక్ష పార్టీల నేతలను కలుపుకుని ముందుకు సాగాలని నేతలకు సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తించి ప్రోత్సహిస్తారని మంత్రి తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లేలా పని చేయాలని అన్నారు. జనసేన పార్టీ బలం పెంచుకోవడం ద్వారా ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. జనసేనలో ఎంతోమంది సామాన్య కార్యకర్తగా పని చేసి వివిధ హోదాలు సంపాదించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ వంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేలా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న వారు పటిష్టమైన వ్యూహంతో ముందుకు వెళ్లాలి. ప్రజలతో మమేకం కావాలి. క్షేత్రస్థాయిలో ప్రజల బాధలు, వేదనలు వినాలి. వారి సమస్యలను తీర్చే సత్తా చాటాలి. ప్రతి సమస్య మీద అవగాహన ఉండాలి. సమస్యల పరిష్కారానికి తగిన ఆలోచన ఉండాలి. నాయకులు రెండు ఫ్లెక్సీలు పెడితేనో, రెండు బ్యానర్లు కడితేనో అయిపోరు. ప్రతి ఒక్కరికీ తగిన అవకాశం ఇవ్వాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఉంటుంది. కూటమి ప్రభుత్వంలో మొత్తం అన్ని పదవులు, బాధ్యతలు మనకే రావాలని అనుకోవడం తగదు. ఎవరికి.. ఏ బాధ్యత ఎప్పుడు అప్పగించాలి..? జెండా పట్టుకొని నడిచే కార్యకర్తలకు ఎలాంటి గౌరవం ఇవ్వాలనేది పవన్ కళ్యాణ్ అవగాహన ఉంది. ప్రతి ఒక్కరికీ తగిన న్యాయం జరుగుతుంది. దీనిలో సందేహం లేదు.

ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి, సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్యతో పాటు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రేమ.. పెళ్లి... దంపతులపై దాడి



**తిరుపతి, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కుటుంబసభ్యులను కాదని ప్రేమించి పెళ్లి చేసుకున్న యువ దంపతులపై యువతి కుటుంబ సభ్యులు దాడికి పాల్పడిన సంఘటన తిరుపతిలో జరిగింది. ప్రేమ జంట ఒక ఇంటివారైన తరువాత తమకు రక్షణ కల్పించాలని కోరుతూ తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీని కలవడానికి వెళ్తుండగా కూతవేటు దూరంలో ఈ దాడికి దిగడం సంచలనం కలిగించింది. ఉన్నఫళంగా అక్కడే యువతి మెడలో తాళిబొట్టును తెంచి యువకుడిపై పెళ్లి కుమార్తె వర్గీయులు దాడి చేశారని ఫిర్యాదు అందింది. స్థానికుల సహాయంతో ఇరువురిని ఎస్వీ యూనివర్సిటీ పోలీసుల చెంతకు చేర్చారు. అయితే ఇద్దరు నూతన దంపతులది అన్నమయ్యజిల్లా కావడంతో ఆ జిల్లా పోలీసులకు తిరుపతి పోలీసులు సమాచారమిచ్చారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం కేకల దొడ్డిపల్లికి చెందిన శివ స్నేహకు సూళ్లూరుపేట మండలం మతిమూడి గ్రామానికి చెందిన చందుతో పరిచయమైంది. ఓ కోచింగ్ సెంటర్‌లో ఏర్పడిన వీరిద్దరి పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరూ మేజర్లు కావడంతో ఈనెల 19న ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అయితే శివస్నేహ కనబడటంలేదని రాయచోటి పోలీస్ స్టేషన్‌లో ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అక్కడి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. యువకుడిపై అనుమానంతో అతని తల్లి మునిలక్ష్మి ని, పెద్దమ్మ అచ్చమ్మతోపాటు మేనమామ ముని చంద్రను రాయచోటి పోలీసులు విచారణకు పిలిచారు. ఈ విషయమై తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళుతుండగా దాడి జరిగినట్టు నవ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు వివరాలను రాసుకుని రాయచోటి పోలీసులకు సమాచారమిచ్చారు. నవ దంపతులను రాయచోటి పోలీసులకు అప్పగించడంతో ప్రస్తుతం రాయచోటి పోలీసుల విచారణలో ఉన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**విజయవాడ, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని గుడివాడ నెహ్రూ చౌక్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఆస్తి వివాదం నేపథ్యంలో కైకలూరు మండలం చావలిపాడుకి చెందిన తలారి రమాదేవి(50) పాయిజన్ టాబ్లెట్లు మింగి బలవన్మరణానికి యత్నించారు. విషమాత్రలు మింగిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళ సొమ్మసిల్లి పడిపోయారు. సమీపంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ బృందం.. రమాదేవి పరిస్థితిని గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మహిళ చికిత్స పొందుతున్నారు. వంశపారంపర్య భూమిని బాబాయి, అతని కొడుకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని రమాదేవి ఆరోపించారు. ఈ విషయంలో తనకు న్యాయం జరగదన్న భయంతోనే ఆత్మహత్యకు ప్రయత్నించానని తెలిపారు. ఉపాధి పనులు చేసుకొని బతికే తమకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకున్నారు. ఈ ఘటనపై గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల సమాచారం



## గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం

**తిరుమల, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే జ్యేష్ఠాభిషేక మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి శతకలశ స్నపనం, మహాశాంతి హోమం శాస్త్రోక్తంగా చేపట్టారు. అనంతరం ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేదోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీటితో విశేష అభిషేకం చేసి, అనంతరం స్వామివారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కవచాధివాసం చేశారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వావి తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ ఎఇఒ నారాయణ చౌదరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1 నుండి పుష్కరిణి శుద్ధి పనులు



**తిరుమల, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్ర పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేయనుంది. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో 15వ తేదీ నుండి వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో 11నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీనికంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధిచేసే పనులు చేపట్టేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కారణంగా ఆగస్టు 1 నుండి 31 వరకు పూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది. అలాగే భారీ వర్షాలు, తుఫాన్లు, ఇతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందుస్తు జాగ్రత్తలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి 10వ తేది వరకు పుష్కరిణి మూసివేయబడుతుంది. ఈ 40 రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. అదేవిధంగా భక్తులను పుష్కరిణిలోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేసింది.


# తిరుమలకొండపై శబ్ద కాలుష్య నియంత్రణకు 'నో హారన్ జోన్'




**తిరుమల, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం నలుమూలల నుండి శ్రీవారి దర్శనార్థం తిరుమల పుణ్యక్షేత్రానికి వస్తున్న యాత్రికులు వారి వాహనాలతో బాటు ట్యాక్సీల నుండి వెలువడుతున్న శబ్ద కాలుష్యానికి చెక్ పెట్టేందుకు టిటిడి మళ్ళీ సమాయత్తమవుతోంది. ఇప్పటికే కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ దాటిన తరువాత 'నో హారన్ జోన్' అమలు చేసినా అది పూర్తిస్థాయిలో కార్యాచరణ అమలుకాలేదు. దీంతో కొండపై వాహనాల హారన్లమోతతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తిరుమలకు రోజువారీగా ఐదువేల వరకు యాత్రికుల వాహనాలు వస్తున్నట్లు అంచనా. ఇదేగాక మరో మూడువేల వాహనాలు తిరుమల– తిరుపతి ట్యాక్సీలు. 450వరకు ఆర్టీసి బస్సులు ఇలా నడుస్తున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణాన్ని పరిరక్షించేందుకు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు టిటిడి ,తిరుపతి జిల్లా పోలీసులు సంయుక్తంగా 'నో హారన్ జోన్' నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. కొండపై అనవసరంగా హారన్లు, సైరన్లు మోగించడాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, భారీ జరిమానాలు విధిస్తున్నారు. గత ఆరు నెలల కాలంలోనే శబ్దకాలుష్యానికి కారణమైన 42 వాహనాలపై మోటారు వాహన చట్టం కింద కేసులు నమోదు చేశారు. రూ.64,475లు జరిమానా వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ నుండి రెండు ఘాట్ రోడ్లతో సహా కొండపై అన్ని ప్రాంతాల్లో ఈ నిబంధన వర్తిస్తుంది.

ఎప్పటి నుండో ఈ నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ, చాలా మంది వాహనదారులు దీన్ని పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీవ్రతరం చేశారు. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో రెండువేలకు పైగా సిసి కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతోంది. నిబంధనలను అతిక్రమిస్తే కెమెరాల ద్వారా గుర్తించి చలాన్లు పంపడం ఖాయమని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆలయాలు, ప్రశాంత ప్రదేశాల్లో పగటిపూట 50 డెసిబుల్స్, రాత్రిపూట 40 డెసిబుల్స్ మించి శబ్దాలు ఉండరాదనే నిబంధన అమలవుతోంది. ఇక మరింత కఠినంగా ఈ నిబంధనలు అమలుకానున్నాయి.

## నేడు కపిలేశ్వరస్వామి పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 26 నుండి 28వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఇందుకోసం నేటి సాయంత్రం అంకురార్పణతో ప్రారంభించనున్నారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో భాగంగా 26 ఆదివారం పవిత్ర ప్రతిష్ఠ, 27న గ్రంధి పవిత్ర సమర్పణ, 28 మంగళవారం మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవ అనంతరం కపిలేశ్వరస్వామికి అభిషేకం నిర్వహిస్తారు. అనంతరం కపిలేశ్వరస్వామి, కామాక్షమ్మ అమ్మవారు, విఘ్నేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరస్వామివార్ల ఉత్సవమూర్తులకు కల్యాణ మండపంలో స్నపన తిరుమంజనం వైభవంగా జరుగుతుంది. రూ.700లు టికెట్‌తో గృహస్తులు (ఇద్దరు) పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చు. పాల్గొనే వారికి ఒక లడ్డూ, ఉత్తరీయం, రవికెతో పాటు ఉత్సవాల చివరి రోజు పవిత్రమాలలను ప్రసాదంగా అందజేస్తారు.



## మొగలిచెర్ల దత్తమందిరంలో 29న దత్త హోమం

**తిరుపతి, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం లింగ సముద్రం మండలం మొగలిచెర్ల గ్రామంలోని దత్తాత్రేయ స్వామి మందిరంలో ఈనెల 29వ తేదీ బుధవారం దత్త హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. హోమంలో నేరుగా పాల్గొనదలచిన భక్తులు బుధవారం ఉదయం 8 గం.లకు మందిరం వద్దకు రావాలని నాగేంద్రప్రసాద్ కోరారు. భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ కన్వీనర్ విష్ణుసాయి కౌశిక్ తెలిపారు.



## భక్తిభావాన్ని పెంపొందించేలా ఎస్‌విబిసి కార్యక్రమాలు

**తిరుమల, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ధార్మికసంస్థ ఆధ్వర్యంలోని ఎస్‌విబిసిలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో మరింత భక్తి భావాన్ని పెంపొందించేలా సృజనాత్మకంగా, నాణ్యంగా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. తిరుమల క్షేత్రంలోని స్థూపాలు, మండపాలు, ప్రాకారాలు, తీర్థాలు, ఉపాలయాలు, శ్రీవారి ప్రసాదాల విశిష్టత తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. తిరుమల ఆధ్యాత్మిక వైభవం, శ్రీవారి మహిమను ప్రతి భక్తుడి హృదయానికి చేరేలా ఆకర్షణీయమైన కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఎస్‌విబిసిని వీక్షిస్తున్నారని, ప్రతి కార్యక్రమం భక్తులను చివరి వరకు ఆసక్తిగా చూసేలా ఉండాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తి, భావం, సరళత కలగలిపిన కార్యక్రమాలతో ప్రేక్షకాదరణ పెరిగేలా కొత్త ఆలోచనలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ప్రస్తుతం ప్రసారమవుతున్న కార్యక్రమాలను సమీక్షించి, భక్తుల అభిరుచికి అనుగుణంగా మరిన్ని వినూత్నమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎస్‌విబిసి సిఇఒ, టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ ప్రసారమవుతున్న కార్యక్రమాల వివరాలను ఇఒకు వివరించారు. శుక్రవారం ఎస్‌విబిసి రోజువారీ ప్రసారాలు, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనపై ఇఒ రవిచంద్ర సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ముందు ఆధ్యాత్మిక విశేషాల విభాగం, ఎడిట్ విభాగం, పలు స్టూడియో విభాగాలను పరిశీలించి ఇఒ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విబిసి సిపిఒ ఏ.సి. ఎస్ఇ మనోహరం, అకౌంట్స్ అధికారి విశ్వనాథ రాయల్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత మూఢ నమ్మకాలు, ఛాందస భావాల నివారణకు

# గ్రంథాలయాల స్థాపనే పరిష్కారమార్గం



**విజయవాడ, జులై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** "పౌర గ్రంథాలయాలే జ్ఞాన దేవాలయాలు" అనే నినాదంతో ఊరూరా గ్రంథాలయ చైతన్యోద్యమం నడిపిన గ్రంథాలయోద్యమ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అని విశ్రాంత ఆచార్యులు, ఆయన మనవడు అయ్యంకి మురళీకృష్ణ అన్నారు. అయ్యంకి వెంకటరమణయ్య 136వ జయంతి కార్యక్రమాన్ని విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మురళీకృష్ణ, నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వెంకట రమణయ్య చిత్రపటానికి, శిలాఫలకానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కలిమిశ్రీ మాట్లాడుతూ నిరక్షరాస్యత, అజ్ఞానం, మూఢ నమ్మకాలు, ఛాందస భావాల నివారణకు గ్రంథాలయాల స్థాపనే పరిష్కారమార్గమని ఎంచి గ్రంథాలయాల వ్యాప్తికి అయ్యంకి వెంకటరమణయ్య నడుం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పడాల నీలా రమేష్ గౌతమ్ రాసిన "మనిషి కోసం" వ్యాస, కవితా సంపుటిని అయ్యంకి మురళీకృష్ణ కలిమిశ్రీ ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారిణి రమాదేవి మాట్లాడుతూ ఆ మహనీయుడు ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు నేడు యువతరానికి పఠన కేంద్రాలుగానే కాక ఉద్యోగ ప్రసాదిత కేంద్రాలుగా కూడా ఉపయోగపడుతున్నాయన్నారు. మరో ప్రభుత్వ కార్యక్రమంలో వుండి రాలేకపోయిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఫోను ద్వారా పంపిన నివాళి సందేశాన్ని రమాదేవి చదివి వినిపించారు.

25-7Pg5.qxd:25-7Pg5.qxd 1/1/02 6:11 AM Page 1



# ఎపి, కర్ణాటకకు 'రైలు' వరాలు



వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

## రూ.1,264 కోట్లతో మల్టీట్రాకింగ్ రైలు ప్రాజెక్టు

## 2028-29నాటికి పూర్తి: కేంద్ర కేబినెట్ నిర్ణయం

## రూ.3030 కోట్లతో భవ్య రసాయన స్కీమ్‌కి ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 24:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని గుంతకల్ – బళ్లారి విభాగంలో మూడవ, నాల్గవ రైల్వే లైన్ల నిర్మాణానికి రూ.1,264 కోట్ల పెట్టుబడితో ఆమోదం తెలిపింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జిల్లాల పరిధిలో చేపట్టే ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టు, భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను సుమారు 46 కిలోమీటర్ల మేర విస్తరించనుంది. 2028–29 నాటికి పూర్తవుతుంది. ఈ ప్రాజెక్టు సుమారు ఏడు లక్షల జనాభా కలిగిన దాదాపు 99 గ్రామాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తుంది. పెరిగిన సామర్థ్యం వల్ల బళ్లారి కోట, శ్రీ కుమార స్వామి ఆలయం వంటి దేశంలోని అనేక ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు రైలు అనుసంధానం మెరుగుపడుతుందని సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియా సమావేశంలో వివరించారు. ప్రతిపాదిత ప్రాజెక్టు ఇనుప ఖనిజం, డోలమైట్, సున్నపు రాయి, ఇనుము, ఉక్కు, బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు వంటి సరుకుల రవాణాకు కీలకమైన మార్గం. సామర్థ్య పెంపు పనుల ఫలితంగా ఏటా అదనంగా 16.22 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరుగుతుందని వివరించారు. అంతేకాకుండా, రైల్వే రవాణా పర్యావరణ అనుకూలమైనది. ఇంధన సామర్థ్యం కలిగినది కాబట్టి, నెట్‌వర్క్ విస్తరణ వాతావరణ లక్ష్యాలను సాధించడంలోనూ, దేశ లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడంలోనూ సహాయపడుతుంది. దీనివల్ల దేశ చమురు దిగుమతి సుమారు 1.32 కోట్ల లీటర్లు తగ్గడమే కాకుండా, కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు 6.67 కోట్ల కిలోల మేర తగ్గుతాయని అంచనా. ఇది 0.27 కోట్ల మొక్కలు నాటడంతో సమానమని మంత్రి వివరించారు. సమీకృత ప్రణాళిక, సంబంధిత వర్గాల సంప్రదింపుల ద్వారా మల్టీమోడల్ అనుసంధానం, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తూ, 'పిఎంగతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్'కు అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు ప్రజలు, సరుకులు, సేవల రవాణాకు అతుకులు లేని అనుసంధానాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. పెరిగిన లైన్ సామర్థ్యం రవాణా వేగాన్ని గణనీయంగా పెంచుతుంది, తద్వారా భారతీయ రైల్వేకు నిర్వహణ సామర్థ్యం, సేవా విశ్వసనీయత మెరుగుపడతాయి. ఈ బహుళ ట్రాక్ ప్రతిపాదన కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, రద్దీని తగ్గించడానికి దోహదపడుతుంది. ఈ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచి, వారిని 'ఆత్మనిర్భర్' (స్వయం సమృద్ధులు)గా తీర్చిదిద్దాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 'నవ భారత్' ఆశయానికి ఈ ప్రాజెక్ట్ అనుగుణంగా ఉందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రసాయన రంగాన్ని బలోపేతం చేయడానికి, ఉమ్మడి పారిశ్రామిక మౌలిక సదుపాయాలను కల్పించడానికి దేశవ్యాప్తంగా మూడు ప్రత్యేక రసాయన పార్కులను ఏర్పాటు చేసే రూ.3,030 కోట్ల పథకాన్ని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 'భారత్ పారిశ్రామిక్ వికాస్ యోజన రసాయన్' (బిపివివైఎ-రసాయన్) పథకానికి ఆమోదం లభించిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి మొత్తం రూ. 3,030 కోట్ల వ్యయం కేటాయించబడింది. ఇందులో రూ.3,000 కోట్లను పార్కుల పరిధిలో ఉమ్మడి మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాల కల్పనకు వినియోగిస్తారు, మిగిలిన రూ.30 కోట్లను పరిపాలనాపరమైన ఖర్చుల కోసం కేటాయించారు. ఈ పథకం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి 2030–31 వరకు ఐదేళ్ల కాలంలో అమలు చేయబడుతుంది. ఈ మూడు పార్కుల అభివృద్ధికి అవసరమైన మొత్తం పెట్టుబడి చాలా ఎక్కువగా ఉంటుందని, కేంద్రం కేటాయించిన రూ.3,030 కోట్లు కేవలం ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పన కోసమేనని వైష్ణవ్ పేర్కొన్నారు. "ఆర్థిక వ్యవస్థలో అనేక కీలకమైన రంగాలు ఉన్నాయి, అందులో రసాయన రంగం ఒకటి. ఎందుకంటే ఇది అనేక ఇతర పరిశ్రమలకు అవసరమైన ప్రాథమిక ముడి పదార్థాలను అందిస్తుంది" అని ఆయన అన్నారు.

అధికారిక ప్రకటన ప్రకారం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.500 కోట్ల వాటాను సమకూర్చుకునే షరతుకు లోబడి, ఒక్కో రసాయన పార్కుకు కేంద్రం రూ.1,000 కోట్ల వరకు గ్రాంట్‌ను అందిస్తుంది. ఉమ్మడి మౌలిక సదుపాయాలను కల్పించడం, పారిశ్రామిక వృద్ధికి మద్దతు ఇవ్వడం ద్వారా రసాయన పరిశ్రమ అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఈ పథకం సహాయపడుతుందని ప్రభుత్వం తెలిపింది.



# మీకెంత ధైర్యం?

## ఆందోళనల్లో పాల్గొన వద్దని విద్యార్థులను హెచ్చరిస్తారా?

## వర్శిటీల వైఖరిపై రాహుల్‌గాంధీ ఆగ్రహం

**న్యూఢిల్లీ, జులై 24:** నీట్ లీక్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఆధ్వర్యంలో జరుగుతోన్న ఆందోళనలకు దూరంగా ఉండాలని పలు యూనివర్సిటీలు విద్యార్థులను హెచ్చరించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతోన్న తప్పులను ప్రశ్నించడానికి విద్యార్థులు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుంటున్నారన్నారు. వారిని ఆందోళనల్లో పాల్గొన్న వద్దని హెచ్చరించడానికి మీకెంత ధైర్యం అంటూ మండిపడ్డారు. సమయం వచ్చినప్పుడు ఇలాంటి చర్యలకు ఆయా విశ్వవిద్యాలయాలు జవాబుదారీగా ఉండాల్సి ఉంటుందన్నారు. జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, అందువల్ల ఎవరూ ఆ ప్రాంతానికి వెళ్లొద్దని ఢిల్లీ యూనివర్సిటీ(డియు), జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యు), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) రూర్కీ, ఐఐటి మద్రాస్ సహా పలు విద్యాసంస్థలు తమ విద్యార్థులకు సూచించాయి. సోషల్ మీడియాలో కూడా నిరసనలకు సంబంధించి ఎలాంటి పోస్టులు చేయొద్దని కోరాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే రాహుల్‌గాంధీ స్పందించారు. విశ్వవిద్యాలయాలు ఇచ్చిన సర్క్యులర్‌పై పలువురు ప్రముఖులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా, పార్లమెంట్ సభ్యుడిగా డియు విడుదల చేసిన ఈ ప్రకటనను ఖండిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద ప్రదర్శనలు చట్టవిరుద్ధమని ఎవరు ప్రకటించారు? ఇలాంటి విషయాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఎంపి దీపేందర్ హుడా అన్నారు. విద్యార్థుల గొంతులను అణచివేస్తే వారి భద్రత మరింత ప్రమాదంలో పడుతుంది. మనకు నిజంగా వారి భవిష్యత్తుపై ఆందోళన ఉంటే మౌనంగా ఉండకుండా విద్యార్థుల ప్రజాస్వామ్యహక్కులకు మద్దతు ఇవ్వాలని బాలీవుడ్ నటి, చిత్ర నిర్మాత పూజాభట్ అన్నారు.



## హిమాచల్‌లో ఘోర విషాదం..

## కొండచరియలు విరిగి ట్యాక్సీపై పడటంతో 13 మంది మృతి

**సిమ్లా, జూలై 24:** హిమాచల్ ప్రదేశ్‌లోని లాహౌల్ స్పీతి జిల్లాలో శుక్రవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయ్‌పూర్–పాంగీ రహదారిపై కదు నాలా సమీపంలో కొండచరియ ఒక్కసారిగా విరిగి టాటా సుమో ట్యాక్సీపై కూలిపోవడంతో వాహనం పూర్తిగా శిథిలాల కింద చిక్కుకుంది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందగా, ఒకరిని గాయాలతో సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు. మరో వ్యక్తి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. జిల్లా డిప్యూటీ కమిషనర్ కిరణ్ బదానా తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో టాటా సుమోలో మొత్తం 15 మంది ప్రయాణిస్తున్నారు. ఉదయ్ పూర్–కిల్లర్ రహదారి కొండచరియల కారణంగా ఒక రోజు పాటు మూసివేయబడగా, శుక్రవారం తిరిగి ప్రారంభించడంతో ప్రయాణికులు పాంగీ లోయ వైపు తమ ప్రయాణాన్ని పునఃప్రారంభించారు. లాహౌల్ లోయకు సుమారు 60 నుంచి 70 కిలోమీటర్ల దూరంలోని కదు నాలా వద్ద ప్రయాణిస్తున్న సమయంలో భారీగా కొండచరియ విరిగి, పెద్ద రాళ్లు, మట్టి ఒక్క సారిగా ట్యాక్సీపై పడ్డాయి. దీంతో వాహనం పూర్తిగా శిథిలాల కింద కూరుకుపోయి, అందు లోని ప్రయాణికులు చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న వెంటనే టిండి పోలీస్‌స్టేషన్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు సంఘటనా స్థలానికిచేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి.

# అత్యవసర పిటిషన్ ఏదీ రాలేదే..



## సుప్రీం కోర్టు తిరస్కరించిందన్న ఆరోపణలను ఖండించిన సిజెఐ సూర్యకాంత్

## సోషల్ మీడియా పోస్టులపై నిషేధం

**న్యూఢిల్లీ, జులై 24:** 'చలో పార్లమెంట్' నిరసనల సందర్భంగా పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించిందన్న వార్తలను సిజెఐ సూర్యకాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని పేర్కొన్నారు. కాక్రోచ్ జనతాపార్టీ (సిజెపి) ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతరాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్‌ను సిజెఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సిజెఐ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇవాళ (శుక్రవారం) ఉదయం 10 గంటల వరకు సిజెపి ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణచేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్‌గా ఎలా స్వీకరిస్తాం?' అని సిజెఐ అన్నారు. ఈ నెల 20న సిజెపి చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీంకోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీంకోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సిజెఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరపు న్యాయవాది ప్రస్తావించగా 'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సిజెఐ అన్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

**సోషల్ మీడియా పోస్టులపై నిషేధం**

మరోవైపు, కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంపై సుప్రీంకోర్టు నిషేధం విధించింది. ఒకవేళ పోస్టు చేయాలనుకుంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు కార్యకలాపాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల దుర్వినియోగమవు తున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వికాస్‌సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుసార్ మెహతా కూడా అంగీకరించారు. నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.


# ఎంపిక చేసిన దిగుమతులపై అమెరికా కొత్త సుంకాలు



## భారత్ సహా 60 దేశాలపై ట్రంప్ సర్కార్ కొత్త టారిఫ్‌లు

## నేటి నుంచే అమలులోకి..

**వాషింగ్టన్,జులై 24:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రపంచ వాణిజ్యంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ), చైనా, జపాన్ సహా మొత్తం 60 వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 10 నుంచి 12.5 శాతం కొత్త సుంకాలను (టారిఫ్‌లు) శుక్రవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నిర్ణయంపై ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతులను అరికట్టడంలో ఆయా దేశాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ అమెరికా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ ఆరోపణలను పలుదేశాలు పూర్తిగా ఖండించాయి. పాత తాత్కాలిక సుంకాల స్థానంలో కొత్త టారిఫ్‌లుశుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త సుంకాలు, ఇప్పటి వరకు అమల్లో ఉన్న 10 శాతం తాత్కాలిక గ్లోబల్ టారిఫ్‌ను భర్తీ చేశాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్ గతంలో అత్యవసర అధికారాల కింద విధించిన "పరస్పర సుంకాలను" అమెరికా సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్‌లోని సెక్షన్301 ప్రకారం ఈ కొత్త టారిఫ్‌లను అమలు చేస్తున్నారు. ఈ సుంకాలు అమెరికా దిగుమతుల్లో సుమారు 99.4 శాతం వస్తువులకు వర్తిస్తాయి. చమురు, సహజ వాయువు, ఎరువులు, కొన్ని ఆహార ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, కీలక ఖనిజాలు, ఇప్పటికే జాతీయ భద్రతా సుంకాలు అమల్లో ఉన్న ఉక్కు, అల్యూమినియం, రాగి, ఆటోమొబైల్ ఉత్పత్తులకు మినహాయింపు కల్పించారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ మాట్లాడుతూ, బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతులపై అమెరికాలో దాదాపు వందేళ్లుగా నిషేధం అమల్లో ఉంది. మేము దానిని కఠినంగా అమలు చేస్తున్నాం. మా వాణిజ్య భాగస్వామ్య దేశాలు కూడా అదే విధానాన్ని అనుసరించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. భారత్‌తో పాటు అర్జెంటీనా, బంగ్లాదేశ్, బ్రిటన్, కంబోడియా, కెనడా, ఈక్వడార్, ఎల్ సాల్వడార్, గ్వాటెమాలా, హోండురాస్, ఇండోనేషియా, జోర్డాన్, మలేషియా, మెక్సికో, పాకిస్థాన్, శ్రీలంక, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలపై 10 శాతం టారిఫ్ విధించారు. ఈ దేశాల్లో బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతులను నిషేధించే చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా అమలు చేయడం లేదని అమెరికా పేర్కొంది. భారత్‌ను 10 శాతం కేటగిరీలో ఉంచడం వల్ల, 12.5 శాతం సుంకం విధించిన దేశాలతో పోలిస్తే తక్కువ భారం పడుతున్నప్పటికీ, బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతులపై అమలును మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని వాషింగ్టన్ స్పష్టం చేసింది. చైనా, వియత్నాంకు 12.5 శాతం టారిఫ్‌చైనా, వియత్నాం సహా మరో 38 దేశాలపై 12.5 శాతం సుంకం విధించారు. బలవంతపు శ్రమతో తయారైన ఉత్పత్తులపై తగిన చర్యలు తీసుకోకపోవడం లేదా అమెరికా ప్రత్యేక నిఘాలో ఉండటమే దీనికి కారణమని తెలిపింది. చైనాలో ఉయ్‌ఘర్ ముస్లింలపై బలవంతపు శ్రమ ఆరోపణలను బీజింగ్ మరోసారి ఖండించింది. ప్రపంచ దేశాల తీవ్ర స్పందఅమెరికా నిర్ణయంపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏకపక్ష సుంకాలను తాము వ్యతిరేకిస్తున్నామని, వాణిజ్య యుద్ధాల వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని పేర్కొంది. ఆస్ట్రేలియా, బ్రెజిల్ ఈ టారిఫ్‌లను 'అన్యాయమైనవి'గా అభివర్ణిస్తూ వాటిని తొలగించాలని కోరాయి. నార్వే కూడా ఈ సుంకాలకు ఎలాంటి చట్టబద్ధమైన ఆధారం లేదని విమర్శించింది.



# సిజెపి నిరసనల్లో విద్రోహశక్తులు

## హెచ్చరించిన నిఘా సంస్థలు

**న్యూఢిల్లీ,జులై 24:** నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్న వేళ, నిఘా సంస్థలు సంచలన హెచ్చరికలు జారీ చేశాయి. ఈ ఆందోళనలను ఆసరాగా చేసుకుని దేశంలో అశాంతిని సృష్టించేందుకు, హింసను ప్రేరేపించేందుకు విద్రోహ శక్తులు భారీ స్థాయిలో దుష్ప్రచారానికి తెరలేపినట్లు స్పష్టం చేశాయి. సోషల్ మీడియా ద్వారా నకిలీ, తప్పుదోవ పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. యూనిఫాంలో ఉన్న సైనిక లేదా పోలీసు సిబ్బంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నట్లు చిత్రీకరించిన పలు నకిలీ వీడియోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ప్రస్తుతం నెలకొన్న అస్థిర పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుని, అల్లర్లను సృష్టించేందుకు సంఘ విద్రోహ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు తెలిపారు.

# దక్షిణ గుజరాత్‌లో వరదల బీభత్సం

**అహ్మదాబాద్,జులై 24:** దేశంలో ఎల్‌నినో ప్రభావం వెంటాడుతున్న తరుణంలో గుజరాత్‌లో భారీ వర్షాలు రాష్ట్రాన్ని ముంచెత్తాయి. నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలతో నగరాల్లోకి వరద అతలాకుతలం చేసింది. అహ్మదాబాద్, సూరత్, నవసారి, వల్సాద్, ఖేడా, తాపి సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. నివాసాలు మునిగిపోయాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. నదులు, వాగులే కాదు.. గ్రామాలు, పట్టణాలు, మార్కెట్లు కూడా ముంపునకు గురయ్యాయి. అనేక చోట్ల జాతీయ రహదారులు, రైల్వే ట్రాక్‌లు కూడా నీట మునిగాయి. దీంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగి సహాయ చర్యలు చేపట్టింది. ఐదు హెలికాప్టర్లతో సహాయ చర్యలు అందిస్తున్నారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గుజరాత్‌లో కురుస్తున్న భారీ వర్షాలు సాధారణ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. దక్షిణ గుజరాత్‌లోని పలు జిల్లాలు భయాందోళనలో ఉన్నాయి. స్థానిక పోలీసులు, పరిపాలన యంత్రాంగంతో పాటు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సహాయక, రెస్క్యూ ఆపరేషన్లలో నిమగ్నమైయ్యాయి. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పరిస్థితిని అంచనా వేయడానికి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. నవసారి, వల్సాద్ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఒక్క వల్సాద్‌లోనే సుమారు 1,200 మందిని సురక్షిత ప్రాంతాలకు



తరలించినట్లు అధికారులు తెలిపారు. వల్సాద్, దాని పొరుగున ఉన్న నవసారి జిల్లాల నుంచి కలిపి 22,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

బుధవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నవసారి, వల్సాద్ మినహా సూరత్, అహ్మదాబాద్, ఖేడా, తాపి, డాంగ్ ప్రాంతాల్లో జనజీవనం స్తంభించి పోయింది. వల్సాద్ జిల్లాలోని ఉమర్‌గావ్ తాలూకాలో గత 36 గంటల్లో రికార్డు స్థాయిలో 1,200 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అధికారుల ప్రకారం ప్రభావిత జిల్లాల్లో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు మోహరించాయి. అదనంగా సహాయక, రెస్క్యూ కార్యకలాపాల కోసం నవసారి, వల్సాద్ జిల్లాల్లో రెండు ఆర్మీ దళాలు మోహరించాయి. గాంధీనగర్‌లోని రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం ప్రకారం.. వల్సాద్ జిల్లాలోని ఉమర్‌గావ్ తాలూకాలో 36 గంటల వ్యవధిలో 1,200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ప్రభావిత జిల్లాలన్నింటిలో శుక్రవారం నుంచి పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. ప్రధాని మోడీ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి వర్ష ప్రభావిత జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# సంక్షిప్త వార్తలు

## నేపాల్ సరిహద్దుల్లో వారిస్ పంజాబ్‌దే సానుభూతిపరుల అరెస్ట్



**లక్నో,జులై 24:** ఉత్తరప్రదేశ్ నేపాల్ సరిహద్దు వద్ద భారత భద్రతా దళాలు భారీ ఆపరేషన్ చేపట్టి ఒక పెద్ద ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. ఖలిస్థాన్ అనుకూల సంస్థ వారిస్ పంజాబ్ దేకు చెందిన మోస్ట్ వాంటెడ్ సభ్యుడితో పాటు, ఆ సంస్థతో సంబంధాలున్న ఒక అమెరికన్ పౌరుడిని సరిహద్దు వద్ద రక్షణ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లా పరిధిలో ఉన్న రూపైడీహా సరిహద్దు పోస్ట్ వద్ద సశస్త్ర సీమా బల్, ఉత్తరప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు.

## విద్యార్థులను శత్రువుల్లా చూస్తున్న కేంద్రం: సోనియా



**న్యూఢిల్లీ,జులై 24:** నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం దేశ శత్రువుల్లా చూస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోపించారు. విద్యార్థుల ధైర్యానికి ప్రభుత్వం జవాబుదారీతనంతో స్పందించాల్సింది పోయి, లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగంతో అణచివేస్తోందని విమర్శించారు. శుక్రవారం ఒక ఆంగ్లపత్రికలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. నీట్ పేపర్ లీక్, పరీక్షల వ్యవస్థలో లోపాలు, విద్యా సంస్కరణల కోసం విద్యార్థులు న్యాయమైన డిమాండ్లు చేస్తున్నారని పేర్కొన్నారు.

## 1100 రోజుల నుంచి తండ్రి జైలులోనే: ఇమ్రాన్ కుమారుడు



**రావల్పిండి,జులై 24:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, మాజీ క్రికెట్ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై ఆయన కుమారుడు ఖాసిం ఖాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన తండ్రి 1100 రోజులుగా జైలులోనే ఉన్నారని, ఆయన కంటి చూపు క్రమంగా క్షీణిస్తోందని, ఆయనను కలుసుకోవడానికి పాక్ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని ఖాసిం ఆరోపించారు. పాక్ సైన్యం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని, రాజకీయ పక్షాలను అణిచివేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై అంతర్జాతీయ సమాజం స్పందించాలని కోరారు.

## ప్రధాని మోడీ సెల్ఫీ విడియోపై ఖర్గే ధ్వజం



**న్యూఢిల్లీ,జులై 24:** నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీల వ్యవహారంలో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లు వెత్తుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ అర్ధరాత్రి వేళ సెల్ఫీ వీడియో విడుదల చేయడంపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏకపక్షంగా రేడియో లేదా వీడియోల ద్వారా మన్ కీ బాత్ ఉపన్యాసాలు ఇవ్వడం మాని, విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ కీలక అంశంపై పార్లమెంట్ వేదికగా స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని అర్ధరాత్రి వేళ వీడియోల ద్వారా సందేశాలు ఇవ్వడం కాకుండా, ఉభయ సభల ఎదుట అధికారికంగా ప్రకటన విడుదల చేయాలని స్పష్టం చేశారు.

## సౌదీ యువరాజు మృతిపై వీడిన మిస్టరీ..



**లండన్,జులై 24:** సౌదీ అరేబియాకు చెందిన 29 ఏళ్ల యువరాజు అబ్దుల్లా బిన్ ఫహద్ లండన్‌లోని ఒక విలాసవంతమైన హోటల్‌లో కన్నుమూసారు. మితిమీరిన మద్యం, మాదకద్రవ్యాల వల్లే ఆయన ప్రమాదవశాత్తు మరణించినట్లు యూకే దర్యాప్తులో తేలింది. ఈ మరణంలో ఎలాంటి కుట్ర కోణం లేదని, ఇది ఆత్మహత్య కూడా కాదని స్థానిక కోర్టు స్పష్టం చేసింది.

## ఎందుకు విరమించానో చెప్తా: వాంగ్‌చుక్



**న్యూఢిల్లీ,జులై 24:** సోనం వాంగ్‌చుక్ 26 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక నిరాహార దీక్షను శుక్ర వారం విరమించారు. గురుగ్రామ్‌లోని మెదాంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్‌ను కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, డాక్టర్ జితేంద్ర సింగ్ కలిసి చర్చలు జరపగా దీక్ష విరమించేందుకు అంగీకరించారు. వాంగ్‌చుక్ తన సోషల్‌మీడియా ఖాతాలో ఈ నిర్ణయానికి దారితీసిన షరతులు, చర్చల వివరాలను ప్రత్యేక వీడియోలో వివరిస్తానన్నారు.

# మంచి వ్యక్తిని కోల్పోయాం..

## శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత నరసింహారావు ... పేర్రాజు (బాబు)కు ఘనంగా నివాళులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి మండలంలో సీనియర్ రాజకీయ నాయకుడిగా ఆధ్యాత్మికుడిగా గ్రామ అభివృద్ధికి తనకంటూ ఒక పేరు ఉండాలని తపనపడే అయినంపూడి చిన్న పేర్రాజు బాబు లాంటి వ్యక్తి మన నుంచి హఠాత్తుగా దూరం అవటం చాలా బాధాకరమైన విషయం అని ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు అధినేత నరసింహారావు అన్నారు. మాజీ సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు బాబు మరణ వార్త తెలుసుకున్న అనేక మంది రాజకీయ ప్రముఖులు, అభిమానులు, వేంపాడు పిఎసిఎస్ పరిధిలో ఉన్న వేలాదిమంది వేంపాడులో వారింటికి చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బాబు మృతదేహం వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు మహిళలు కన్నీరు, మున్నీరై విలపించారు. మా రాజు మాకు దూరమయ్యారంటూ మమ్మల్ని ఎవరు చూస్తారు అంటూ మండలంలోని గునుపూడి గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు దుఃఖంతో మునిగి పోయారు. ఆప్యాయతకు మారుపేరుగా నిలిచిన పేర్రాజు రాజు దూరమవడం ఆయన లేని లోటు తీరనిది అని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, లోడగల చంద్రరావు, సీరం నరసింహ మూర్తి, సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకిల రాజు), దాట్ల చంటి రాజు, గోపిరాజు, మురళి రాజు, కల్లేపల్లి సుబ్బరాజు, పొడగట్ల పాపారావు, సూరకాసుల గోవిందు, వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తి, మేడేటి శంకర్, గుమ్మెల్ల గోవిందు, విశ్రాంతి ఉపాధ్యాయులు బుద్ధరాజు దశరథరాజు, అయినంపూడి అప్పలరాజు (ఏఈ), శ్రీను రాజు, విద్యా ప్రదాత అప్పలరాజు (విజయవాడ), కేఎస్ఎన్ రాజు, ఎన్సి సి సీతారామ రాజు, వీసం అచ్చిరాజు, వెలగా ఈశ్వరరావు, గొర్ల గోవిందు, గింజల శ్రీనివాసరావు తోపాటు తుని ప్రాంతానికి చెందిన రోటరీ క్లబ్ సభ్యులు, పెద్ద ఎత్తున తరలివచ్చిన పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులు అయినంపూడి మణి రాజు, సురేష్ తన సోదరుడులకు ధైర్యం చెప్పారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఫోన్లో బాబు సోదరుడు మణి రాజు, సురేష్ రాజులకు ధైర్యం చెప్పారు.



# వైభవుడి ట్రస్ట్ మెంబర్‌గా పైడి పుణ్యవతి నియామకం



మాధవధార, జులై 24, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కప్పరడలో వెలసిన వైభవ వెంకటేశరాస్వామి ఆలయ ట్రస్టు మెంబెర్గ పైడి పుణ్యవతి నియామకం జరిగింది. 50 వార్డు మహిళా ప్రెసిడెంట్ పుణ్యవతికి దేవాదాయ శాఖ నుంచి ఆర్డర్ వచ్చింది. ఈ పదవి కాలం రెండు సంవత్సరంలు. ఈ సందర్భంగా పుణ్య మాట్లాడుతూ ఎంపీ భరత్‌కు, ఎంఎల్ఏ విష్ణు కుమార్ రాజు, వార్డు ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కృష్ణుడిగా దర్శనమిచ్చిన జగన్నాథుడు

విశాఖపట్నం, జులై 24, ప్రభాతవార్త



టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నంలో వేంచేసి యున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా బలబద్ర ,సుభద్రా దేవి సమేత శ్రీ జగన్నాథ స్వామి వారు దశమి శుక్రవారం నాడు శ్రీ కృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దశమి పర్వదినం కావడంతో భక్తులు ఉదయం నుండి క్యూ లైన్లలో బారులు తీరారు. మధ్యాహ్నం 1200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఫెస్టివల్ ఆఫీసర్ టి అన్నపూర్ణ పర్యవేక్షణలో ఆలయ ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి మరియు ధర్మ కర్తల మండలి చైర్మన్ ఎస్ రాజ్ కుమార్, సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి.

# రామవరం విద్యార్థులకు రూ.1.60 లక్షల స్టడీ మెటీరియల్ పంపిణి

ఆనందపురం, జులై 24, ప్రభాతవార్త



రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశంలో 10వ తరగతి విద్యార్థులకు రూ.1.60 లక్షల విలువైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. రామవరం మాజీ సర్పంచ్ యర్ర రాజు, పినిశెట్టి సింహాచలం నాయుడు అందించిన ఆర్థిక సహాయంతో 42 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, కష్టపడి చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాకర్లపూడి సీతారామరాజు, ఎంపీటీసీ గోలగాని కృష్ణ, మాజీ చైర్మన్ ఆక్కిరెడ్డి పెంటయ్య, గడిశెట్టి పరమేశ్వరరావు, ఆగరపు దేముడు బాబు, స్కూల్ చైర్మన్ రామ చంద్ర, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో జగన్నాథ్ బహుడా రథయాత్ర

మాధవధార, జులై 24, ప్రభాతవార్త



ఎన్‌జీజీఓ కాలనీ శ్రీవైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శుక్రవారం సాయంత్రం జగన్నాథ్ బహుడా రథయాత్ర హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు అతిథులు పాల్గొని రథయాత్ర ప్రయాణించే మార్గంలో చీపుర్లతో రోడ్డు శుభ్రం చేసి జగన్నాథ్ రథయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమాన్ నిష్కించిన భక్త దాస ప్రెసిడెంట్,వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు గోపీనంబుల్ కేశాచార్యులు రథయాత్రను మురళి నగర్ మీదుగా కంచెర్ల నగర్ ఈస్ట్ పార్క్ వరకు కొనసాగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక హారతులు అందించి స్వాగతం పలికారు. రథయాత్రలో ఏర్పాటు చేసిన కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. భక్తులు జై జగన్నాథ్ నామస్మరణతో స్వామివారి రథాన్ని లాగుతూ పరవశించిపోయారు.

# ఘనంగా తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్లో 'మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్'

ఆరిలోవ, జులై 24, ప్రభాతవార్త



తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో పాటు ఆరిలోవ సి.ఐ శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, భవిష్యత్తు గురించి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, షైనింగ్ స్టార్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు మొబైల్, టీవీ, సోషల్ మీడియాకు దూరంగా ఉండుటా, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గ భవాని, ఒమ్మి సన్యాసిరావు, తెదేపా నాయకులు మద్దిల రాజశేఖర్, గాదు అప్పలనాయుడు, గాదు సత్యం, మజ్జి రమణతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థినులు, చిన్నారులతో హోం మంత్రి అనిత





నక్కపల్లి, ప్రభాతవార్త

మెగా తల్లిదండ్రుల సమావేశాలు సందర్భంగా కోటవురట్ల మండలంలోని పలు పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సరదాగా కొంతసేపు విద్యార్థినులు, చిన్నారులతోగడిపి వారితో ఫోటోలు దిగారు.

# పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ కనబరిస్తే భవిష్యత్తు బంగారం



పద్మనాభం, జులై 24, ప్రభాతవార్త

పిల్లల భవిష్యత్తు బంగారం కావాలంటే తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మండల టిడిపి అధ్యక్షులు కే రమణ తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం బాపిరాజు తాళ వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెస్లీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బడికి వెళ్లే పిల్లలపై తల్లిదండ్రులలో ముఖ్యంగా తల్లి ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే పిల్లలు జీవితం బంగారం అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల విద్యాభివృద్ధికి కోట్ల రూపాయలకు ఖర్చు పెడుతుందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఇళ్లల్లో టీవీ సీరియల్ చూడకుండా తల్లిదండ్రులు ఉండాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరము తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. అలాగే అలాగే విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో తల్లిదండ్రుల మెగా సమావేశం కొలహాలంగా నిర్వహించారు. మామిడి తోరణాలు ముగ్గులు వేసి తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. అలాగే సహపంక్తి భోజనం చేశారు.

# శాఖంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన రెడ్డిపల్లి బంగారమ్మ తల్లి

పద్మనాభం, జులై 24, ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉప్పల వారి వీధిలో కొలువదీరిన బంగారమ్మ తల్లి ఆషాడమాస ఉత్సవంలో భాగంగా శుక్రవారం శాఖంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బంగారమ్మ తల్లి అమ్మవారిని ఆలయ పూజారి సుమారు 101 రకాల కూరగాయలతో ఆకర్షణీయంగా అలంకరించారు. అనంతరము గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలతో ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు. అయితే అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. సింహాచలము దేవస్థానము ట్రస్ట్ సభ్యులు కె దామోదర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల తులసి బాబు, నాయకులు పి అప్పలరాజు, శ్రీనివాసరావు, రిటైర్డ్ మేజర్ పి వెంకట్రావు, రాజు భక్తులు పాల్గొన్నారు.

# కేజీబీవిలో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ డే



ఆనందపురం, జులై24, ప్రభాతవార్త

ఆనందపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీలో సొంతం నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ జోగా చంద్రశేఖర్, జీసీడీవో శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి గంగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు రౌతు శ్యామల, ఆనందపురం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ షేక్ షహనాజ్ ఫాతిమా, వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకర సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థినుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, భవిష్యత్ విజయాల కోసం తల్లిదండ్రులు--ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు, విద్యార్థినులకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ హామీ ఇచ్చారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించేందుకు రూ.1 లక్ష విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ దొండా చంద్రకళ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులకు వినోదాత్మక ఆటపాటల పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనగా, విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# పద్మనాభంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారి సమర్పణ

పద్మనాభం, జులై 24, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామ పరిధిలో మండల కాంప్లెక్స్ సమీపంలో కొలువుదీరిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడమాసం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో సారి సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేకువ జామున ఆలయ అర్చకులు అనంతరావు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరము అమ్మవారిని పలు రకాల కూరగాయలతో ఆకర్షణీయంగా అలంకరించారు. అనంతరము భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపాలంకరణ చేశారు. అలాగే పలువురు వ్యాపారులు కవివిధ రకాల స్వీట్లు, పండ్లతో పద్మనాభం లో ఉన్న కుంతీ మాధవ స్వామి ఆలయం నుంచి వాళ్లు సంస్కృతి కార్యక్రమాలతో తీసుకుని వెళ్లి అమ్మవారికి సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు జంగాల నరసింహమూర్తి, నానాజీ శ్రీను, సుందరము, భక్తులు పాల్గొన్నారు.

# ఆసక్తి గల యువతకు గీతంలో డ్రోన్ పరిశోధనలపై శిక్షణ

## గీతం కోర్ ఇంజనీరింగ్ డైరక్టర్ డాక్టర్ భరణీ చంద్ర



విశాఖపట్నం-ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం పొంది పరిశోధనల పట్ల ఆసక్తి కనబరిచే విద్యార్థులకు దశలవారీ అవగాహన తరగతులను నిర్వహించడంతో పాటు డ్రోన్ పరిశోధనలపై శిక్షణ ఇస్తున్నట్లు కోర్ ఇంజనీరింగ్ విభాగం డైరక్టర్ డాక్టర్ భరణీ చంద్ర కుమార్ తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో నూతన విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశ రక్షణ వ్యవస్థకు అవసరమయ్యే పర్యవేక్షక డ్రోన్‌లతో పాటు ట్రాఫిక్ వ్యవస్థకు, వ్యవసాయ రంగాలకు అవసరమైన డ్రోన్‌లను గీతం విశ్వ విద్యాలయలోని తమ పరిశోధనా విభాగం ఇటీవలి కాలంలో అభివృద్ధి చేసిందని ఆయన వెల్లడించారు. తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు డ్రోన్ తయారీపై స్టార్టప్‌లను సహితం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని డ్రోన్ టెక్నాలజీకి అనుసంధానిస్తూ తమ పరిశోధనా విభాగం రూపొందించిన డ్రోన్‌లకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు భారత నౌకాదళం ప్రశంసలు సహితం లభించాయన్నారు. రొయ్యల చెరువులలో నీటి నాణ్యతను ఎప్పటిక ప్పుడు పరీక్షించే అండర్‌వాటర్ డ్రోన్ విజయవంతంగా పనిచేస్తోందని తెలిపారు. అగ్నిప్రమాదాల సమయంలో వినియోగించే డ్రోన్‌లు, సరకుల రవాణకు ఉపయోగించే డ్రోన్‌లపై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందిస్తున్నామని వివరించారు. గీతం విశ్వవిద్యాలయం అధ్యాపకులు, పరిశోధకులు, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# 62వ వార్డులో రూ.17 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం పునర్నిర్మాణం



గాజువాక,జులై 24,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం పునర్నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) ప్రత్యేక కృషితో మంజూరైన రూ.17 లక్షల ప్రభుత్వ నిధులతో ఈ పనులను చేపట్టారు. వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్థానిక చిన్నారులకు, గర్భిణులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే గణబాబు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలపు జోగి, ఐటీడీపీ అధ్యక్షుడు దుర్గారావు, ఉపాధ్యక్షుడు శ్రీధర్, బూత్ కన్వీనర్లు చైతన్య, నర్సింగరావు, మురిపిల్లి రమణలతో పాటు నాయకులు ధర్మా, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, నేరాల నివారణపై అవగాహన కల్పించిన పద్మనాభం సిఐ

పద్మనాభం, జులై 24, ప్రభాత వార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి పద్మనాభం సీఐ ఎం.చంద్రమౌళి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు భద్రత, క్రమశిక్షణ, నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యతోపాటు, వారి ప్రవర్తన, స్నేహితుల పరిచయాలు, మొబైలు, సోషల్ మీడియా వినియోగంపై నిరంతరము పర్యవేక్షించాలని ఆయన తల్లిదండ్రులు సూచించారు. పిల్లల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల వ్యవస్థ నిషేధము, మాదకద్రవ్యాల దుష్ప్రచారం, రోడ్డు భద్రత నియమాలు, మహిళలు, చిన్నపిల్లల రక్షణ కొరకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన సేవలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# గడువు ముగిసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్....

## బీఎల్ఓల పనితీరు ప్రశంసనీయం: వెన్నా శ్రీరామమూర్తి



విశాఖపట్నం-ప్రభాతవార్త

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియ జూలై 24తో ముగిసిన సందర్భంగా, విధులు సమర్థవంతంగా నిర్వహించిన బీఎల్ఓలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఈ ప్రక్రియలో స్థానచలనం చెందిన ఓటర్లు, మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల పరిశీలన వంటి కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. చిరునామా మార్పు, కొత్త ఓటరు నమోదు, ఇతర సవరణల కోసం ఎన్నికల సంఘం మరోసారి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. తుది ఓటరు జాబితా అక్టోబర్ 3న ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రజలు తుది ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా లోపాలు లేదా సవరణలు అవసరమైతే ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద్, గంగాధర్, లక్ష్మణ్, ఏ.వి. రామకృష్ణ, నన్నపనేని శ్రీనివాసరావు, సిబ్బంది సూపర్ వైజర్ సాయిచంద్, బీఎల్ఓలు కొర్రపాటి విజయభాస్కరరావు, బొల్లారపు చంద్రశేషగిరి, గౌడు రవికిరణ్, టి. సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌వి పురం హైస్కూల్‌కు కంప్యూటర్, ప్రింటర్ ఇస్తామన్న మాజీ ఎంపీపీ గోపిబాబు

పద్మనాభం, జులై 24, ప్రభాతవార్త



మండలంలో రేవిడి వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన ఒక కంప్యూటర్, ఒక కలర్ ప్రింటర్ ఇస్తారని మాజీ ఎంపీపీ, అనంత పద్మనాభ స్వామి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు డి.గోపిబాబు అన్నారు. శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశంలో గోపిబాబు మాట్లాడుతూ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ త్వరలోనే ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల ఆటల పోటీల్లో గెలిచిన వారికి మండల ప్రత్యేక అధికారిని జ్ఞానవేని, ఎండిఓ చిన్నారావు, తహసిల్దార్ శైలజ బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. నాయకులు గంగరాజు, ఎం.అప్పారావు, కర్రి రమణ, పి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఎంజేపీ బాలుర పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ 4.0 మీటింగ్



నర్సీపట్నం, జులై 24, ప్రభాతవార్త

నర్సీపట్నంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ సతీమణి, మాజీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చిన్నతనం నుంచే మంచి అలవాట్లు నేర్పించడం ద్వారా వారిని ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు సావాసాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పద్మావతి చేతుల మీదుగా విద్యార్థులకు ట్రాక్ షూట్లు, షూలను అందజేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 13 వేల రూపాయల చొప్పున నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తోందని ఆమె తెలిపారు. గత ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉన్నా కేవలం ఒక్కరికే అరకొర సాయం అందించేవారని విమర్శించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొండలపై విత్తన బంతుల జల్లింపు

## అడవుల పునరుద్ధరణకు వినూత్న చర్య

ఆనందపురం, జులై 4, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కొండ ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా విత్తన బంతులను జల్లారు. ఆనందపురం మండలం శొంట్యాం బీట్ పరిధిలోని కంబాలకొండ వైల్డ్‌లైఫ్ ప్రాంతంలోని కంపార్ట్‌మెంట్ నంబర్లు 528, 529లో ఉన్న డిగ్రేడెడ్ ఫారెస్ట్ ల్యాండ్‌లో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ సంరక్షణాధికారి కె.వి. రాజు, డీఎఫ్‌వో రవీంద్ర దామా ఆదేశాల మేరకు అటవీ శాఖ అధికారులు డ్రోన్లను వినియోగించి విత్తన బంతులను కొండ ప్రాంతాల్లో విస్తృతంగా చల్లారు. సాధారణంగా కొండలు, ఎత్తైన ప్రాంతాలు, రాళ్లతో కూడిన అటవీ భూముల్లో ప్రతి ప్రాంతానికీ మానవులు చేరుకుని విత్తనాలు నాటడం కష్టసాధ్యంగా ఉంటుంది. ఇలాంటి ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా విత్తన బంతులను చల్లడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలను చేరవేయడం సాధ్యమవుతుందని వివరించారు. మట్టి, సేంద్రియ పదార్థాలు, విత్తనాలతో తయారు చేసే విత్తన బంతులు వర్షం పడిన తర్వాత సహజంగా మొలకెత్తేందుకు అనుకూలంగా ఉంటాయన్నారు. కొండ ప్రాంతాల్లో వృక్ష సంపదను పెంపొందించడం ద్వారా నేల కోతను అరికట్టడంతో పాటు భూగర్భ జలాల సంరక్షణ, వన్యప్రాణులకు ఆవాసాల అభివృద్ధి, జీవ వైవిధ్య పరిరక్షణ సాధ్యమవుతుందని అటవీ అధికారులు తెలిపారు. అంతరించిపోతున్న అటవీ ప్రాంతాలను పునరుద్ధరించి పచ్చదనాన్ని పెంచడం, వాతావరణ సమతుల్యతను కాపాడడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయిల అటవీ శాఖ అధికారులు, సరస్వతి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొని విత్తన బంతుల జల్లింపు కార్యక్రమాన్ని పరిశీలించారు.

# పశువుల అక్రమ రవాణాపై ఆరిలోవ పోలీసులు ఉక్కుపాదం



ఆరిలోవ, జులై 24, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆరిలోవ ముస్తఫాకాలనీ వద్ద వ్యాన్ లో అక్రమంగా పశువులను తరలిస్తుండగా ఆరిలోవ సీఐ ఎస్. శ్రీనివాస్ సిబ్బంది కలిసి వ్యాన్ లో ఉన్న 8 ఆవులు, ఒక గోవు ఉన్నట్లు గుర్తించారు. రాజాం సంత నుండి పశువులను తీసుకు వచ్చి ఆరిలోవలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా వీరు పోలీసులకు చిక్కారు. దీనికి బాధ్యులైన పిన్నింటి సోమినాయుడు, సువ్వారి తిరుమల రావు, అబ్దుల్ రహిమాన్ ను అదుపులో తీసుకొని వీరి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి వెహికల్ ను పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసును శాంతిభద్రతల ఎస్సై వై. కృష్ణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా అక్రమంగా పశువులు తరలించినా, వాటిని వధించడానికి ప్రయత్నం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## గాజువాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైభవంగా 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్'

గాజువాక,జులై 24,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గాజువాకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎమ్ అధ్యక్షతన "మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ (పి టి ఎం )" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ కాలంలోనే ఇది నాలుగో పేరెంట్–టీచర్ మీటింగ్ అని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. "తల్లికి వందనం" పథకం ద్వారా పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ప్రతి కుటుంబంలోని ప్రతీ విద్యార్థికి రూ 15,000 ఆర్థిక సాయాన్ని నేరుగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా సమీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, జనసేన నాయకులు, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, స్థానిక మాజీ కార్పొరేటర్ పల్లా చిరంజీవి శ్రీనివాసరావు, జిల్లా మీడియా ప్యానెలిస్ట్ గూటూరు శంకరరావు, నాయకులు నాగరాజు, ఈశ్వరరావు, కృష్ణా రెడ్డి, కేవి రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## పారిశ్రామిక వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా
# ఎంపీ చింతకాయల విజయ్ నియామకం

**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
పారిశ్రామిక వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సచివాలయం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యసభ నిబంధనావళిలోని రూల్ 269(1) ప్రకారం గౌరవ రాజ్యసభ ఛైర్మన్ ఈ నియామకాన్ని చేపట్టినట్లు సచివాలయం ప్రకటనలో తెలిపింది. 2026 జూలై 23వ తేదీ నుండి ఈ నియామకం అమలులోకి వచ్చినట్లు పేర్కొంది. దేశంలో పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలకమైన విధానపరమైన నిర్ణయాలు, సమీక్షలు నిర్వహించే ఈ కమిటీలో చింతకాయల విజయ్ సభ్యుడిగా వ్యవహరించనున్నారు. కమిటీ సభ్యుల జాబితాతో పాటు అవసరమైన సమాచారాన్ని రాజ్యసభ డైరెక్టర్ నియాంగ్ ఖాన్నేమ్ గుయ్తే ఎంపీకి పంపారు.

# నేడు జిల్లా ఇంచార్జి మంత్రి రాక

**విశాఖపట్నం. జూలై.24 ప్రభాత వార్త :**
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి 25 వ తేదీ ఉదయం వాయు మార్గం ద్వారా విశాఖపట్నం చేరుకుంటారు. 11 గంటల నుండి 12 గంటల వరకు గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల పై,12 గంటల నుండి 2 గంటల వరకు ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష చేస్తారు. సాయంత్రం విశాఖపట్నం నుండి వాయు మార్గంలో విజయవాడ వెళతారు.

## భోగాపురం విమానాశ్రయానికి
# 20 పిఎం ఈ-బస్సులు

**విశాఖ స్టీల్ సిటీ డిపోలో ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎంఎల్ఎ పల్లా శ్రీనివాసరావు**

**పిఎం ఈ - బస్సులో ప్రయాణించిన మంత్రి మండిపల్లి, ఎంఎల్ఎ పల్లా శ్రీనివాసరావు, ఆర్ టి సి ఈడి, ఆర్ఎం అధికారులు.**

**రాష్ట్రానికి రానున్న 1050 ఈ బస్సులు- విశాఖకు 100 బస్సులు కేటాయింపు**





**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి పర్యావరణహిత, అత్యాధునిక ప్రజా రవాణా సేవలను అందించే దిశగా పిఎం ఈ-బస్సులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విశాఖ స్టీల్ సిటీ డిపోలో ప్రారంభించారు. ప్రధానమంత్రి ఈ-బస్సు సేవా స్కీం ద్వారారాష్ట్రానికి రానున్న 1,050 ఈ బస్సులలో విశాఖకు కేటాయించిన 100 ఈ-బస్సుల్లో 20 బస్సులను భోగాపురం విమానాశ్రయానికి ప్రత్యేకంగా (తరువాయి 8వ పేజీలో)

# మోదీ నేతృత్వంలో దేశాభివృద్ధి

- కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు దేశాభివృద్ధికి అడ్డంకులుగా మారాయని బీజేపీ విమర్శ
- ఏపీ రాష్ట్ర బీజేపీ చీఫ్ పివియన్ మాధవ్



**విశాఖపట్నం జూలై 24, ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీయన్ మాధవ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. విద్యా రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి సమూల మార్పులు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనిచేస్తోందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 17 మెడికల్ కళాశాలలు, ఐఐటీ, (తరువాయి 8వ పేజీలో)

# పంచదార్లపై వైసీపీ రాజకీయాలు

- అక్రమ మైనింగ్‌పై వాస్తవాలు బయటపెట్టిన ప్రగడ
- వైసీపీ హయాంలోనే గ్రావెల్ దోపిడీ..
- 15 ఏళ్ల అక్రమ తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త:**
పంచదార్ల పుణ్యక్షేత్రాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వివాదంలోకి లాగుతూ వైఎస్సార్‌సీపీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని టీడీపీ యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆరోపించారు. పవిత్ర క్షేత్రం పేరుతో అసత్య ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం వైసీపీకి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచదార్ల పుణ్యక్షేత్రానికి ప్రస్తుతం తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి దాదాపు రెండున్నర కిలోమీటర్ల దూరం ఉందని తెలిపారు. అయినప్పటికీ భక్తుల మనోభావాలను రెచ్చగొట్టేం దుకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే దళితుల భూములను లీజుకు తీసుకుని ఇదే ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు ప్రారంభించారని (తరువాయి 8వ పేజీలో)

## సమాజాభివృద్ధిలో రోటరీ క్లబ్ పాత్ర
# స్ఫూర్తిదాయకం

**వివిధ వర్గాల ప్రజలకు సామాగ్రి, సహాయాన్ని అందించిన రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్**




**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
సమాజ అభివృద్ధిలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ పాత్ర అత్యంత స్ఫూర్తిదాయకమని డిస్ట్రిక్ట్ గవర్నర్ 3020 రొటేరియన్ గుత్తికొండ శ్రీరామ్ అన్నారు. నగరంలోని ఓ హోటల్లో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ నూతన కార్యవర్గ సమా వేశం (ఇన్‌స్టాలేషన్), సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ పి.శోభన్ ప్రకాష్, వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ రాహుల్ సర్వాగి, సెక్రటరీ సందీప్ చిత్ర, నూతన క్లబ్ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (తరువాయి 8వ పేజీలో)

## అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై
# ఉన్నత స్థాయి సమీక్ష

**ఎంపీ చింతకాయల విజయ్, మంత్రులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం**



**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
ఆగస్టు 1వ తేదీన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, హోం శాఖ మంత్రి శ్రీమతి వంగళపూడి అనిత, చీపురుపల్లి శాసనసభ్యులులు కిమిడి కళా వెంకట్ రావు, టీడీపీ రాష్ట్రా అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లతో కలిసి రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు, మౌలిక వసతులు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు మరియు భద్రతా చర్యలపై అధికారులతో ఆయన సమగ్రంగా చర్చించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో
# మరో విషాదం

**కోక్ ఓవెన్ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి**



**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
విశాఖ స్టీల్ ప్లాంట్‌లో శుక్రవారం మరోసారి విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్లాంట్‌లోని కోక్ ఓవెన్-1 విభాగంలో జరిగిన ప్రమాదంలో అనంత్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు మృతిచెం దాడు. విధుల్లో ఉండగా ఆయనపై ఐరన్ ముక్క పడటంతో తీవ్ర గాయాలపాలై, చికిత్సకు ముందే ప్రాణాలు కోల్పోయినట్లు (తరువాయి 8వ పేజీలో)

## ఏఎంసీ పీజీ హాస్టల్‌లో
# విషాదం

**ఉరివేసుకుని పీజీ వైద్య విద్యార్థి ఆత్మహత్య**



**విశాఖపట్నం, జూలై 24 ప్రభాత వార్త :**
ఆంధ్రా మెడికల్ కాలేజీ (ఏఎంసీ) పీజీ హాస్టల్‌లో శుక్రవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఫస్ట్ ఇయర్ ఫోరెన్సిక్ మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి కాశీమళ్ల ఠాకూర్ నాధ్ (30) శుక్రవారం హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. విజయవాడకు చెందిన హైకోర్టు (తరువాయి 8వ పేజీలో)

**మాకవరపాలెం జూనియర్ కళాశాలలో 'మెగా పేరెంట్స్ 4.0'**

## 'కళాభారతి' వేదికను ప్రారంభించిన
# స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**నర్సీపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కళాభారతి' వేదికను స్పీకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కళాశాల అభివృద్ధికి విరాళాలు ఇచ్చిన దాతలను శాలువాలతో స్పీకర్ గారు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గతంలో జూనియర్ కళాశాల ప్రాంగణం అత్యంత దయనీయ స్థితిలో ఉండేదని, దానిని చూసి చలించి దాతల సహాయంతో సుమారు ఎనిమిది లక్షల రూపాయల విరాళాలు సేకరించి కళాశాల రూపురేఖల ను పూర్తిగా మార్చామని తెలిపారు. ఈ నిధులతో కళాభారతి స్టేజీ నిర్మాణం, పెయింటింగ్స్, కాంపౌండ్ వాల్, మెయిన్ గేట్, నేమ్ బోర్డు ఏర్పాటు (తరువాయి 8వ పేజీలో)

**తురకబడి జడ్పీ పాఠశాలలో 'మెగా పేరెంట్స్ 4.0'**

# విద్యకే నా తొలి ప్రాధాన్యం

**శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమం ఘనం: ముఖ్యఅతిథిగా పాల్గొన్న అయ్యన్నపాత్రుడు**





**నర్సీపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తురకబడి)లో 'మెగా పేరెంట్స్ 4.0' కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన గిరిజన సాంప్రదాయ 'థింసా' నృత్యాలు సభకు విచ్చేసిన వారందరినీ ఎంతగానో అలరించాయి. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఐడెంటిటీ కార్డులను, హిందీ పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ (తరువాయి 8వ పేజీలో)

## కోటవురట్లలో హోం మంత్రి
# అనిత పర్యటన

- కేజీబీవీ, ట్రెజరీ నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి అనిత
- రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు
- మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు
- ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాము
- పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలి..హోం మంత్రి అనిత



**కోటవురట్ల, జులై 24, ప్రభాతవార్త :**
రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాయకరావు పేట నియోజకవర్గం, కోటవురట్ల మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కోటవురట్ల మండల కేంద్రంలో సమగ్ర శిక్షా నిధులతో రూ.168.03 లక్షల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఫైనాన్స్ (ఎఫ్ ఎం యు-జిఎడి2) నిధులతో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన ట్రెజరీ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం (తరువాయి 8వ పేజీలో)

## ఓవర్‌లోడింగ్, ఫేక్ బిల్లుల సమస్యలపై
# మంత్రికి వినతి

**సానుకూలంగా స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త:**
విశాఖపట్నంలోని హోటల్ దాస్పల్లాలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని క్వారీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి. రమణ, కార్యదర్శి బి.సురేష్‌తో పాటు సభ్యులు మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలోని ఇసుక రీచ్‌లలో అధిక లోడింగ్, తప్పుడు బిల్లుల జారీ కారణంగా లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఓవర్‌లోడింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, (తరువాయి 8వ పేజీలో)

## విశాఖ విద్యార్థులు ప్రపంచస్థాయిలో
# ప్రత్యేక గుర్తింపు పొందాలి

- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- అడవివరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి.. వారితో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త :**
విశాఖపట్నం పేరు ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తోందని, ఇక్కడి విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మూలవిరాట్‌లుగా ఎదగాలని ఆకాంక్షించారు. అందరి సహకారంతో విశాఖ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ 4.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల స్టాళ్లను సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రూపొం దించిన డ్రోన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అసలైన డ్రోన్‌ను పాఠశాల కు తీసుకు వచ్చి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించాలని అధికారులను ఆదేశించారు. అత్యుత్తమ ప్రతిభ కన బరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమైన కలెక్టర్ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి బోధనా పద్ధతులు, అభ్యసన సాధనాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల (తరువాయి 8వ పేజీలో)

## ధర్మశ్రీ అధర్మశ్రీగా వ్యవహరించొద్దు..
## దేవాలయాలతో
# రాజకీయం చేయవద్దు

**ఆట మొదలు నువ్వు పెట్టావు ముగింపు నేనిస్తా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**




**ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త:**
దేవాలయాల పేరుతో రాజకీయం చేస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశానికి హాజరై అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పంచదారల శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయాన్ని రాజకీయాల్లోకి లాగవద్దని వైసీపీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కరణం ధర్మశ్రీకి హితవు పలికారు. గత కొన్ని రోజులుగా కరణం ధర్మశ్రీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అసలు విషయం (తరువాయి 8వ పేజీలో)

## భోగాపురం విమానాశ్రయానికి 20 పిఎం ఈ-బస్సులు

(7వ పేజీ తరువాయి)

నడపనున్నారు. గాజువాక-ఎన్ఎడీ-ఆనందపురం, అలాగే గాజువాక-రైల్వే స్టేషన్- ఆర్టీసీ కాంప్లెక్స్-సిరిపురం మార్గాల్లో ఈ బస్సులు సేవలందించనున్నాయి. 12 మీటర్ల పొడవు, ఎయిర్ సస్పెన్షన్, ఆటోమేటిక్ డోర్లు, 35 సీట్ల సామర్థ్యం, దివ్యాంగుల కోసం వీల్‌చైర్ లిఫ్ట్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో రూపొందిన ఈ బస్సులు విశాఖ నగరం-భోగాపురం విమానాశ్రయం మధ్య వేగవంతమైన, సురక్షితమైన, కాలుష్యరహిత రవాణాను అందిస్తూ రాష్ట్రంలో గ్రీన్ మొబిలిటీకి మరో కీలక మైలురాయిగా నిలవనున్నాయి.

## పంచదార్లపై వైసీపీ రాజకీయాలు

(7వ పేజీ తరువాయి)

ప్రగడ నాగేశ్వరరావు ఆరోపించారు. గత 15 సంవత్సరాలుగా జరిగిన అక్రమ మైనింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న తవ్వకాలలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన అధికారులు సంబంధిత వారికి రూ.3 కోట్ల జరిమానా విధించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ ప్రాంతాన్ని లి'నో మైనింగ్ జోన్'లిగా ప్రకటించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం, ప్రతి అంశాన్ని రాజకీయ రంగు పులమడం వైసీపీ వైఖరిగా మారిందని ప్రగడ నాగేశ్వరరావు విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనించి తప్పుడు ప్రచారాలను విశ్వసించవద్దని ఆయన కోరారు.

## సమాజాభివృద్ధిలో రోటరీ క్లబ్ పాత్ర స్ఫూర్తిదాయకం

(7వ పేజీ తరువాయి)

మహి ళలు, విద్యార్థులు, అనారోగ్య బాధితులు, స్వయం ఉపాధి, వికలాంగులు, వృద్ధులు, జంతు పరిరక్షణ తదితర రంగాల వారికి రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ చేయూతనందించడం గొప్ప విషయమనివిషయం తెలిపారు. రాబోయే రోజుల్లో మరింతగా సేవలందించి సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. తదుపరి ఆయా రంగాలకు చెందిన ప్రజలకు సంబంధించిన సామాగ్రి, సహాయాన్ని అతిథుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ పైడా కృష్ణ ప్రసాద్, సభ్యులు కంకటాల మల్లిక్, గ్రంధి భారత మల్లిక , సభ్యులు, వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో మరో విషాదం

(7వ పేజీ తరువాయి)



సమాచారం. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్టీల్ ప్లాంట్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. భద్రతా నిబంధనల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా? ప్రమాదం ఎలా జరిగింది? అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనతో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికుల భద్రత మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ప్లాంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందిన ఘటన మరువకముందే మరో ప్రమాదం చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. వరుస ప్రమాదాల నేపథ్యంలో ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాల అమలుపై కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులకు తగిన భద్రతా పరికరాలు, శిక్షణ, పర్యవేక్షణ కల్పించాలని, ప్రమాదాలకు కారణమవుతున్న లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నాయి. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

## ఉరి వేసుకొని ఎంసీ పీజీ వైద్య విద్యార్థి ఆత్మ హత్య

(7వ పేజీ తరువాయి)

న్యాయవాది కుమారుడైన ఠాకూర్ నాథ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏఎంసీలో ఫస్ట్ ఇయర్ పీజీలో చేరారు. ఆయన గతంలో ఎంబీబీఎస్ చదువుతున్నప్పటి నుంచే మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స, కౌన్సెలింగ్ తీసుకుంటున్నట్లు పోలీసులు, కళాశాల వర్గాలు తెలిపాయి.

శుక్రవారం విధులకు హాజరు కాకపోవడంతో రూమ్‌మేట్‌ను హాస్టల్‌కు పంపగా, గది తలుపులు లోపల నుంచి గడియపెట్టి ఉండటంతో వాటిని బద్దలు కొట్టి లోనికి వెళ్లారు. అప్పటికే బెడ్‌షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆయన వేలాడుతూ కనిపించినట్లు సమాచారం. వెంటనే కిందకు దించి పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మెడికల్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు వన్‌టౌన్ సీఐ వరప్రసాద్ తెలిపారు.

## విద్యకే నా తొలి ప్రాధాన్యం

(తరువాయి 8వ పేజీలో)

వహించాలని పిలుపునిచ్చారు. తాను ఎల్లప్పుడూ విద్యకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. తమ విద్యాభ్యాస సమయంలో స్థానికంగా డిగ్రీ కళాశాల లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఆ పరిస్థితి భావి తరాలకు రాకూడదనే ఉద్దేశంతోనే నర్సీపట్నంలో డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ మరియు ఇంజనీరింగ్ కళాశాలలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు గుర్తుచేశారు. నేటి తరం పిల్లల్లో ఒకసారి చెబితే గ్రహించే అద్భుతమైన సామర్థ్యం ఉందని, ఉపాధ్యాయులు దానిని గుర్తించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే, నర్సీపట్నం నియోజకవర్గం నుండి ఈ ఏడాది 45 మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ ప్రవేశాలు సాధించడం ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొత్తవీధి రామాలయం వరకు రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.1.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, 'తల్లికి వందనం' పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ఇందులో భాగంగా రూ.13,000 నేరుగా తల్లి బ్యాంకు ఖాతాలో, మిగిలిన రూ.2,000 పాఠశాల లేదా కళాశాల నిర్వహణ నిధికి జమ అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సూర్యచంద్ర, వార్డు ఇన్ ఛార్జ్ నీటికొండ గోవిందు, మార్కెట్ రాజా, స్థానిక వార్డు నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ విద్యార్థులు ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాలి

(7వ పేజీ తరువాయి)

88 శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. గత ఏడాది 453గా ఉన్న విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది 490కి పెరగడం శుభ పరిణామమన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రధాన సంస్కరణల్లో మెగా పీటీఎం 4.0 ఒక భాగమన్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏమాత్రం తీసిపోరనే నమ్మకాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలనిపిలుపునిచ్చారు. తల్లికి వందనం పథకం కింద ఒక్కో విద్యార్థికి రూ.15 వేల చొప్పున అందించడం, విద్యారంగానికి ప్రభుత్వం సుమారు రూ.10 వేల కోట్లను కేటాయించడం ద్వారా విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చన్నారు. లీప్ యాప్ ద్వారా విద్యార్థుల చదువు, ఫలితాలు, అభ్యసన పురోగతిని తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రైవేట్ పాఠశాలలు, సంస్థలతో ఒప్పందాలు చేసుకుని విదేశీ భాషలను బోధించేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్ష ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విద్యార్థిని వర్షిణి అభ్యర్థన మేరకు కొరియన్ తదితర విదేశీ భాషలను నేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా రాణించాలంటే తల్లిదండ్రులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు. పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ కోరిన మేరకు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. ఇటీవల పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ స్టడీ మెటీరియల్, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్, ఎంఈవో రవీంద్రబాబు, ప్రధానోపాధ్యాయుడు పైడిరాజు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదీ నేతృత్వంలో దేశాభివృద్ధి

(7వ పేజీ తరువాయి)

ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, పెట్రోలియం యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్ సీట్ల సంఖ్య పెరగడంతో మరింత మంది విద్యార్థులకు అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో తలెత్తిన సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు ఉపయోగించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. నీట్ పరీక్షకు సంబంధించిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతిపక్షాలు ఆందోళనలు కొనసాగించడం విచారకరమన్నారు. నీట్ పేరుతో యువతను రెచ్చగొట్టి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఢిల్లీలో ఆందోళనలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. నీట్ అంశాన్ని సాకుగా చూపి ప్రధానమంత్రి, సుప్రీంకోర్టుపై వ్యాఖ్యలు చేయడం, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా నిరసనలు చేపట్టడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ధైర్యం ఉంటే కాంగ్రెస్ పాలనలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆయన సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా నిలిచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంను ఆగస్టు 1న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 13 వేల మంది కళాకారులతో థింసా నృత్యం, బొబ్బిలి వీణా నాదంతో స్వాగత కార్యక్రమా లు నిర్వహించడంతో పాటు, సుమారు మూడు లక్షల మంది పాల్గొనే బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు పేరుతో విమానాశ్ర యం నుంచి పూర్తి స్థాయి విమాన సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏడు రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పంచదర్ల క్షేత్రానికి విశిష్టమైన చారిత్రక ప్రాధాన్యం ఉందని, అక్కడ గిరి ప్రదక్షిణ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కార్ మోదీ నాయకత్వంలో కట్టుబడి పనిచేస్తోం దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరుశమరాజు, రాష్ట్ర కార్యదర్శులు కే. సురేంద్రమోహన్, యు. సుజాతరాజ్, సుహాసిని ఆనంద్, పొలిమేరు శ్రీనివాస్, ప్రకాశ్ రెడ్డి, వెన్నా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'కళాభారతి' వేదికను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

(7వ పేజీ తరువాయి)

చేయడమే కాకుండా వాటర్ ప్లాంట్ రిపేర్లు చేయించి, పాత భవనాన్ని కూల్చివేసి ప్రాంగణాన్ని శుభ్రపరిచామన్నారు. అలాగే మరో రూ.2.90 లక్షల వ్యయంతో వాలీబాల్ కోర్టును కూడా అందుబాటు లోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం లో తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాల ని, అలాగే గ్రామ పెద్దలు కూడా స్థానిక కళాశాల బాగోగులను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15,000 చొప్పున ప్రభుత్వం మం జూరు చేస్తోందని, ఇందులో భాగంగా విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాకు రూ.13,000, పాఠశాల/కళాశాల నిర్వహణ నిధికి రూ.2,000 జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది రాష్ట్రంలో మొత్తం 67 లక్షల 47 వేల మంది విద్యార్థులకు రూ.10,120 కోట్లు, అనకాపల్లి జిల్లాలో 2,13,573 మంది విద్యార్థులకు రూ.277.64 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 31,856 మంది విద్యార్థులకు రూ.41.41 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 17,000 మందికి పైగా అంగీకార పత్రాలు ఇచ్చి తల్లికి వందనం నిధులను జారీ చేసినట్లు చెప్పారు. ?రానున్న రోజుల్లో మాకవరపాలెం ప్రాంతంలో అనేక భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, ఇక్కడి విద్యార్థులు బాగా చదువుకుంటే ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మంచి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నర్సీపట్నం నియోజకవర్గంలోని 4 మండలాల్లో ప్రతి ఇంటికీ మంచినీరు అందించేందుకు 'జల్ జీవన్ మిషన్' పథకం కింద రూ.500 కోట్లతో ప్రతిపాదించిన భారీ ప్రాజెక్టుకు అనుమతులు లభించాయని ఈ సందర్భంగా స్పీకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోటవురట్లలో హోంమంత్రి అనిత పర్యటన

(7వ పేజీ తరువాయి)

కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో హోంమంత్రి పాల్గొన్నారు. మంత్రి రాక సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. సమావేశం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి అనిత వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద బస్సు స్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు అడ్డురోడ్డు నుంచి నర్సీపట్నం వరకు రెండు బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటానని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మమేకం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్--టీచర్స్ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, రాష్ట్ర భవిష్యత్తు కోసం బలమైన పునాదులు వేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర పురోగతి ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచే ప్రారంభమవుతుందని పేర్కొన్న మంత్రి, పాఠశాలలు, కళాశాలల ఆవరణలో ఇతర కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గుడిని ఎలా పవిత్రంగా భావిస్తామో, బడిని కూడా అదే విధంగా గౌరవించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ఫోటోలను పత్రికల్లో ప్రచురిస్తున్నామని చెప్పారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలని, పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా కుటుం బాలకు అండగా నిలుస్తున్నామ ని, ఎన్డీఏ ప్రభుత్వం 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. విద్యార్థులు బాధ్యతగా చదువుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. గంజాయి నిర్మూలనపై ఎన్డీఏ ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పిల్లలకు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా తల్లిదండ్రులు వారిని తీర్చిదిద్దాలని సూచించిన మంత్రి, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.

# దేవాలయాలతో రాజకీయం చేయవద్దు

(7వ పేజీ తరువాయి)

తెలియకుండా మాట్లాడటం ఏమిటంటే ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రశ్నించారు. పంచదారల కొండపై గ్రావెల్ తవ్వకానికి తాను పూర్తిగా వ్యతిరేకమని తానే 2025 డిసెంబర్లో మీటింగ్లో గ్రావెల్ తప్పకుండా నిరోధించాలంటూ తీర్మానం చేశామని ఆ విషయం తెలియకుండా ఏదో హడావిడి చేసేసి 14 వ తారీకు ధర్నా చేసి 15వ తారీకు నుంచి గ్రావెల్ తవ్వకాలు ఆపేస్తున్నామంటూ తెలపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. దేవాలయం అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తే చూస్తూ ఊరుకోనని ఎలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు. కరణం ధర్మశ్రీ ఎక్కడినుండో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేయడమేటని తాను ఎలమంచిలి నియోజక వర్గానికి చెందిన వాడిని తన ముత్తాతల నుండి ఇక్కడే ఉన్నామని ఇక్కడే పోటీ చేస్తానని గెలుపైన ఓటమైన ఎక్కడైనా అని అన్నారు. ధైర్యం ఉంటే మీడియాతో మాట్లాడుతూ ఏదో తెలుస్తానని అంటున్నావు కదా నేను రెడీగా ఉన్నాను ఎక్కడ మాట్లాడుకున్నామో చెప్పు నేను అక్కడే మాట్లాడుకుందాము నా దగ్గర నువ్వు మీ బినామీలతో నువ్వు ఎంత సంపాదించావు నా దగ్గర పూర్తిగా ఆధారాలు ఉన్నాయని నేను చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లామని పంచదార్ల కొండపై కమిటీని కూడా వేశారని ఆ కమిటీ తన కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభిస్తుందని ఎవరు ఏం చేశారు అన్నది మొత్తం బయటికి వస్తుందని అన్నారు. వైసిపి నాయకులు గత కొద్దిరోజులుగా పంచదారల కొండపై గ్రావెల్ అక్రమంగా తగ్గుతున్నారంటూ గగ్గోలు పెడుతున్నారని గత పది సంవత్సరాలుగా మీ మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజే అక్రమంగా గ్రావెల్ తవ్వకున్నారని అది మీకు గుర్తు లేదా అని అన్నారు. పంచదారల కొండపై గ్రావెల్ తవ్వకం పూర్తిగా నిషేధించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కొండకర్ల ఆవను ఎవరు ఆక్రమించారని మరి కొండ కర్ల ఆవ గురించి ఎందుకు మాట్లాడటం లేదని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. స్వయంగా మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజే కొండకర్ల ఆవను ఆక్రమించారని త్వరలోనే దానిపై చర్యలు తీసుకుంటారని కూడా అన్నారు. వైసిపి పార్టీకి చెందిన నాయకులు ఈ మధ్యకాలంలో దేవాలయాలను రాజకీ యాల్లోకి తీసుకువచ్చి ప్రజల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రవర్తిస్తున్నారని అలాంటి వారి ఆటలు ఎలమంచిలి నియోజకవర్గంలో జరగమని ఇక్కడ ఉన్నది సుందరపు విజయ్ కుమార్ అని అన్నారు. ఏదేమైనా ఆట మొదలెట్టిందే కరణం ధర్మశ్రీ అని తాను ముగింపు పలుకుతానని అన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో రానేదో అక్రమంగా సంపాదిం చానని గగోలు పెడుతున్న కరణం ధర్మశ్రీ గత పది సంవత్సరాలుగా ఎంత సంపాదిం చారు ఎవరి పేరు మీద బినామీగా ఆస్తులు పెట్టారు అన్నది తన దగ్గర పూర్తిగా ఆధారా లు ఉన్నాయని మీరు సిద్ధంగా ఉంటే నేను సిద్ధంగా ఉన్నానని ఎక్కడైనా చర్చకు నేను సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమం లో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊట కూటి రమేష్ నాయుడు కొటారు శ్రీనివాస రావు, లాలం సోమినాయుడు, కర్రీ ఝూన్సీ పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, జూలై 24 ప్రభాత వార్త :




గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్యామ్, రూరల్ తహశీల్దార్ పాల్ కిరణ్, డీటీలు మూర్తి, రాజేశ్, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అయ్యంకి వెంకట రమణయ్య సేవలు ప్రశంసనీయం

### శాఖ గ్రంథాలయంలో 137వ జయంతి వేడుకలు

గాజువాక,జూలై 24,ప్రభాతవార్త :



పద్మశ్రీ అవార్డు గ్రహీత, గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 137వ జయంతి వేడుకలను గాజువాక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ మేనేజర్ కె. జగదీశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి బి. సూర్యకళ మాట్లాడుతూ.. దేశంలో గ్రంథాలయాల స్థాపన, వ్యాప్తికి అయ్యంకి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు చదువరులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## కోక్ ఓవెన్ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఐటీయూ నాయకులు

### భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని డిమాండ్

గాజువాక,జూలై 24,ప్రభాతవార్త :



విశాఖ ఉక్కు కర్మాగారంలోని కోక్ ఓవెన్ విభాగంలో ప్రమాదం చోటుచేసుకున్న స్థలాన్ని సీఐటీయూ ప్రతినిధి బృందం పరిశీలించింది. స్టీల్ సీఐటీయూ అధ్యక్షుడు జె.అయోధ్య రామ్, ప్రధాన కార్యదర్శి యు.రామస్వామితో పాటు కోక్ ఓవెన్ విభాగానికి చెందిన సీఐటీయూ నాయకులు శనివారం ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ జరిగిన ప్రమాద తీరును, దానికి దారితీసిన పరిస్థితులను స్థానిక కార్మికులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్లాంట్‌లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు కార్మికులను భయాందోళనకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం తక్షణమే కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని, నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోక్ ఓవెన్ సీఐటీయూ ప్రతినిధులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడింగ్, ఫేక్ బిల్లుల సమస్యలపై మంత్రికి వినతి

(7వ పేజీ తరువాయి)

అలాంటి ప్రమాదాల్లో డ్రైవర్లు, క్లీనర్లు లేదా ఇతరులు ప్రాణాలు కోల్పోయినా, వాహనాలు దెబ్బతిన్నా బీమా వర్తించదనే విషయం చాలామందికి తెలియక నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఇసుక లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల అమలుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్వారీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి. రమణ, కార్యదర్శి బి. సురేష్‌తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, నేరాల నివారణపై అవగాహన కల్పించిన పద్మనాభం సి ఐ.


పద్మనాభం, జూలై 24, ప్రభాత వార్త:



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి పద్మనాభం సీఐ ఎం చంద్రమౌళి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు భద్రత, క్రమశిక్షణ, నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యతోపాటు, వారి ప్రవర్తన, స్నేహితుల పరిచయాలు, మొబైలు, సోషల్ మీడియా వినియోగంపై నిరంతరము పర్యవేక్షించాలని ఆయన తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి "భద్రాచలం పాదయాత్ర" 350 కి.మీ. పూర్తి

గాజువాక,జూలై 24,ప్రభాతవార్త :



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామం నుంచి స్థానిక మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన 'భద్రాచలం పాదయాత్ర' ఉత్సాహంగా కొనసాగుతోంది. జూలై 12న తుంగ్లాంలో మొదలైన ఈ యాత్ర శుక్రవారం ఉదయానికి కొవ్వూరు, అశ్వారావుపేట మీదుగా సుమారు 350 కిలోమీటర్ల మైలురా యిని విజయవంతంగా చేరుకుంది. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ.. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సీతారామచంద్రస్వామివారి దివ్య దర్శనం కోసం చేపట్టిన ఈ యాత్ర మార్గమధ్యంలో పలు గ్రామాల ప్రజల ఆదరణతో సాగుతోందన్నారు. భక్తులు రామనామ స్మరణ చేసుకుంటూ అడుగులు వేస్తున్నారని తెలిపారు. త్వరలోనే భద్రాచలం చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థుల ఉద్యమంపై మౌనం వీడాలి : వెచలపు దొరబాబు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు తమ హక్కులు, ఉద్యోగాలు, న్యాయం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ప్రజా ప్రముఖులు మౌనం వీడాలని లంకవానిపాలెం మాజీ సర్పంచ్ వెచలపు దొరబాబు కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై ప్రతి రాజకీయ పార్టీ తమ వైఖరిని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజల తరఫున మాట్లాడాలని, మౌనం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. అలాగే హీరోలు, హీరోయిన్లు, నటులు, క్రీడాకారులు తదితర ప్రజా ప్రముఖులు కూడా విద్యార్థుల సమస్యలపై స్పందించాలని కోరారు. కోట్లాది మంది యువత ఆదరణతో ఎదిగిన ప్రముఖులు, అదే యువత తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నప్పుడు మౌనంగా ఉండడం సమాజం ప్రశ్నించే అంశమని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం చర్చించి తగిన పరిష్కారం చూపాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రముఖులు తమ వైఖరిని బహిరంగంగా వెల్లడించాలని దొరబాబు విజ్ఞప్తి చేశారు. "విద్యార్థి స్వరం దేశ స్వరం... ఆ స్వరాన్ని వినడం బాధ్యత, విస్మరించడం చరిత్ర క్షమించని తప్పు" అని ఆయన పేర్కొన్నారు.

## నవజాత శిశువులకు 100 బేబీ కిట్ల పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం

విశాఖపట్నం, జూలై 24ప్రభాత వార్త :




రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకారోత్సవాన్ని పురస్కరించుకుని, కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో జన్మించిన నవజాత శిశువులకు 100 బేబీ కిట్లను శుక్రవారం పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు రోటేరియన్ ఎన్. వంశీ మోహన్, కార్యదర్శి రోటేరియన్ రోటరీ క్లబ్ సర్వీసెస్ డైరెక్టర్ అనిల్ కుమార్, ఎస్.ఎస్. నాగరాజు, రోటేరియన్ పీపీ జగన్ మోహన్, రోటేరియన్ సత్యనారాయణ, రోటేరియన్ అనిల్ పాల్గొని శిశువుల తల్లిదండ్రులకు బేబీ కిట్లను అందజేశారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి అనుమతితో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్ర మెడికల్ కళాశాల పీడియాట్రిక్స్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి డాక్టర్ రత్నకుమారి రోటరీ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో భాగంగా కేజీహెచ్ శిశు వైద్య విభాగానికి భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్స్ విభాగం అధ్యాపకులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చదివిన విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలి

### ఇన్ఛార్జ్ సీతంరాజు సుధాకర్

విశాఖపట్నం, జులై 24, ప్రభాతవార్త



యువ నేత, రాష్ట్ర విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలు నెలకొల్పామని విశాఖ టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు, విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి అన్నారు.శుక్రవారం విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవీఎంసీ 33వ వార్డు పరిధిలోని అల్లిపురం మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న సుమారు 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా స్టీల్ కంచాలు, గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ సీతశీరాజు సుధాకర్ లి మాట్లాడుతూ, సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ చక్రవర్తి దంపతులను అభినందించారు. విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు తరచూ సహకారం అందిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం, జూలై 24 ప్రభాత వార్త :



పౌర సరఫరాల శాఖ కమిషనర్ కె కన్నబాబువిశాఖపట్నం సర్కిల్ పరిధిలోని ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 211ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంపిణీ చేయబడుతున్న పిడిఎస్ బియ్యము,నిత్యావసర వస్తువుల (ఈసీఎస్) నాణ్యతను పరిశీలించి, వాటి పంపిణీ ప్రక్రియను స్వయంగా వీక్షించారు. అలాగే ఐవిఆర్ఎస్ ద్వారా రేషన్ కార్డుదారులతో మాట్లాడి, నిత్యావసర వస్తువుల నాణ్యత, పంపిణీ విధానం మరియు ఫెయిర్ ప్రైస్ షాప్ అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు

vsp9:vsp9.qxd 24-07-2026 23:24 Page 1






## పీజీఆర్ఎస్‌లో వినతులు స్వీకరించిన కలెక్టర్

### ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



పాడేరు,జూలై 24, ప్రభాతవార్త:

పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ టి. నిశాంతి అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భుజంగరావు, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.ఈ పీజీఆర్ఎస్ లో సందర్భంగా మొత్తం 79 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి, ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ప్రతి వినతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఫలితాలను ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన, సమర్థవంతమైన సేవలను అందించాలని సూచించారు.

## ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌ను వినియోగించుకోండి

### అల్లూరి జిల్లా రవాణాశాఖ అధికారి కె.వి.ప్రకాశరావు



పాడేరు,జూలై24,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో రవాణా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" మొబైల్ యాప్, వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి కె.వి.ప్రకాశరావు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ మారిటైమ్ బోర్డు, యుఎల్ఐపి సంయుక్తంగా ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తెచ్చాయి. ఇది జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానమై ఉండటంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రవాణా సేవలు పొందే అవకాశం కలుగుతుందన్నారు.జిల్లాలోని రవాణాదారులు, డ్రైవర్లు అందరూ - వెబ్‌సైట్‌లో వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిటీఓ కోరారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా మొబైల్ ద్వారానే అన్ని సేవలు పొందవచ్చని డిటీఓ ప్రకాశరావు సూచించారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



పాడేరు,జూలై24,ప్రభాతవార్త;

నీట్ పరీక్ష పత్రం లీక్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలనీ, ఎన్ టి ఎ ను రద్దు చేయాలనీ, బి జె పి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని విద్యార్థి సంఘాల అఖిల పక్ష రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అల్లూరి జిల్లా చింతపల్లి లో ఏ ఐ ఎస్ ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. కొన్ని విద్య సంస్థలలో విద్యార్థుల ద్వారా స్వచ్ఛంధంగా బంద్ పాటించారు.అయితే బంద్ చేయిస్తున్నా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి. జీవన్ కృష్ణ, ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి పడల్, విద్యార్థి నాయకులకు స్టేషన్ హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ న్యాయం కోసం, హక్కుల కోసం పోరాడుతున్నా విద్యార్థి నాయకులను అణచివేయాలనే కుటిల ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలన్నారు. అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరని, ఇటువంటి ఘటనలతో ఉద్యమాలు మరింతగా పెరుగుతుందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం బీజేపీ కేంద్ర ప్రభుత్వం చేతకానితనమని విమర్శించారు. తక్షణమే కేంద్ర విద్య శాఖ మంత్రి రాజీనామా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల పై పోలీస్ వేషం వేయించి రౌడీలతో దాడి చేయించడాన్ని ఖండిస్తున్నామన్నారు. తక్షణమే మోడీ క్షమాపణ చెప్పాలన్నారు. నీటా ను రద్దు చేసి పాత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు ఉధృతంగా ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, కృష్ణ చైతన్య, చిరంజీవి, దామోదర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## బాలు నాయక్ పై ఆరోపణలన్నీ అబద్ధం నిరాధారం

### ఏపీ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్



పాడేరు,జూలై24,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో ఈఎన్సీగా పనిచేస్తున్న బాలు నాయక్ పై వచ్చిన ఆరోపణలన్నీ అబద్ధం నిరాధారమైనవని ఏపీ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోపణలు , నీతి నిజాయితీ తో పని చేయు విధానం అందరికీ తెలుసు సుపరిచితమే, కొంతమంది వారి స్వార్థ ప్రయోజనాల కోసం, కొందరి పెత్తందారి కోసం ఈ.యన్.సి బాలు నాయక్ పై తప్పుడు ఆరోపణలు చేయుచున్నారు కావాలని అర్ధరహిత మైన ఆరోపణ చేయటం ఇది కరెక్ట్ కాదు, కొంతమంది వాళ్ళ పెద్దలు సాగించుకు కొనేందుకు ఈ.యన్.సి పై ఆరోపణలు చేస్తున్నారు కానీ ఈ ఎన్ సి నీతి, నిజాయితీగా పనిచేస్తున్నారు, ఈ.యన్.సి రూల్స్ పాటించటం, ప్రభుత్వం చెప్పే విధి విధానాలను అనుసరిస్తూ వారు పరిపాలన చేస్తూ ప్రజాభివృద్ధి లో ఎంతగానో ఉపయోగపడుతున్నారు. తన స్వార్థం కోసం ఎప్పుడూ పని చేయలేదు. ఎక్కడా, ఏ విధమైన అవినీతి చేయలేదు, కానీ పరిపాలన విధానంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ గా విధి నిర్వహణలో కొంతమందికి కఠినంగా రూల్స్ పాటించడం జరుగుతుంది, పై అధికారులు, ప్రభుత్వము ఇచ్చే ఆదేశాలను పాటించడం ఆయన తీరు, పనులకు సంబంధించి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్లో ఉన్న గ్రాంట్స్ కి ఒక క్రమపద్ధతిలో బిల్లులు ఇవ్వడం చేస్తున్నారు, అదే వేరే ఎవరైనా సరే ఈయన్సీ గా ఉంటే అవినీతికి పాల్పడేవారు.ఇష్టం వచ్చినట్టుగా బిల్లులు ఇచ్చేవారు కానీ బాలునాయక్ , కాంట్రాక్టర్ పని చేసి, బిల్లు ఎంటర్ అయితే అప్పుడు ఆ బిల్ ఫస్ట్ ఇన్ ఫస్ట్ గా ఇస్తూ ఉన్నారు ఇబ్బంది లేకుండా బిల్ పేమెంట్ చేస్తూ ఉన్నారు.బాలునాయక్ అవినీతిపరుడు అనటం చాలా తప్పిదం, దుర్మార్గపు పని ఈ ఆరోపణలను, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం న్యాయం ఎప్పుడూ గెలుస్తుందని, అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీపీఆర్ఈఏ ముక్త కంఠంతో ఖండిస్తున్నామని అల్లూరి జిల్లా ఏపీ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ (ఏపీపీఆర్ఈఏ) (ప్రెసిడెంట్( డి ఈ ఈ)ఎల్.సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి (ఈఈ)కె.జ్యోతిబాబు,డి.గణేష్,కోశాధికారి(ఎ ఈ ఈ) ఎస్.మాణిక్యం,వైస్ ప్రెసిడెంట్(ఎ ఈ ఈ) ఐ.కళ్యాణ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ(డిఈఈ).

## పెట్రోల్ బంకులలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




పాడేరు,జూలై24, ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా లో జిసిసి,ఐటిడిఏ పెట్రోల్ బంక్ లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటి యుసి అనుబంధం) ఆధ్వర్యంలో స్పందనలో ఫిర్యాదు చేసినట్లు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ,జి.సి.సి. పెట్రోల్ బంక్ లలో పనిచేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాలు అమలుకు నోచుకోకపోవడం లేదని అన్నారు.జిల్లాలో గత పది సంవత్సరాల నుండి జి.సి.సి బంకుల నందు సి.ఎస్.ఎ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఐటిడిఏ బంక్ లలో కొన్ని సంవత్సరాల నుండి నేటి వరకు విధులలో కొనసాగుతున్నప్పటికీ కనీస వేతనం అమలు చేయడం లేదు. అలానే ఉద్యోగులకు సంస్థ నుండి ఎటువంటి గుర్తింపు కార్డులు నేటి వరకు అందజేయలేదు. విరిచేత వెట్టి చాకిరి చేపిస్తున్నారు అని అన్నారు.ప్రైవేట్ యాజమాన్యాలు శ్రమ దోపిడీ చేస్తున్నారు అంటే ఒక అర్థం ఉంటుంది కానీ ప్రభుత్వ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న బంక్ లలో కార్మికుల శ్రమను దోపకోవడం చాలా దారుణం అని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శివశంకర్,ప్రెసిడెంట్ సెక్రటరీ గంగులు,ఆర్గనైజర్ సెక్రెటరీ మోహన్, వైస్ ప్రెసిడెంట్ సాగేనా రాజబాబు,కమిటీ సభ్యులు సాగేనా బుజ్జి బాబు,మాధవి,కృష్ణబాబు,వెంకటేష్ ,కరీబాబు,చింతపల్లి,జి. కే.వీధి, అరకు, డుంబ్రిగుడ,పెదబయలు, ముంచంగిపుట్,పాడేరు, జి.మాడుగుల ల నుండి జి.సి.సి., ఐటిడిఏ పెట్రోల్ బంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతికి ప్రాధాన్యత : కలెక్టర్



పాడేరు,జూలై24,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లాలో మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థుల వికాసం అందించడం, మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ టి. నిశాంతి తెలిపారు.శుక్రవారం ఉదయం తలరీసింగి పాఠశాల ఆవరణలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రుల భాగస్వామ్యం, పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి కేవలం ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు కూడా విధిగా హాజరై తమ పిల్లల చదువు, హాజరు,ప్రవర్తనపై నిరంతరం ఉపాధ్యాయులు పిల్లలతో సమీక్షించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య, డిజిటల్ బోధన, మౌలిక సదుపాయాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు.ముందుగా క్లాస్ రూమ్ లో ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రత్యక్ష పరిశీలన లో కలెక్టర్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో విద్యా బోధన వసతుల పై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ స్వయంగా తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులతో నేరుగా ముచ్చటించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, పాఠశాలలో ఉన్న సమస్యలు, మధ్యాహ్న భోజన నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు, పిల్లల భవిష్యత్తు శ్రేయస్సు,పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ఉపాధ్యాయులు-తల్లిదండ్రులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య,రాష్ట్ర ట్రైకర్ సభ్యులు కూడా కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ప్రసంగించారు.అలాగే పూర్వ విద్యార్థి పి.రమణ మూర్తి సైంటిఫిక్ అధికారికి జ్ఞాపిక అందించి సాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు,స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొర్ర విజయ రాణి, అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ శెట్టి చిరంజీవి, విద్యాశాఖ అధికారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పిబికే పరిమళ, ఏపీసి ఎస్ ఎస్ సి స్వామి నాయుడు, ప్రజాప్రతినిధులు, పాఠశాల హెచ్.ఎం టి.నాగేశ్వరావు,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పినకోట గవర్నమెంట్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



పాడేరు,జూలై24,ప్రభాతవార్త:

అనంతగిరి మండలం పినకోట గవర్నమెంట్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 4.ఓ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్. ఎం. సి.చైర్మన్ వంతాల రవి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సుమారు 100మంది వరకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం విశేషం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండ పాఠశాలకు పంపించాలని, పిల్లలకు చదువు సక్రమంగా రాకపోతే ఉపాధ్యాయులను నిలదీయవచ్చని అయన స్పష్టం చేసారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, షూస్ తదితరాలు ఉచితంగా ఇస్తున్నప్పుడు కేవలం తమ స్టేటస్ నిరూపించుకోవడం కోసం ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించడం మంచిది కాదని అయన హితవు పలికారు. ప్రభుత్వం పాఠశాల విద్యను అత్యంత ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తోంది అని ఈ మంచి అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం రవికుమార్ కోరారు.అనంతరం మాట్లాడిన 4వ. తరగతి విద్యార్థిని కే. సార్వి కి సమబంధించిన పేరెంట్ మాట్లాడుతూ తమ పిల్లలను పినకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివించడం తనకు గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు.. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పినకోట ప్రాథమిక పాఠశాల పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రత్యేక అతిదులుగా హాజరైన దూరు సన్యాసిదొర, జాకెరు అప్పలకొండ, వెంకట్, తదితరులు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాధాన్యత వివరించారు. పాఠశాల పనితీరు పట్ల ఆనందం వ్యక్తం చేశారు.. అంతకు ముందు తల్లిదండ్రులను విద్యార్థులు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో పాటుగా తల్లిదండ్రులకు తిది భోజనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జి. ధర్మవతి, సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్ కళావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెదవలసలో విజయవంతంగా 'మెగా పి.టి.ఏం-4.0'

### మౌలిక వసతుల కల్పనకు తల్లిదండ్రుల డిమాండ్



గూడెం కొత్తవీధి, జులై 24, ప్రభాతవార్త :

మండలంలోని స్థానిక పెదవలస జి.టి.డబ్ల్యూ.ఏ.ఎస్(బాలుర) పాఠశాలలో 'మెగా పేటీఎం--4.0' కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పంచాయతీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, విద్యా ప్రమాణాలు, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, బోధనా విధానాలపై వివరించారు. పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యతలను గుర్తుచేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు విద్యార్థులను ఉద్దేశించి విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించారు. సమావేశం ముగిసిన తర్వాత తల్లిదండ్రులు హాస్టల్ ఆవరణను, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వెలుగుచూశాయి. హాస్టల్‌కు ప్రహరీ గోడ లేకపోవడంతో, వేడి నీటి కొరత,తాగునీటి ఎద్దడి, మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మెగా పేటీఎం ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధిపై చర్చించడం అభినందనీయమే అయినప్పటికీ.. విద్యార్థులు హాస్టల్‌లో ప్రశాంతంగా ఉండి చదువుపై దృష్టి సారించాలంటే మౌలిక వసతుల కల్పన అత్యవసరమని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి చదువుతో పాటు భద్రత, పరిశుభ్రత, సరైన మౌలిక వసతులు కూడా సమానంగా అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

## కొత్త భల్లుగుడ పాఠశాలలో ఘనంగా మెగా పీటీఎం



అరకులోయ, జూలై 24, ప్రభాతవార్త :

అరకులోయ మండలం లోని కొత్తబల్లుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ( పిటిఎం 4.0 ) పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ నేతృత్వంలో, వార్డెన్ మోహిని ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 భారతీయ రత్నం , అరకులోయ నియోజకవర్గం ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర సమన్వయంతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచడం , విద్యార్థుల వికాసం అందించడం, మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ( పిటిఎం 4.0) ను నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థుల విద్య పురోగతి , హాజరు, అభ్యాస ఫలితాలు , ప్రవర్తన ప్రతిభ వంటి అంశాలను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వివరించారు . ఏ టి డబ్ల్యూ ఓ వెంకటరావు, పంచాయితీ మాజీ సర్పంచ్ కొర్రా రాధిక, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు శెట్టి బాబురావు , ద్రౌపతి గ్రామ పెద్దలు బూర్జ సుందర్రావు , వైసిపి నాయకులు బలరాం, మండి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాంగి లక్ష్మి, కాంతమ్మ, పద్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధి ఏపీఆర్ బాలికల కళాశాలలో ఘనంగా మెగా పీటీఎం



గూడెం కొత్తవీధి, జులై 24, ప్రభాతవార్త :

మండలం ఏ.పీ.ఆర్ బాలికల కళాశాలలో ఘనంగా మెగా పీటీఎం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు ఎంతగానో దోహదపడిందని కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి జీకే వీధి ఎస్ ఐ కె. సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ,ప్రస్తుత సమాజంలో బాలికల భద్రత, రక్షణ అత్యంత కీలకమని నొక్కి చెప్పారు. విద్యార్థినులు సైబర్ నేరాలు, వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా చట్టపరమైన సహాయం తీసుకోవాలని ధైర్యం చెప్పారు. దిశ యాప్ వంటి సాంకేతికతను మరియు పోలీసుల సహాయాన్ని ఎలా పొందాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదన్నారు. కళాశాలలో అందుతున్న విద్యా వసతులు, బాలికల క్రమశిక్షణ గురించి వివరించారు. ఎంపీపీ బోయిన కుమారి, ఎక్స్ సర్పంచ్ సుభద్ర, ఆర్ వి నగర్ డాక్టర్ రోజీ వినితంజలి , కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాడేరులో ఆదివాసీ ఉద్యమకారుల నిర్బంధంపై నిరసన



పాడేరు,జూలై24,ప్రభాతవార్త:

జీవో నెంబర్ త్రీ కు ప్రత్యామ్నయ జీవో తక్షణమే ఇవ్వాలని, సీఎం ఇచ్చిన హమీని తక్షణమే అమలు చేయాలని, సుప్రీంకోర్టులో 1/70 పై చట్టం రక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అపిడవిట్ దాఖలు వేయాలని, ఆదివాసులకు ఆదివాసి ఉద్యమకారులకు ప్రభుత్వాన్ని నిర్బంధాలు తక్షణమే ఆపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి రంపచోడవరం కలసి వినతి పత్రం ఇచ్చేందుకు చలో రంపచోడను వెళుతున్న నాయకులను గృహనిర్బంధం నిరసనగా శుక్రవారం పాత బస్టాండ్ అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జీవో నెంబర్ త్రీ రిజర్వేషన్,1/70 సాధన కమిటీ జిల్లా నాయకుడు కూడ రాధాకృష్ణ, నిరుద్యోగుల సంఘం నాయకులు వై కుమార్, గిరిజన సంఘం నాయకులు దాసు, మానవ హక్కుల సంఘం నాయకులు తరడ రాము, ఆశీర్వాదం, రూప,చిన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ నిరుద్యోగుల సంఘం నాయకులు భాను సిహెచ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో స్నేహభావం పెంచుకోవాలి



### అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకు రూరల్, జులై 24, ప్రభాతవార్త :

విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో స్నేహభావం ను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. శుక్రవారం అరకులోయ క్రీడా ఆశ్రమ పాఠశాల, కంఠం బౌన్స్ గూడ బాలికల ఆశ్రమ పాఠశాల,యండపల్లి వలస గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలల్లో జరిగిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులతో కంటే పాఠశాలలో ఉపాధ్యాయులతోనే ఎక్కువ సమయం గడుపుతారని,అలాంటప్పుడు విద్యార్థుల చదువు,నడవడికలో మార్పు,మానసిక స్థితి తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులకే తెలుస్తాయని,అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో స్నేహభావాన్ని తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియకుండా బడి విడిచి వెళ్తున్న సందర్భాలు చూస్తున్నామని, వారు బయటకు వెళ్లి రెండు మూడు రోజులు కనిపించకపోవడంతో పాఠశాల నుండి కబురు వచ్చిన సందర్భాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల తోడ్పాటు కూడా ఎంతో అవసరమని, పిల్లల ప్రవర్తనలో చిన్న మార్పు కనిపించినా వెంటనే ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అరకులోయ మండలం వై సి పి నాయకులు కమ్మిడి అశోక్, జన్ని నరసింహమూర్తి, స్వాభి రామ్మూర్తి, వైసీపీ డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురాం, పాంగి నగేష్, కిల్లో జగన్ కుమార్, స్వాభి రామ్ చందర్, సోషల్ మీడియా ప్రతినిధి పాంగి నరసింగరావు, అధ్యాపకులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కె.వి. సుబ్బారావు



పాడేరు,జూలై24,ప్రభాతవార్త:

రాష్ట్ర స్పైసెస్ బోర్డు సభ్యులు కె.వి. సుబ్బారావు అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా కలెక్టర్ టి.నిశాంతి ని పాడేరులోని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కలెక్టర్ కి దుశ్శాలువా పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాలో అమలు జరుగుతున్న ప్రభుత్వ పథకాల ద్వారా సుగంధ ద్రవ్యాల (స్పైసెస్) పంటల అభివృద్ధిపై కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. స్పైసెస్ ద్వారా రైతులకు అందుతున్న రుణాల పై ముఖ్యంగా జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో మిరియాలు, పసుపు, అల్లం సాగు విస్తరణ, దిగుబడి పెంపుదల, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు (ఎఫ్ పి ఓ ) ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకాలు, సంక్షేమ పథకాలు రైతులకు ఏ విధంగా చేరుతున్నాయనే విషయాలపై సమీక్షించారు.గిరిజన రైతులకు స్పైసెస్ బోర్డు ద్వారా ప్రభుత్వం నుండి మరింత సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.జిల్లాకు రీజినల్ కార్యాలయం కొరకు కృషి చేస్తున్నామని, రైతులకు మీరియాలు తీసేందుకు గాను నిచ్చెనలు, ఆరబెట్టుకునేందుకు డ్రైయింగ్ కల్లాలు, టార్పాలిన్ కవర్లు, రైతులు సబ్సిడీలో అందించేందుకు స్పైసెస్ శాఖ కృషి చేస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లాలో పర్యటనలో భాగంగా అరకు, పాడేరు, దుంబ్రిగుడ,హుకుంపేట మండలాలు పర్యటించి స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. జిల్లా పర్యటనలో అంశాలన్నీ సెక్రటరీ స్పైసెస్ బోర్డు అధికారి కేరళ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. జిల్లా స్పై సెస్ బోర్డు అధికారి కళ్యాణి, ప్రజాప్రతినిధులు పుట్టా గంగయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి 'గురువులు'



కొయ్యూరు, జూలై 24, ప్రభాతవార్త :

విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని, విద్యార్థుల భవితవ్యంపట్ల గురువుల వలె, తల్లిదండ్రులకు పూర్తి బాధ్యత ఉంటుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, రాజేంద్రపాలెం బాలికలు, బాయ్స్ 1, బాయ్స్ 2, ఆశ్రమ పాఠశాలలతో పాటు, కొయ్యూరు ప్రభుత్వన్నత, గురుకుల పాఠశాలలు, కాకరపాడు గురుకుల కళాశాల, అలాగే మండలంలోని శరభన్నపాలెం, నడింపాలెం, పెదమాకవరం, వైఎన్ పాకలు, రావణా పల్లి, చిట్టింపాడు, డౌనూరు, కొమ్మిక, యు. చీడిపాలెం, పలకజీడీ, ఎం. భీమవరం, మంప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోనూ, మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లోనూ, బాలారం ఏకలవ్య, జిల్లా పరిషత్ పాఠశాల, పలు ప్రైవేట్ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లు పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, క్రమశిక్షణకు తగిన సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగపర్చుకోవాలని వక్తలు కోరారు. వేరువేరు చోట్ల జరిగిన ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్ , ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో తదితర మండల అధికారులు, స్థానిక నాయకులు, ఆయా పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు, విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## డౌనూరు పీహెచ్సీలో హోమియోపతి మందుల పంపిణీ



కొయ్యూరు, జూలై 24 ప్రభాతవార్త :

డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డా. వినయ్ కుమార్, డా. భవాని సమక్షంలో హోమియోపతి డిస్పెన్సరీ తాజంగి గవర్నమెంట్ హోమియోపతి వైద్య అధికారి డా.కె ఉదయ సందీప్ సీజన్లో వచ్చు వ్యాధిని దృష్టిలో ఉంచుకొని హోమియోపతి మందులను పంపిణీ చేశారు. డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 31 గ్రామ ప్రజలకు 6000 మంది ప్రజలకు 90000 హోమియోపతి మందులు అందించారు. జలుబు, దగ్గు, జ్వరము వంటి వ్యాధులను తగ్గించుటకు ఆ గ్రామాల్లో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలకు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కి హోమియోపతి మందులను పంపిణీ చేసినట్టు తెలిపారు. దగ్గు,జలుబు, జ్వరం ఉన్న వారు మూడు రోజులుపాటు మోతాదు ప్రకారము వాడితే వ్యాధి నివారణ అవుతుందని డా. ఉదయ్ సందీప్ ఆశా వర్కర్లకు తెలిపారు.ఒక సంవత్సర వయసు లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఈ మందులు తీసుకోరాదని వివరించారు.డౌనూరు పరిధిలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కూడా ఈ మందులను పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ అప్పలనాయుడు, . ఎం పి హెచ్ ఎస్ రాణి, పి.రాజు బాబు, ఎమ్మెల్ హెచ్ పి వై.పావని, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుసుమగూడ శ్మశాన వాటికకు రహదారి నిర్మించండి



అరకు రూరల్, జులై 24, ప్రభాతవార్త :

అరకులోయ మండలంలోని మాడగడ పంచాయతీ పరిధిలోకి వచ్చే కుసుమ గూడ గ్రామానికి చెందిన స్మశాన వాటికకు రహదారిని నిర్మించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కుసుమగుడా గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు పాస్టర్ రెవరెండ్ వి రాజు, కిలో బేసు, సుబ్బారావు, వంతల అరుగు, వంతల ఆనందరావు, కిల్లో నన్నారావు, కిల్లో బంగార్రాజు, కేతు, మహదేవ్, వసంత్ లు మాట్లాడుతూ. తమ గ్రామ స్మశాన వాటికకు రహదారి లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. నాయకులు, అధికారులు స్పందించి కుసుమ గూడ గ్రామ స్మశాన వాటికకు తక్షణమే రహదారిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే మృతి దేహాన్ని స్మశాన వాటికకు తీసుకు వెళ్లేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అదేవిధంగా స్మశాన వాటిక స్థలాన్ని కూడా అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు తొలి ఏకాదశి..భక్తుల దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆషాడశుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆలయం గాలిగోపురం వద్ద గల విశాలమైన ప్రాంగణంలోనూ ఆలయంలోనూ పెండాల్సు భారీ ఎత్తున క్యూలైన్సు, భక్తులు అందరికీ స్వామివారి ఉచిత ప్రసాదాన్ని అందజేయడానికి గాను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు గరుడాద్రి పర్వతంపై గల శ్రీ కలికి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్ కు విశేష అభిషేక కార్యక్రమాన్ని ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటల వరకు భక్తులందరూ దర్శన సౌకర్యాన్ని కల్పిస్తారు. కొండ దిగువన గల ఆలయ క్షేత్రపాలకుడు నారద మహాముని ప్రతిష్టమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలోనూ ఉపాల్యములలోనూ తెల్లవారుజామున నిత్య పూజ కైంకర్యములు నిర్వహించిన తర్వాత భక్తులందరూ రాత్రి 8 గంటల వరకు దర్శన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి సయ్యన్న ఏకాదశి సందర్భంగా సాయంత్రం నాలుగున్నర గంటలకు స్థానిక శ్రీనివాస భక్త సమాజం వారి ఆధ్వర్యంలో భక్తుల గోవింద నామస్మరణల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమము జరుగుతుంది. తొలి ఏకాదశి శనివారం కావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు.

## కేజీబీవీ, ట్రెజరీ నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి అనిత

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి అనిత -ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాము తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : హోం మంత్రి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండలంలో నూతనంగా నిర్మించిన ట్రెజరీ ,కేజీబీవీ పాఠశాలలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. పాయకరావుపేట నియోజకవర్గం, కోటవురట్ల మండలంలో పర్యటించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోటవురట్ల మండల కేంద్రంలో సమగ్ర శిక్షా నిధులతో రూ.168.03 లక్షల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిధులతో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన ట్రెజరీ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో హోంమంత్రి పాల్గొన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి అనిత వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద బస్సు స్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు అడ్డురోడ్డు నుంచి నర్సీపట్నం వరకు రెండు బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటానని హోంమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తో మమేకం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, రాష్ట్ర భవిష్యత్తు కోసం బలమైన పునాదులు వేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర పురోగతి ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు మంత్రి, పాఠశాలలు, కళాశాలల ఆవరణలో ఇతర కార్యక్రమాలు నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గుడిని ఎలా పవిత్రంగా భావిస్తామో, బడిని కూడా అదే విధంగా గౌరవించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ఫోటోలను పత్రికల్లో ప్రచురిస్తున్నామని చెప్పారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలని, పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని, ఎన్డీఏ ప్రభుత్వం 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. విద్యార్థులు బాధ్యతగా చదువుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ఎన్డీఏ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పిల్లలకు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా తల్లిదండ్రులు వారిని తీర్చిదిద్దాలని సూచించిన మంత్రి, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏసీ సభ్యులు పీవీ శ్రీనివాసరావు తోపాటు జిల్లా ట్రెజరీ అధికారులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు పెట్ల లింగం నాయుడు, కోటవురట్ల బాబ్జీ, కేజీబీవీ ప్రిన్సిపాల్ తో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.





## జిల్లాకు జల జీవన్ మిషన్ ద్వారా రూ.2050 కోట్లు మంజూరు

### ప్రతి ఇంటికి మంచినీటి సరఫరాను అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాజాన శేష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలోని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సర్వసభ్య సమావేశంలో మండలంలోని అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి అంది ప్రతి ఫిర్యాదు పై సత్వరమే స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనకాపల్లి జిల్లాకు జలజీవన్ మిషన్ ద్వారా 2050 కోట్లు నిధులు మంజూరు చేసిన జీవో విడుదల చేయించినందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లా ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధులతో జిల్లాలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. పంచదారల కొండ వ్యవహారంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచదారల కొండ అంశంపై విచారణకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విచారణకు అధికారిక యంత్రాంగం సిద్ధమైందని నిజనిర్ధారణ కమిటీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కావాలని కుట్రలతో పని ప్రజల్లో భయాందోళన సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిజ నిజాలను వెలికి తీసి కొన్నిటిని తప్పకుండా చేదిస్తామని అన్నారు. పంచదారల కొండతో పాటు కొండకర్ల అవ ప్రాంతాన్ని రిజర్వ్ ఫారెస్ట్ గా గుర్తించాలని గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు ,ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో పెదబాబు జన్మదిన వేడుకలు

అనకాపల్లి జూలై 24, ప్రభాతవార్త



స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో అనకాపల్లి వర్తక సంఘం గౌరవ కార్యదర్శి కొణతాల లక్ష్మీ నారాయణరావు (పెదబాబు) జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో మేము సైతం స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, పెంటకోట వెంకట రామారావు ప్రారంభించారు. విశాఖపట్నం నుండి ఏ ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ వారు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అర్హత ఉన్న వారి దగ్గర నుండి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంవత్సరంలో ఒక్కసారి రక్తదానం చేయడం వలన కొంత జీవితాన్ని ఇచ్చిన వారు అవుతారని అని తెలిపారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో పెదబాబు చేత కేక్ కట్ చేయించారు. పెదబాబు మాట్లాడుతూ అనకాపల్లి వర్తక సంఘం ఆధ్వర్యంలో నడపబడుచున్న ప్రతి సంస్థ సమాజంలో వెనుకబడిన, పేద, గ్రామీణ ప్రాంతాల ప్రజలను విద్యావంతులను చేయాలనే ఉద్దేశంతో స్థాపించడం జరిగిందని, లాభాపేక్ష అనేది లేదు. మన ఏఎంఏఎల్ కళాశాలకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి విద్యార్థులు వచ్చి చదువుకొని మంచి స్థాయిలో ఉన్నారని చెప్పారు.ఈసందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న కొంతమందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వర్తక సంఘం కార్యదర్శి కె. శివ, పెంటకోట ఉమా మహేశ్వరరావు, పెంటకోట బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్, కళాశాలలో వివిధ శాఖాధిపతులు, సూపరింటెండెంట్ అనూరాధ, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మ శ్రీ అధర్మశ్రీ గా వ్యవహరించొద్దు

### దేవాలయాలతో రాజకీయం చేయవద్దు -ఆట మొదలు నువ్వు పెట్టావు ముగింపు నేనిస్తా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త



దేవాలయాల పేరుతో రాజకీయం చేస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశానికి హాజరై అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పంచదారల శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయాన్ని రాజకీయాల్లోకి లాగ వద్దని వైసీపీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కరణం ధర్మశ్రీ కి హితవు పలికారు. గత కొన్ని రోజులుగా కరణం ధర్మశ్రీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అసలు విషయం తెలియకుండా మాట్లాడటం ఏమిటంటే ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రశ్నించారు. పంచదారల కొండపై గ్రావెల్ తవ్వకానికి తాను పూర్తిగా వ్యతిరేకమని తానే 2025 డిసెంబర్లో మీటింగ్లో గ్రావెల్ తప్పకుండా నిరోధించాలంటూ తీర్మానం చేశామని ఆ విషయం తెలియకుండా ఏదో హడావిడి చేసేసి 14 వ తారీకు ధర్నా చేసి 15వ తారీకు నుంచి గ్రావెల్ తవ్వకాలు ఆపేస్తున్నామంటూ తెలపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. దేవాలయం అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తే చూస్తూ ఊరుకోనని ఎలాంటి వారిని వదిలిపట్టే ప్రసక్తి లేదని అన్నారు. కరణం ధర్మశ్రీ ఎక్కడినుండో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేయడమేటని తాను ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన వాడిని తన ముత్తాతల నుండి ఇక్కడే ఉన్నామని ఇక్కడే పోటీ చేస్తానని గెలుపైన ఓవటమైన ఎక్కడైనా అని అన్నారు. ధైర్యం ఉంటే మీడియాతో మాట్లాడుతూ ఏదో తెలుస్తానని అంటున్నావు కదా నేను రెడీగా ఉన్నాను ఎక్కడ మాట్లాడుకున్నామో చెప్పు నేను అక్కడే మాట్లాడుకుందాము నా దగ్గర నువ్వు మీ బినామీలతో నువ్వు ఎంత సంపాదించావు నా దగ్గర పూర్తిగా ఆధారాలు ఉన్నాయని నేను చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లామని పంచదార్ల కొండపై కమిటీని కూడా వేశారని ఆ కమిటీ తన కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభిస్తుందని ఎవరు ఏం చేశారు అన్నది మొత్తం బయటికి వస్తుందని అన్నారు. వైసిపి నాయకులు గత కొద్దిరోజులుగా పంచదారల కొండపై గ్రావెల్ అక్రమంగా తగ్గుతున్నారంటూ గగ్గోలు పెడుతున్నారని గత పది సంవత్సరాలుగా మీ మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజే అక్రమంగా గ్రావెల్ తవ్వుకున్నారని అది మీకు గుర్తు లేదా అని అన్నారు. పంచదారల కొండపై గ్రావెల్ తవ్వకం పూర్తిగా నిషేధించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కొండకర్ల ఆవను ఎవరు ఆక్రమించారని మరి కొండకర్ల ఆవ గురించి ఎందుకు మాట్లాడటం లేదని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. స్వయంగా మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజే కొండకర్ల ఆవను ఆక్రమించారని త్వరలోనే దానిపై చర్యలు తీసుకుంటారని కూడా అన్నారు. వైసిపి పార్టీకి చెందిన నాయకులు ఈ మధ్యకాలంలో దేవాలయాలను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రజల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రవర్తిస్తున్నారని అలాంటి వారి ఆటలు ఎలమంచిలి నియోజకవర్గంలో జరగమని ఇక్కడ ఉన్నది సుందరపు విజయ్ కుమార్ అని అన్నారు. ఏదేమైనా ఆట మొదలెట్టిందే కరణం ధర్మశ్రీ అని తాను ముగింపు పలుకుతానని అన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో రానేదో అక్రమంగా సంపాదించానని గగోలు పెడుతున్న కరణం ధర్మశ్రీ గత పది సంవత్సరాలుగా ఎంత సంపాదించారు ఎవరి పేరు మీద బినామీగా ఆస్తులు పెట్టారు అన్నది తన దగ్గర పూర్తిగా ఆధారాలు ఉన్నాయని మీరు సిద్ధంగా ఉంటే నేను సిద్ధంగా ఉన్నానని ఎక్కడైనా చర్చకు నేను సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు కొటారు శ్రీనివాసరావు, లాలం సోమినాయుడు, కర్రీ ఝాన్సీ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 396 రద్దు చేయాలి : వైకాపా, సిపిఎం డిమాండ్

(నక్కపల్లి/అడ్డరోడ్డు /ప్రభాతవార్త)



ఆర్ఎస్కే సెంటర్లపై వచ్చిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని నిరసన తెలియజేస్తూ దస్తావేజు లేఖరుల పెన్డౌన్ కార్యక్రమం శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరింది. డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ పిపిపి విధానంలో రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులతో పాటు దస్తావేజులేఖరుల మనుగడ పూర్తిగా మారిపోతుందని, తక్షణం జీవో నెంబర్ 396ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన రిజిస్ట్రేషన్ శాఖను పిపిపి విధానం ద్వారా తీసుకువచ్చే ఆర్ఎస్ కె సెంటర్లు ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, దస్తావేజులేఖర్ల జీవితం రోడ్డున పడుతుందని, తక్షణ ఇటువంటి విధానాన్ని విడనాడి ప్రభుత్వం జీవో నెంబర్ 396ను రద్దు చేయాలని కోరారు. గౌరవా ధ్యక్షులు కొంగర చిన్నకృష్ణమూర్తి, అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, జాయింట్ సెక్రటరీ డిఎంపి కుమార్, త్రినాధ్, నవీన్, ముద్దా బాబ్జి, సాయి తేజ, మదీనా, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పిటిఎం

కసింకోట, జూలై 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల విద్యాప్రగతిని సమీక్షించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు పాఠశాలల సమగ్ర అభివృద్ధికి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త పిటి ఎం 4.0 కార్యక్రమంలో భాగంగా కశింకోట మండలం ఏఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీటీయం 4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని గోవింద సత్యనారాయణ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరిస్తూ ఈరోజు ఈ కార్యక్రమాన్ని సుమారుగా 50,000 విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా దృష్టి పెట్టి పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు అలాగే విద్యార్థుల అభ్యసన స్థాయి మరియు నైపుణ్యం మార్కులు వారి నైపుణ్యాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించడశీ మరియు పాఠశాలల అభివృద్ధిలో పిల్లల తల్లిదండ్రులు పూర్వపు విద్యార్థులు స్థానిక సమాజం భాగస్వామ్యం పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు అలాగే ఈ సమావేశానికి ముందే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 13 వేల రూపాయలు జమ చేసి ఉన్నారు. కూటమి ప్రభుత్వ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు ఈ పథకం కింద 4270802 మంది తల్లులు ఖాతాల్లో 101278 కోట్ల రూపాయలను తల్లుల ఖాతాల్లో జమ చేసిందని తెలియజేశారు ఈ పథకం కింద 6747197 మంది విద్యార్థులకు మేలు చేకూరుతుందని తెలియజేసారు. తరువాత పాఠశాల ప్రగానం అంత తిరిగి పరిశీలించి ప్రతి గదికి వెళ్లి చూసి వారికి ఏమీ కావాలో అన్ని నోట్ చేసుకుని దాన్ని సరిపడే గ్రాండ్ ఇస్తామని పిల్లలకు ఏ రకమైన ఇబ్బంది లేకుండా ఉండాలని అందుకు ఇంకా ఏమైనా కావలసి ఉంటే అడగమని తెలియజేశారు. తరువాత పిల్లలతో పిల్లల తల్లిదండ్రులతో కలసి భోం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు. జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కాయలు మురళి, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్లు సిగిరెడ్డి శ్రీనివాసరావు, మజ్జి నిరంజన్ కుమార్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లిశీగల రమేష్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకు నాయుడు నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరు అప్పల నాయుడు మండల తెలుగుదేశం అధ్యక్షులు కర్రి దురుగునాయుడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్ పెదపాటి కళ్యాణి, కొఠారి సంతోష్, మధ్యప్రసాద్ తాకాసి కృష్ణ, అందే సన్యాసిరావు తెరపల్లి శ్రీను ఎంపీటీసీ స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటరమణ, అప్పలనాయుడు, మందపల్లి శివ, వెంకటేష్ చిరంజీవి జ్యోతి కుమార్, స్థానిక కుటుంబ నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.


### బయ్యవరంలో...

కసింకోట మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జివి. రమణ ఆధ్వర్యంలో శుక్రవారం మెగాపిటియం ఘనంగా నిర్వహించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి

అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ కే చక్రవర్తి సూచించారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, అనకాపల్లి జోన్ పరిధిలో 84వ వార్డులో శంబశివుని గుడి సమీపంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ కె చక్రవర్తి మాట్లాడుతూ ఈ వర్ష కాల సమయంలో సీజనల్ వ్యాధులు ప్రభాలకుండా తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. వారానికి ఒక సరి అందరూ ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు. అంతె కాకుండా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కొత్త సూచనలను అనుసరించి చెత్తను నాలుగు రకాలుగా అనగా తడి, పొడి, హానికర, ఈ వ్యర్ధములగా విభజించి మా సిబ్బందికి అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల, యస్ఐలు సిహెచ్ గణేష్, మాడుగుల అప్పారావు, మలేరియా ఇంచార్జ్ కోదండ రామ్, సెక్రటరీలు రామారావు, శివ సూపర్వైజర్లు, ఇతర పబ్లిక్ హెల్త్ సిబ్బంది, జివియంసి సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, ఇతర అధికారులు స్థానికులు పాల్గొన్నారు.




## బుద్ధ అవతారంలో జగన్నాథుడు


కసింకోట, జూలై 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కసింకోటలో గల శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో ప్రతిష్టించిన సుభద్ర, బలపద్ర సమేత జగన్నాధస్వామి వారు శుక్రవారం బుద్దవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. రేజేటి రామాచార్యులు, మారుతి, కన్నబాబు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలునిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

కశింకోట జూలై 24, ప్రభాతవార్త



మండలంలో బయ్యవరం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొని రోడ్డు ప్రమాదంలో జమాదులపాలెంకు చెందిన బాదపు కుమార్(24) మృతి చెందాడని కశింకోట పోలీసులు తెలిపారు. మృతుడు బాదప కుమార్ డిగ్రీ చదువుకొని అనకాపల్లి మండలం తమ్మయ్యపేట వద్ద క్రషర్ సూపర్వైజర్గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి తన విధులు ముగించుకొని ఇంటికి వెళ్లే నప్పుడు అనకాపల్లి నుండి తాళ్లపాలెం వైపు జాతీయ రహదారి 16 మోటార్ సైకిల్ పై వెళ్తుండగా బయ్యవరం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనక నుండి ఢీ కొని పరార్ అయింది. కసింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ విద్యాబోధన

### పండగలా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం -బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, జూలై 24,ప్రభాతవార్త



కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులతో రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్య ఇస్తుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గాంధీ నగరం ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఒక పండగలా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో బడిబైట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడానికి కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సమూల మార్పులు తీసుకువచ్చి, క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను బాధ్యతాయుతమైన భారత పౌరులను తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థుల కోసం నూతన సిలబస్, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, తల్లికి వందనం ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను పెంపొందించేందుకు గత ఏడాది రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 16,300 మంది కొత్త ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెరిగి, ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల వంటి మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించామని, వాటి మరమ్మతులు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, పట్టణ సీఐ అశోక్ కుమార్, ఎంఈఓ, విద్యార్థినీ విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ పితామహుడు వెంకటరమణయ్య జయంతి వేడుకలు

కశింకోట, జూలై 24, ప్రభాతవార్త



మండలంలో తాళ్లపాలెం శాఖా గ్రంధాలయం నందు శుక్రవారం గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 137వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి సిహెచ్.భాస్కర్ రావు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ ఉద్యమకారుడుని, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధిహస్తులని, పత్రికా సంపాద కుడని, గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను నిర్వహించారని, గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి చేసి గ్రంథాలయ పితామహుడుగా పేరు పొందారని గాయత్రీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు జె.అశ్విని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ గాయత్రీ హైస్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య సేవలు చిరస్మానియమని కొనియాడారు, ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి కె.జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాటకుడు కె.దేవుడు బాబు శ్రీ గాయత్రి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర నేత వీసంకు సూర్య నారాయణమూర్తి రథచక్రాలను బహూకరించిన అభిమాని


నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట పంచాయతీలో ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా మైలపల్లి రాము బిఎల్ఏలు చేతుల మీదగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణకు కోణార్క్ సూర్యనారాయణమూర్తి స్వామి రథచక్రాలను అందజేశారు. మండల పార్టీ కార్యాలయంలో ఆయన కలిసిన సందర్భంగా స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయనతోపాటు మండలపార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావులో ఉన్నారు.

## అట్టహాసంగా పెదబోదుగల్లం హైస్కూల్లో మెగా పి.టి.ఎం

నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహింప తలపెట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం 4.0 మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో గ్రాండ్ అట్టహాసంగా హెచ్.ఎం. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎమ్. జయశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా పాఠశాల తరగతిగదులను మామిడితోరణాలతో సర్వాంగ సుందరంగా పండుగవాతావరణం ఉట్టిపడేలా అలంకరించారు. అనంతరం తల్లికి వందనం కార్యక్రమాన్ని తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు వేదమంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.ఎంఎస్.జయశ్రీ మాట్లాడుతూ తల్లిదండ్రుల పిల్లల విద్యాభివృద్ధికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు ఈ కార్యక్రమందోహదపడుతుందన్నారు. పిల్లల జీవితంలో తల్లిదండ్రులే మొదటి గురువులని, ఉపాధ్యాయులు వారికి క్రమశిక్షణ, నైతిక విలువలు బాధ్యత వంటివి నేర్పిస్తారన్నారు. పిల్లల భవిష్యత్తులో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులూ ప్రధాన బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన గ్రామపెద్దలు ఫాతిమున్నీషా మాట్లాడుతూ పిల్లలతో ఇంటివద్ద కొంత సమయం పేరెంట్స్ గడపాలని, వారి చదువు, ప్రవర్తన, ఎలాంటివారితో స్నేహం చేస్తున్నారో తెలుసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు ఇవ్వరాదని, పుస్తకాలు చదివే అలవాటు కలిగించాలని ఆమె తెలియజేశారు. లీప్ యాప్, దీక్షా యాప్‌లను తల్లిదండ్రులు తమ ఫోన్లలో ఇన్ స్టాల్ చేయించి వారికి వాటిపై ఉపాధ్యాయుల సమక్షంలో అవగాహన కల్పించారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఉపాధ్యాయులు ఎస్.ఫాల్గుణరావు, కుమారి, నాగేశ్వరరావు, వీరేశ్వరపు పద్మావతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వాలీబాల్ కోర్టును ప్రారంభించిన ఎస్పై దామోదర్



మాకవరపాలెం జూలై 24 ప్రభాతవార్త

క్రీడల వలన శరీర దారుఢ్యంతో పాటు మానసిక వికాసం వృద్ధి చెందుతుందని ఎస్పై దామోదర్ నాయుడు అన్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.2.60 లక్షలతో నిర్మించిన వాలీబాల్ కోర్టును ఎస్పై ప్రారంభించారు. తొలిత విద్యార్థులతో వాలీబాల్ ఆడిన సబ్ ఇన్స్పెక్టర్ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు విద్యార్థి దశలో ఎంతో అవసరం అన్నారు. ఆటల వలన శరీరం దృఢపడటంతో పాటు మానసిక వికాసం చెంది చదువు పట్ల మరింత శ్రద్ధను పెంచుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భారత శ్రీ, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వరరావు, టిడిపి నాయకులు పాసెపు సురేష్, దుబాసి వెంకటగిరి, లాలం రాము,సింగంపల్లి వెంకటరమణ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాంబిల్లి మండలంలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

### ప్రతిభ గల విద్యార్థులకు లాలం భవాని భాస్కర్ 30 వేల ప్రోత్సాహకం

రాంబిల్లి, జూలై 24, ప్రభాతవార్త



మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0ను ఘనంగా నిర్వహించారు. లాలం కోడూరు గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలకు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని భాస్కర్ ఆమె తనయుడు యువ నాయకుడు రాంబిల్లి మండల టిడిపి అధ్యక్షుడు లాలం భరత్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల ఎలా మెలగాలో ఉన్నత విద్యను ఎలా అభ్యసించాలో వివరించారు. క్రమశిక్షణ కష్టపడే తత్వం ఉంటేనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని సూచించారు. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా సన్మానించి ప్రతిభ గల విద్యార్థులకు 30 వేల రూపాయలు బహుమతి రూపంలో అందజేశారు. స్వర్గీయ లాలం భాస్కరరావు జయంతి రోజున కళాశాలకు అవసరమైన ప్రింటర్ కొనుగోలుకు రూ20వేల అందజేసిన విషయం తెలిసిందే, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం లాలం కోడూరు శివారు పెదయాతపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారి చదువు ఆరోగ్యం సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప- ఎంపీపీ కసిరెడ్డి నర్సింగరావు, టిడిపి మాజీ మండల సెక్రెటరీ లాలం తాతబాబు, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యాభివృద్ధికి మెగా పీటీఎం..

### వడ్డాది జూనియర్ కళాశాలలో వినూత్న కార్యక్రమం

బుచ్చయ్య పేట జూలై 24 (ప్రభాతవార్త):



విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పాఠశాల-తల్లిదండ్రుల సమన్వయంతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు అన్నారు. వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎం-4.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు వినోదాత్మకంగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సదుపాయాలు, ఉన్నత విద్య అవకాశాలపై అధికారులు, అధ్యాపకులు తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో నమోదవుతున్న అడ్మిషన్ల పెరుగుదల, విద్యార్థుల సాధిస్తున్న ఉత్తీర్ణత శాతం, విద్యా ప్రమాణాల మెరుగుదల, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను తల్లిదండ్రులు ప్రత్యక్షంగా పరిశీలించేలా రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేయించారు. కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులు కళాశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వడ్డాది పిఏసిఎస్ అధ్యక్షులు దొండా నరేష్, మండల నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ జి చిన్నారావు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


**LIC HFL LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్మెంట్ భవనం, ఎల్.ఐ.సి. ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం - 530004. ఫోన్: 0891-2746480

(రూల్ 8 (1)) **స్వాధీనతా ప్రకటన** U/s.13(4) SARFAESI చట్టం 2002 ప్రకారం

(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సదరు చట్టంలోని రూల్ (3) యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీ చేసినారు దిగువ పేర్కొనబడిన బకాయి సొమ్ము సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరడమైనది.

1) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ దేవానంద రావు సుందర, డి.నెం.39-22-20/2, కాళింగనగర్, మాధవధార వుడా కాలనీ, విశాఖపట్నం.
లోన్ ఖాతా నెం.: 711500005097 (ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం), డిమాండ్ నోటీసు తేదీ: 17.04.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేదీ : 21.07.2026, బకాయి మొత్తం : తేదీ.17.04.2026 నాటికి రూ.13,47,104.42/- (అక్షరాల పదమూడు లక్షల నలభై ఏడు వేల నూట నాలుగు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) తేదీ.17.04.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ గ్రామం, సర్వే నెం.4 పార్టు & పట్టా నెం.586లో మొత్తం 697.06 చ॥గ॥లు లేదా 582.742 చ॥మీ॥ల విస్తీర్ణంలో 44.42 చ॥గ॥లు లేదా 37.13 చ॥మీ॥ల విస్తీర్ణం స్థలం అందు "అర్చన గార్డెన్స్" ఆర్‌సిసి భవనం, నాల్గవ అంతస్తులో 1225 చ॥అ॥లు బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో కలిపి), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.502. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: టి.సీతామహాలక్ష్మి గారి స్థలం, పడమర: 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : అమ్మకందారుల మిగతా స్థలం దక్షిణం : శ్రీమతి డి.పార్వతి దేవి మరియు ఇతరుల ఆస్తి. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు : కామన్ కారిడార్, లిఫ్ట్ & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.501 & 502ల కామన్ గోడ.

2) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ శ్రీనివాసరావు కటికల, నివాసం: ఫ్లాట్ నెం.201, బాలాజీ హైట్స్, వీధి నెం.21, దుర్గా దేవి గుడి దగ్గర, ఎల్‌వి నగర్, చినగంట్యాడ గ్రామం, విశాఖపట్నం.
లోన్ ఖాతా నెం.: 711500007184-711500012935 (ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం), డిమాండ్ నోటీసు తేదీ: 15.04.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేదీ : 23.07.2026, బకాయి మొత్తం : తేదీ.15.04.2026 నాటికి రూ.29,97,529.51(లోన్ అక్కౌంట్ నెం.711500007184 కు రూ.23,81,385.43 పై మరియు లోన్ అక్కౌంట్ నెం.711500012935కు రూ.6,16,144.08 పై) (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల అయిదు వందల ఇరవై తొమ్మిది రూపాయల యాభై ఒక పైసలు మాత్రమే) తేదీ.16.04.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు :షెడ్యూల్-ఎ ఆస్తి: విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, చినగంట్యాడ గ్రామం, సర్వే నెం.70/4, పట్టా నెం.45, 48, 49లోని 750.88 చ॥గ॥లు లేదా 627.833 చ॥మీ॥ల విస్తీర్ణంల ఆస్తి. హద్దులు: తూర్పు: శ్రీ మేడిశెట్టి అప్పారావు గారి ఖాళీ స్థలం, పడమర: నారపురెడ్డి తవిత గారి ఖాళీ స్థలం, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఇతరులకు చెందిన ఖాళీ స్థలం.
షెడ్యూల్-బి ఆస్తి: పైన పేర్కొన్న పరిధిలో, 37.58 చ॥గ॥లు లేదా 31.388 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "బాలాజీ హైట్స్" (యజమానుల వాటా), మొదటి అంతస్తులోని 1250 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్‌పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.201 మరియు బదిలీచేయబడిన ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.204 యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్.

3) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ టి.తేజేశ్వరరావు కొండె, నివాసం: ఫ్లాట్ నెం.404, మూడవ అంతస్తు, సాయి లక్ష్మి హైట్స్, పోతినమల్లయ్యపాలెం, మధురవాడ, విశాఖపట్నం మరియు వేరొక చిరునామా: తెహస్లీ రేవెల్‌గంజ్, గురుదాస్‌పురం, రంగోలు, శ్రీకాకుళం.
లోన్ ఖాతా నెం.: 711500007506-711500008975 (ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం), డిమాండ్ నోటీసు తేదీ: 12.05.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేదీ : 21.07.2026, బకాయి మొత్తం : తేదీ.12.05.2026 నాటికి రూ.26,57,225.28(లోన్ అక్కౌంట్ నెం.711500007506 కు రూ.22,87,887.63 పై మరియు లోన్ అక్కౌంట్ నెం.711500008975 కు రూ.3,69,337.65 పై) (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై ఏడు వేల రెండు వందల ఇరవై అయిదు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) తేదీ.13.05.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం మరియు మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విశాఖపట్నం రూరల్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పోతినమల్లయ్యపాలెం గ్రామం, సర్వే నెం.35/3లోని మొత్తం విస్తీర్ణం 895 చ॥గ॥లులో 46.15 చ॥గ॥లు లేదా 39 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "సాయి లక్ష్మి హైట్స్" ఆర్‌సిసి భవనం మూడవ అంతస్తులో 1025 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.404. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: శ్రీ పోతిన అప్పడు గారి స్థలం, ఉత్తరం : శ్రీ పోతిన తంబి గారి స్థలం, దక్షిణం : శ్రీ పోతిన వెంకట సత్యనారాయణ బాలాజీ గారి ఆస్తి. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.404కు హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.403.

4) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి కావలి నిర్మల మరియు శ్రీ జర్రి నిక్సన్ పాల్
లోన్ ఖాతా నెం.: 711700007507 (ఏరియా ఆఫీస్ : గాజువాక), డిమాండ్ నోటీసు తేదీ: 15.04.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేదీ : 23.07.2026, బకాయి మొత్తం : తేదీ.15.04.2026 నాటికి రూ.21,90,980.73 పై (అక్షరాల ఇరవై ఒక లక్షల పైసలు మాత్రమే) తేదీ.16.04.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం లోని గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గాజువాక మండలం, తుంగ్లాం గ్రామం, సర్వే నెం.లు.61/16, 61/17, 78/13, 78/14, 78/15, 78/16, 78/17, 78/18, 78/19 & 79 పార్టు లోని 14924.4 చ॥గ॥లు లేదా 12478.738 చ॥మీ॥ల విస్తీర్ణంల స్థలం. హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: అమ్మకందారుల భూమి మరియు ఇతరుల భవనములు, పడమర: 60 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : బ్లూమ్ ఫీల్డ్స్ లేఅవుట్.
పైన పేర్కొన్న విస్తీర్ణంలో, 36 చ॥గ॥లు లేదా 30.100 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "సూర్య శ్రీనివాసం" యొక్క "నారాయణాద్రి" బ్లాక్ "ఎఫ్"మూడవ అంతస్తులోని 965 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.407. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

సదరు మొత్తాన్ని ఋణగ్రహీతలు సొమ్ము తిరిగి చెల్లించడంలో విఫలమయినందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించినది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువుకొనవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు పైన తెలిపిన ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనత తీసుకొని ఉన్నారు.

కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ పైన పేర్కొనబడిన విధంగా చెల్లించవలసిన బకాయి సొమ్ములకు మరియు ఖర్చులు దాని మీద భవిష్య వడ్డీతో సహా ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ.21.07.2026 & 23.07.2026న నా స్వహస్తములతో కంపెనీ ముద్రతో జారీచేయబడినది.

తేదీ : 21.07.2026 & 23.07.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## కళాశాల అభివృద్ధికి అందరూ సహకరించాలి : ప్రిన్సిపల్ శ్రీదేవి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి జూనియర్ కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు తోపాటు కూటమి నాయకులు పోలినాటి నానాజీ, కొసూరు శ్రీనివాసరావు, కక్కిరాల సురేష్,అద్దూరి లోవరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ, లంకా సత్తిబాబు వ్యాపారవేత్త సత్యనారాయణ, బద్ది, కొప్పిశెట్టి వీరబాబు, కోసూరి శ్రీనివాసరావు (బీసీ)తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్



ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలని రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. తాలూకా పెన్షనర్స్ సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు సిహెచ్. సోమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వి. జగన్నాథ రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చాలా అశ్రద్ధ వహిస్తోందని మండిపడ్డారు. దీనివలన పెన్షనర్లు నెలకు వేలాది రూపాయలు నష్టపోతున్నారని, పెన్షన్ బకాయిలు అందుకోకుండానే చాలామంది వృద్ధులు కన్నుమూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బి.ఎల్.ఎన్. శర్మ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ద్వారా వచ్చిన తీర్పు, పెన్షన్ సంఘం చేసిన కృషి ఫలితంగానే కొంత మేర ప్రయోజనం కలిగిందన్నారు. సంఘాన్ని తాలూకా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. పెన్షనర్ల తాలూకా అధ్యక్షుడు సోమేశ్వరరావు మాట్లాడుతూ సంఘం కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సొంత భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. సభ్యులందరూ ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 75 సంవత్సరాలు నిండిన సీనియర్ పెన్షనర్లను సంఘం తరపున ఘనం గా సత్కరించారు. అనంతరం సంఘ కార్యదర్శి జి. సాంబమూర్తి 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్యదర్శి నివేదికను, ఆర్థిక లెక్కల నివేదికను సభ ముందు ఉంచగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి పెన్షనర్లు పాల్గొన్నారు.

## కోహెన్స్ పరిశ్రమలో కాంట్రాక్టు ఉద్యోగికి గుండెపోటు -గ్రామస్తుల ఆందోళన

రాంబిల్లి, జూలై 24, ప్రభాతవార్త



నాన్ సెజ్‌లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ పరిశ్రమలో ఒప్పంద కార్మికుడిగా పని చేస్తున్న పూడిమడక గ్రామానికి చెందిన ధోని నూకరాజు (42) మృతి చెందిన ఘటనపై కుటుంబ సభ్యులు గ్రామస్తులు శుక్రవారం కంపెనీ గేటు ముందు మృతదేహంతో ఆందోళన చేపట్టారు. ఈనెల 22వ తేదీన కంపెనీకి విధులకు వెళ్లిన నూకరాజు అస్వస్థకు గురవడంతో యాజమాన్యం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్యులు అతనికి స్టంటు వేసినట్లు చెప్పారు. ఆస్పత్రిలో నూకరాజు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడని తెలిపారు. కంపెనీలో విధులకు వెళ్లిన నూకరాజు మృతి చెందడం పై అనుమానాలు వ్యక్తం చేస్తూ అతడి కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు మృతదేహంతో కంపెనీ గేటు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆందోళన కారులతో చర్చలు జరిపిన యాజ మాన్యం మృతుడి కుటుంబానికి 15 లక్షలు పరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చు కోవడంతో ఆందోళన విరమించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రాంబిల్లి సీఐ సిహెచ్. నరసింగరావు చెప్పారు.

## కృష్ణం పాలెంలో ఇళ్ళ కూల్చివేతను అడ్డుకున్న నిర్వాసితులు

రాంబిల్లి, జూలై 24, ప్రభాతవార్త



సెజ్ రెండో విడత భూసేకరణలో యాక్షన్ తెష పరిశ్రమకు కేటాయించిన స్థలంలో ఇళ్ల కూల్చివేత పనులను శుక్రవారం నిర్వాసితులు అడ్డుకున్నారు. కృష్ణం పాలెం శివారు రాజానవారి కొంపల్లో ఇళ్లను కూల్చేందుకు స్థానిక తహసిల్దార్ పీ.సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది, పోలీసు బలగాలతో వెళ్లి యంత్రాల తో ఇళ్లను కూల్చివేస్తుండగా మహిళలు అడ్డుకున్నారు. తమ భూముల్లో నిర్మించే పరిశ్రమలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 130 మందికి పునరావాస ప్యాకేజీ, ఇంటి స్థలాలు ఇవ్వకుండా ఇల్లు కూల్చేస్తే తాము ఎక్కడికి పోవాలి అంటూ వాపోయారు. నవంబర్ నుంచి కంపెనీలో కళాసి పనులు కూడా ఇవ్వడం లేదని చెప్పారు, పంట భూములు, ఇల్లు లాగేసుకొని కంపెనీలో పనులు కల్పించకపోతే తమ కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పునరావాస ప్యాకేజీ తీసుకున్న నిర్వాసితులను ఒప్పించి వారి ఇళ్ళను తొలగించారు. ప్యాకేజీ తీసుకోలేని తమ ఇళ్ళను తొలగిస్తే ఊరుకునేది లేదని కొందరు నిర్వాసితులు స్పష్టం చేశారు. ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఒక మహిళకు గాయాలయ్యాయని గ్రామస్తులు వాపోయారు.

## తల్లిదండ్రులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

### విద్యారంగంలో చేపడుతున్న ప్రధాన సంస్కరణల్లో

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఒక భాగం

మాధవధార,జూలై 24, ప్రభాతవార్త



జీవీఎంసీ 49వ వార్డు బర్మా కాలనీ మోడల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయిని వసంత కుమారి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీప్ యాప్ ద్వారా విద్యార్థుల చదువు, ఫలితాలు, అభ్యసన పురోగతిని తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఏమాత్రం తీసిపోరన్నారు. ప్రతిరోజు విద్యార్థుల నడవడికను తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉపాధ్యాయులు నరేష్, సన్యాసమ్మ, లక్ష్మి, సనపల రజిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# సబ్ ఎడిటర్స్ కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. వార్తలో సబ్ ఎడిటర్స్‌గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు కావలెను.

## అభ్యర్థులకు కావలసిన అర్హతలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో 27-07-2026 సోమవారం ఉదయం 10గం.కు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

## వార్త కార్యాలయం

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట, విశాఖపట్నం, ఫోన్ నెం. 9848306312



**यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భోగాపురం బ్రాంచ్ (28521)

రాజుల వీధి, NH-16, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా, ఆం.ప్ర-535216.
ఫోన్ : 08965-240455, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి : ubin0828521@unionbankofindia.bank.in

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

టు,
ఋణగ్రహీత: 1) శ్రీమతి దాడి సుష్మ, భర్త: దాడి సాయి త్రినాధ్ నాయుడు, 55-2-37/3, పాత వెంకోజీపాలెం, H B కాలనీ, M V V ప్రెసిడెన్సీ ఎదురుగా, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 022.
సహ-ఋణగ్రహీతలు: 2) శ్రీ దాడి సాయి త్రినాధ నాయుడు, తండ్రి: లేటు వరదేశి నాయుడు, 55-2-37/3, పాత వెంకోజీపాలెం, H B కాలనీ, M V V ప్రెసిడెన్సీ ఎదురుగా, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 022. 3) శ్రీ అదాడి వెంకట రమణ, తండ్రి: ఎ. సముద్రాల నాయుడు, 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్ట్ దగ్గర, సెక్టార్-5, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 077. 4) శ్రీమతి అదాడి ఆది మంగేశ్వరి దేవి, భర్త: ఎ. వెంకట రమణ, 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్ట్ దగ్గర, సెక్టార్-5, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 077.
డియర్ సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారులు నెం.1, 2, 3 & 4 అయిన మీరు మా భోగాపురం (28521) బ్రాంచ్ లో దిగువ తెలిపిన రుణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ రుణఖాతాను తేదీ.29.06.2026 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. మీ నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేదీ.15.07.2026 నాటికి రూ.23,76,121.53 (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఇరవై ఒక్క రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ URI మరియు ఖర్చులతో కలిపి మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న చిరునామాదారు నెం.1, 2, 3 & 4 వారికి సంబంధించి బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి వివరములు దిగువన తెలుపబడినవి:

| ఋణ సౌకర్యం | అకౌంట్ నెంబరు | బకాయి మొత్తం రూ.లలో | వర్తించని వడ్డీ రూ.లలో | బ్యాంకు విధించిన ఖర్చు/ఛార్జీలు | మొత్తం బకాయిలు (రూ.లలో) |
|---|---|---|---|---|---|
| PROPERTY TERM LOAN (ABPTL) | 285230100007480 | 22,86,005.65 | 90,115.88 | 0.00 | 23,76,121.53 |
| మొత్తం బకాయి | | | | | 23,76,121.53 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీమతి దాడి సుష్మ, శ్రీ దాడి సాయి త్రినాద నాయుడు & శ్రీ అదాడి వెంకట రమణ వారు తేది.17.10.2017 న దిగువ పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంక్ ఇండియా వారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**స్థిరాస్తుల వివరములు**

ఆస్తి-1: షెడ్యూల్-ఎ: విజయనగరం SRO మరియు విజయనగరం మున్సిపాలిటీ యొక్క పరిధి, కాన్ప వార్డు, కనుకుర్తి వీధి వద్ద టి ఎస్ నెం.334 & 335 నందు మొత్తం విస్తీర్ణం 511 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఏరియా 41.88 చ॥గ॥లులోని ఖాళీ భూమి పాత డి నెంలు.19-5-31, 19-5-32B & 19-5-32 తో కలదు. హద్దులు: ఉత్తరం: కనుకుర్తివారి వీధి, తూర్పు: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, దక్షిణం: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, పడమర: శ్రీ K S మాధవ రావు మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ ఆస్తిలో నిర్మించిన "సాయి సుందరం" అను రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో సహా) RCC రూఫ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.302 కలదు. హద్దులు: ఉత్తరం: మెట్లు, తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.303, పడమర: ఓపెన్ టు స్కై.
ఆస్తి-2: షెడ్యూల్-ఎ: విజయనగరం SRO మరియు విజయనగరం మున్సిపాలిటీ యొక్క పరిధి, కాన్ప వార్డు, కనుకుర్తి వీధి వద్ద టి ఎస్ నెం.334 & 335 నందు మొత్తం విస్తీర్ణం 511 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఏరియా 52.55 చ॥గ॥లులోని ఖాళీ భూమి పాత డి నెంలు.19-5-31, 19-5-32B & 19-5-32 తో కలదు. హద్దులు: ఉత్తరం: కనుకుర్తివారి వీధి, తూర్పు: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, దక్షిణం: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, పడమర: శ్రీ K S మాధవ రావు మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ ఆస్తిలో నిర్మించిన "సాయి సుందరం" అను రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1380 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో సహా) RCC రూఫ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301 కలదు. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై.
ఆస్తి-3: షెడ్యూల్: విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం ఎస్.ఆర్.ఓ., గాజువాక మండలం, జి.వి.ఎమ్.సి. పరిధి, అగనంపూడి గ్రామం మరియు తాలూకా, సర్వే నెం.36/28 వద్ద విస్తీర్ణం 650 చ॥గ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: మట్ట చిన్నమ్మి మరియు ఇతరుల మిగిలిన స్థలం, తూర్పు: ఎ.ఎస్. సత్యనారాయణ గారి ఆర్.సి.సి. ఇల్లు, దక్షిణం: మట్ట చిన్నమ్మి మరియు ఇతరుల మిగిలిన స్థలం, పడమర: 40 అ॥ల వెడల్పు గల రోడ్డు.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.23,76,121.53 (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఇరవై ఒక్క రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ URI మరియు ఖర్చులతో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై మీరు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

తేదీ: 15.07.2026, స్థలం: భోగాపురం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యలమంచిలి (06501) బ్రాంచ్, మెయిన్ రోడ్డు, యలమంచిలి, అనకాపల్లి జిల్లా, ఆం.ప్ర-531005. ఫోన్: 0891-2516670, ఇ-మెయిల్: ubin0806501@unionbankofindia.bank.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యలమంచిలి బ్రాంచ్ వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యలమంచిలి బ్రాంచ్‌కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 27-08-2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 27-08-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తును సమర్పించుటకు ఆఖరి తేదీ: వేలం ప్రక్రియలో పాల్గొనే ముందుగా ధరావత్తును డిపాజిట్ చేయాలి

ఋణగ్రహీతలు : 1) శ్రీ జోరీగల రాజు, S/o జె. అప్పారావు, హెచ్.నెం. 16-176, ధర్మవరం వీధి, ఆర్‌సి క్లబ్ రోడ్డు, యర్రవరం, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531 055. 2) శ్రీ జోరీగల రాజేష్, S/o. జె. అప్పారావు, హెచ్.నెం. 16-176, ధర్మవరం వీధి, ఆర్‌సి క్లబ్ రోడ్డు, యర్రవరం, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్- 531 055. 3) శ్రీ కనుపర్తి మోహన సత్య సుబ్రహ్మణ్య వెంకటేశ్వరరావు, S/o. కె ఎమ్. కృష్ణమూర్తి, తారకరామ కాలనీ, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055. 4) శ్రీ నమ్మి అప్పారావు, S/o. ఎన్. శ్రీ రాములు, హెచ్.నెం.11-33, గొల్లవీధి, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531 055.
బకాయి మొత్తం: తేదీ.21-07-2026 నాటికి రూ. 3,51,012.22 (అక్షరాల మూడు లక్షల యాభై ఒక వేల పన్నెండు రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

**అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ : అనకాపల్లి జిల్లా, యలమంచిలి యస్ఆర్ఓ, యలమంచిలి గ్రామం & పంచాయితీ, యలమంచిలి మండలం, 9వ వార్డు, 16వ బ్లాక్, పంచాయతీ రోడ్డుకు దక్షిణం వైపు, ఆర్.సి. క్లబ్ రోడ్డు, సమీప డోర్ నెం. 16-176, సర్వేనెం. 388-3 లో 362.944 చ॥గ॥ లేదా 303.468 చ॥మీ॥ల విస్తీర్ణంలో నిర్మించిన సెమీ-ఫినిష్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: గంటా విజయ మణికి చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ సి సి రోడ్డు మరియు పై ఆస్తి యొక్క ప్రహరీ గోడ, పడమర: జి అప్పారావు మరియు ఇతరుల యొక్క స్థలం మరియు పై ఆస్తి యొక్క ప్రహరీ గోడ, ఉత్తరం: పంచాయతీ సి సి రోడ్డు మరియు పై ఆస్తి యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర: రూ. 20,52,000/- ధరావత్తు: రూ. 2,05,200/- బిడ్ పెంపుదల: రూ. 21,000/-

తప్పనిసరిగా, ఆస్తి/ఆస్తుల మొదటి బిడ్ రిజర్వ్ ధర + ఒక పెంపుదల ఉంటుంది. బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి ఈ మొత్తం కనీస బిడ్ మొత్తంగా చెల్లించవలెను. బ్యాంకుకు తెలిసిన ఏమైనా తాకట్టు ఋణభారములు: లేవు
బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు.

తేదీ : 23.07.2026, స్థలం : యలమంచిలి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఉత్తమంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం భోజనం సమయం వరకు మెగా పేరెంట్స్- టీచర్స్ సమావేశం స్థానిక గవరపాలెం హైస్కూల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. చదువు, ప్రగతితో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుదలపై ఉపాధ్యాయులతో నేరుగా చర్చించేందుకు తల్లిదండ్రులందరూ భాగస్వామ్యం కావాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సమావేశమని నాగ జగదీష్ అన్నారు. విద్యావ్యవస్థను ఉత్తమంగా తీర్చిదిద్దే ఈ కీలక కార్యక్రమంలో తల్లిదండ్రులంతా పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఇంటి వద్ద విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకుంటే ఉత్తమ ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందని, నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థుల పరీక్షలలో మంచి ఫలితాలు రుజువు చేస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ స్కూల్లో ఎస్ఎస్ సి, ఉత్తమ ఉపాధ్యాయులు ఉండటం ఒక కారణమని నాగ జగదీష్ అన్నారు. ఇటీవల జరిగిన టెన్త్ క్లాస్ పరీక్షల్లో 580 మార్కులపై పట్టణంలో ద్వితీయ స్థానం విద్యార్థుల తల్లిదండ్రులను నాగ జగదీష్, మల్ల సురేంద్ర, పిలా లక్ష్మీ సౌజన్య, కాండ్రేగుల సత్యనారాయణ అభినందించారు. సమావేశం అనంతరం ఉత్తమ ఫలితాలు పొందున విద్యార్థుల విద్యార్థినిలకు డిక్షనరీ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ కొణతాల పద్మావతి, ఎన్సిసి ఆఫీసర్ కాండ్రేగుల జనార్ధన్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి : అయ్యన్న

## 'మెగా పేరెంట్స్ 4.0' - 'కళాభారతి' వేదికను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

మాకవరపాలెం, జులై 24 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కళాభారతి' వేదికను స్పీకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కళాశాల అభివృద్ధికి విరాళాలు ఇచ్చిన దాతలను శాలువాలతో స్పీకర్ గారు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, జూనియర్ కళాశాల ప్రాంగణం అత్యంత దయనీయ స్థితిలో ఉండేదని, దానిని చూసి చలించి దాతల సహాయంతో రూ. 8లక్షల రూపాయల విరాళాలు సేకరించి కళాశాల రూపురేఖలను పూర్తిగా మార్చామని తెలిపారు. ఈనిధులతో కళాభారతి స్టేజీ నిర్మాణం, పెయింటింగ్స్, కాంపౌండ్ వాల్, మెయిన్ గేట్, నేమ్ బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా వాటర్ ప్లాంట్ రిపేర్లు చేయించి, పాత భవనాన్ని కూల్చివేసి ప్రాంగణాన్ని శుభ్రపరిచామన్నారు. అదే విధంగా రూ. 2.90 లక్షల వ్యయంతో వాలీబాల్ కోర్టును కూడా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే గ్రామ పెద్దలు కూడా స్థానిక కళాశాల బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి విద్యార్థికి రూ. 15,000 చొప్పున ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 31,856 మంది విద్యార్థులకు రూ. 41.41 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 17,000 మందికి పైగా అంగీకార పత్రాలు ఇచ్చి తల్లికి వందనం నిధులను జారీ చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మాకవర పాలెం ప్రాంతంలో అనేక భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, ఇక్కడి విద్యార్థులు బాగా చదువుకుంటే ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మంచి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నర్సీపట్నం నియోజకవర్గంలోని 4 మండలాల్లో ప్రతి ఇంటికీ మంచినీరు అందించేందుకు 'జల్ జీవన్ మిషన్' పథకం కింద రూ. 500 కోట్లతో ప్రతిపాదించిన భారీ ప్రాజెక్టుకు అనుమతులు లభించాయని ఈసందర్భంగా స్పీకర్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, టిడిపి నాయకులు అల్లు రామునాయుడు, లాలం రాము, రుత్తల నాని, చిరంజీవి రాజు, జనసేన రాజాన సూర్యచంద్ర, సబ్బవరపు రమణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భారతశ్రీ, తాసిల్దార్ కాకర నూకరాజు, ఎంపీడీవో సాయి సుధా, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కొహన్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి అకాల మరణం



## పూడిమడకలో విషాదం

రాంబిల్లి, జులై 24, ప్రభాతవార్త

ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో ఉన్న కోహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ పరిశ్రమలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి ధోని నూకరాజు (42) గుండె పోటుతో మరణించినట్లు పోలీసులు తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు నూకరాజు గురువారం రోజులాగే విధులకు హాజరయ్యాడని విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా గుండెల్లో నొప్పి వచ్చి స్పృహ కోల్పోయాడన్నారు. సహ ఉద్యోగులు వెంటనే అతన్ని అప్రమత్తమై సమీపంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం షీలా నగర్‌లో ఉన్న కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స చేస్తున్న ఫలితం లేక నూకరాజు తుది శ్వాస విడిచినట్లు రాంబిల్లి సిఐ సిహెచ్ నరసింగరావు తెలిపారు. నూకరాజు మృతితో పూడిమడక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం కుటుంబానికి కంపెనీ యాజమాన్యం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి.

# జిల్లా సమన్వయ అధికారి. డా.నరేందర్ సింగ్

అగనంపూడి, జూలై 25, ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా సమన్వయ అధికారి డా.నరేందర్ సింగ్ అన్నారు. శుక్రవారం ఏరియా హాస్పిటల్‌ను సందర్శించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలపై ఆరా తీశారు. హాస్పటల్లో అత్యాధునిక ల్యాబ్, ప్రజలకు అందుబాటులోకి ఎప్పుడు తెస్తారని, హాస్పిటల్ ఓపెనింగ్ త్వరగా పనులు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పుడు ప్రజలతో మర్యాద వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సూపరింటెంట్ గోపీకృష్ణ, డాక్టర్ శంకర ప్రసాద్, డాక్టర్ లలిత, నర్సింగ్ సూపరింటెండ్ హేమలక్ష్మి, పరిపాలన అధికారి రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో ఎలిమెంటరీ స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్



అగనంపూడి, ప్రభాతవార్త

అగనంపూడి బీసీ కాలని ఎలిమెంటరీ స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఇంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తున్నామని ఆమె అన్నారు. ప్రభుత్వం పిల్లల కోసం లక్షలాది రూపాయల నిధులు కేటాయించడం శుభ పరిణామన్నారు. ప్రతి ఒక్కరికి అమ్మ ఒడి వంటి సంక్షేమ పథకాలు పెట్టడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి : పలువురు నేతలు

నక్కపల్లి, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ విధంగా చదువుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టిబుజ్జిలు విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి కేజీబీవీ ప్రిన్సిపాల్ సలీమా ముందుగా పాఠశాల అభివృద్ధి పై సహకరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు సంబంధించిన విషయాలను వివరించారు. కేజీబీవీ పాఠశాల విద్యాబోధనపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు రానున్న కాలంలో మరింతగా ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కేజీబీవీ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీనిచ్చారు. అనంతరం పాఠశాలలో తల్లిదండ్రులు ఆటపాటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు మీగడ సత్యనారాయణమూర్తి, పాము గణేశ్వరరావు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగారు రాజు, అల్లాడ తాతారావు, స్కూల్ చైర్మన్, కొప్పిశెట్టి శ్రీను, దొరబాబు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు మాజీ సర్పంచ్ ప్రగడ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా మెగా తల్లిదండ్రుల సమావేశం.. ఆటపాటలతో గడిపిన తల్లిదండ్రులు



నక్కపల్లి, జూలై 24, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహింప తలపెట్టిన మెగా తల్లిదండ్రుల సమావేశం మండలంలోని పలు ఎలిమెంటరీ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమక్షంలో మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఎంపీడీవో చలపతిరావు, విద్యాశాఖ అధికారులు నరేష్, నాగన్న దొరలు ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. నక్కపల్లి జూనియర్ కళాశాల అంబేద్కర్ గురుకుల పాఠశాల కేజీబీవీ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల్లో జరిగిన ఈ సమావేశంలో ప్రిన్సిపాల్‌లు శ్రీదేవి, ఉషారాణి, సలీమా, శ్రీలక్ష్మి తదితరులు ముందుగా పాఠశాల తరగతిగదులను మామిడితోరణాలతో సర్వాంగ సుందరంగా పండుగవాతావరణం ఉట్టిపడేలా అలంకరించారు. అనంతరం తల్లికి వందనం కార్యక్రమాన్ని సభలో తెలియజేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పిల్లల విద్యాభివృద్ధికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు ఈ కార్యక్రమందోహదపడుతుందన్నారు. పిల్లల జీవితంలో తల్లిదండ్రులే మొదటి గురువులని, ఉపాధ్యాయులు వారికి క్రమశిక్షణ, నైతికవిలువలుబాధ్యత వంటివి నేర్పిస్తారన్నారు. పిల్లల భవిష్యత్తులో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులూ ప్రధాన బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చే విధంగా విద్యార్థులు చదవాలని నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి కోరారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పిల్లలతో ఇంటివద్ద కొంత సమయం పేరెంట్స్ గడపాలని, వారి చదువు, ప్రవర్తన, ఎలాంటివారితో స్నేహం చేస్తున్నారో తెలుసుకోవాలన్నారు మొబైల్ ఫోన్లు ఇవ్వరాదని, పుస్తకాలు చదివే అలవాటు కలిగించాలని ఎంపీడీవో చలపతిరావు, ఎంఈఓ నరేష్‌లు సూచించారు. లీప్ యాప్, దీక్షా యాప్‌లను తల్లిదండ్రులు తమ ఫోన్లలో ఇన్ స్టాల్ చేయించి వారికి వాటిపై ఉపాధ్యాయుల సమక్షంలో అవగాహన కల్పించారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో తల్లిదండ్రులను వివిధ ఆటల పోటీలకు ఆహ్వానించి కొంత సమయం వారి పిల్లలతో గడిపేటట్లు చేశారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, జిల్లా బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, చైర్మన్లు అద్దూరి శ్రీను, పెద్దిరెడ్డి రమేష్‌తోపాటు కూటమి నాయకులు అద్దూరి లోవరాజు, కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), మీగడ సత్యనారాయణమూర్తి, దేవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, అద్దూరి భూషణం, కక్కిరాల సురేష్, నగిరెడ్డి వెంకటరమణ, బద్రి, పాము గణేశ్వరరావు, ప్రధానోపాధ్యా యులు వేమగిరి నూకరాజు, వరలక్ష్మి, సంధ్య, విజయతోపాటు వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మితో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# పట్టణంలో విజయవంతమైన విద్యాసంస్థల బంద్..

## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నిరసన

ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త



న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన "ఛలో పార్లమెంట్" నిరసనలో శాంతియుతంగా పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం, అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్ పాల్గొని మాట్లాడారు. నీట్ పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలు, పెరుగుతున్న అవినీతిపై న్యాయం పోరాటం చేయడానికి దేశ నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం భారీ బలగాలను మోహరించి, దమనకాండకు దిగడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనని మండిపడ్డారు. అరెస్టులు, నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను అణచి వేయలేరని స్పష్టం చేశారు. 2022, 2024తో పాటు 2026లో వరుసగా జరుగుతున్న నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వల్ల మనస్తాపానికి గురై మరణించిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థినులను, మహిళలను పోలీసులు విచక్షణారహితంగా కొట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని, ఇదేనా మోదీ ప్రభుత్వం చెబుతున్న "భేటీ బచావో భేటీ పడావో" అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులం దరినీ తక్షణమే విడుదల చేసి, వారిపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై దౌర్జన్యానికి దిగిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు సిద్దు, కార్తీక్, సామ్యూల్, దుర్గాప్రసాద్, మనోజ్, దిలీప్, బంగార్రాజుతో పాటు ఏఐఎస్ఎఫ్ నాయకులు మణికంఠ, కుల్దీప్ పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి జూలై 24, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా అనేక వ్యాధులతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచించారు. శుక్రవారం ఆయన ఎన్టీఆర్ వైద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు మరింత నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సీటీ స్కాన్, యూపీఎస్ వ్యవస్థ, కంప్యూటర్ల ఏర్పాటు, నార్కోటిక్ డ్రగ్స్ నిల్వ కోసం డబుల్ లాక్డ్ రూమ్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, అవసరమైన మానవ వనరుల కల్పన వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఆస్పత్రిలో నెలకొన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కొణతాల రామకృష్ణ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆస్పత్రి అధికారులు డిసి హెచ్ ఎస్ శ్రీనివాసరావు, సూపరిండెంట్ రవికుమార్ పాల్గొని, ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలు, అవసరాలు, కార్యాచరణపై వివరాలను అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య

అనకాపల్లి, జూలై 24 , ప్రభాతవార్త



మండలంలో రామాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్ టీచర్ సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య ఒక మంచి వాతావరణం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగంగా ఇటువంటి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. దీని ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలలో విద్యార్థుల పురోగతిని తెలుసుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును, విద్యార్థుల చదువు పురోగతిని తెలుసుకోవచ్చని తద్వారా వారి భవిష్యత్తుకు ప్రణాళికలు రచించవచ్చని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులపై తీసుకుంటున్న శ్రద్ధను తల్లిదండ్రులు అడిగి తెలుసుకోవచ్చని, విద్యార్థులు ఇంటి వద్ద చదువుతున్న విధానాన్ని వారి నడవడికను ఉపాధ్యాయులు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటువంటి సమావేశాలకు ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శాస్త్రి రాజు, స్కూల్ కమిటీ చైర్మన్ వాసు, కోన శీను,మల్ల శీను, ఎం శ్రీను, మల్ల అప్పారావు, అయితే రామారావు, అయితే లక్ష్మణరావు, దొడ్డి వెంకటరమణ, దొడ్డి రమణ, బుద్ధ సోమేస్, గజ్జి శ్రీనివాసరావు, కాంగ్రెకుల శివ, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలి

## ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్

అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగంలో 1999-2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్)తో పాటు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ఉద్దేశించిన వినతిపత్రాన్ని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకి జనసేన పార్టీ కార్యాలయంలో యూనియన్ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏపీఎస్ఈబీ విభజన అనంతరం ఏర్పాటైన ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా లభించాల్సిన పెన్షన్ భద్రతకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.53కు అనుగుణంగా విద్యుత్ ఉద్యోగులను కూడా పాత పెన్షన్ పథకం (జీపీఎఫ్) పరిధిలోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద రోడ్డు భద్రతా అవగాహన సదస్సు : రూరల్ ఎస్సై ఉపేంద్ర

ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త



జాతీయ రహదారి పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాల నివారణ, సురక్షిత ప్రయాణంపై పలు కీలక సూచనలు చేశారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని రూరల్ ఎస్సై ఉపేంద్ర కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లు ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని, అది తనతో పాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రయాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి దారుణం

## ఢిల్లీ పోలీసుల చర్యను ఖండిస్తూ రాంబిల్లిలో బంద్, రాస్తారోకో

రాంబిల్లి, జులై 24, ప్రభాతవార్త



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షా పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీచార్జిని నిరసిస్తూ శుక్రవారం రాంబిల్లి మండలంలో బంద్, రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టారు. నిరసన లో భాగంగా మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ చేసి విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. రాంబిల్లి సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దేవుడు నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు చింతకాయల శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నీట్ పరీక్షా పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా రాజధానిలో గళం విప్పిన విద్యార్థులపై లాఠీలు ఝుళిపించడం ప్రజాస్వామ్యానికి అవమానమని ఖండించారు. ఈ దారుణానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి అని వారు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను దేశమంతా ముక్తకంఠంతో ఖండిస్తుందని ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీరును ఇప్పటికైనా మార్చుకోవాలని లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. నిరసనలో భాగంగా రాంబిల్లి సెంటర్లో రాస్తారోకో నిర్వహించి వాహనాలను నిలిపివేశారు. విద్యార్థులు విద్యార్థులపై దాడులు ఆపండి నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసి 17 మంది విద్యార్థుల మరణానికి కారణమైన వారిని శిక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఎన్. నారాయణరావుతో పాటు విద్యార్థులు, యువజనులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



గొలుగొండ జులై 24, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి కసిమి గ్రామ పార్టీ అధ్యక్షుడు కవల మహేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా ఎంతమంది పిల్లలుంటే అంత మంచిది తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ చేసి హామీ నెరవేర్చారని అన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో గ్రామాలన్నీ అభివృద్ధి ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చి తల్లుల కాలంలో ఆనందాన్ని నింపారని కొనియాడారు. తల్లికి వందనం డబ్బులు జమ అవ్వగానే కసిమి పంచాయతీలో ఉన్న లబ్ధిదారులందరూ సీఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కవల మహేష్ ఉప అధ్యక్షులు ఎ.మోహన్ ప్రధాన కార్యదర్శి జి.బాబురావు, బూత్ కన్వీనర్ ఈ బుచ్చిబాబు కార్యదర్శులు కె సాయి జె లోవరాజు హెచ్ శివ మరియు కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో మెగా పేరెంట్స్ డే

గొలుగొండ జులై 24, ప్రభాతవార్త



మండలంలో అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబాయ్ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారి మాధురి ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జోగుంపేట, గురుకుల పాఠశాల ఏఎల్ పురం హైస్కూల్, చీడిగుమ్మల, పాకలపాడు, కొత్త ఎల్లవరం, కొత్త మల్లంపేట హైస్కూల్లో మెగా పేరెంట్స్ డే ముఖ్య అతిథులు తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

# రిజిస్ట్రేషన్ సేవలు ప్రజలు ఉపయోగించుకోవాలి : సబ్ రిజిస్టర్ గోపికృష్ణ



నక్కపల్లి,ప్రభాతవార్త

పబ్లిక్ డేటా ఎంట్రీ (పిడిఈ) ద్వారా నక్కపల్లి మండలంలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రజలు రిజిస్ట్రేషన్ సేవలను ఉపయోగించుకోవాలని సబ్ రిజిస్టర్ గోపికృష్ణ శుక్రవారం స్థానిక తెలిపారు. రిజిస్ట్రేషన్ సంబంధించిన సేవలను అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ విధానం ద్వారా చలానా ఎలా కట్టాలో తెలియజేయడం జరుగుతుందని, అది తెలుసుకొని అది తెలుసుకొని రిజిస్ట్రేషన్ సేవలు ప్రజలు ఉపయోగించుకోవాలని, ఎటువంటి అంతరాయం లేదని ఆయన చెప్పారు.

# జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు స్పీకర్ ప్రశంస

మాకవరపాలెం జూలై 24, ప్రభాతవార్త



జాతీయస్థాయి క్రీడల పోటీలకు ఎంపికైన మాకవరపాలెం విద్యార్థులను స్పీకర్ అయ్యన్న ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి స్పీకర్ అయ్యన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాకవరపాలెం జిల్లా పరిషత్ వ్యాయామ ఉపాధ్యాయులు రవి జాతీయస్థాయిలో పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్పీకర్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. విద్యార్థులను ఈ తరహా శిక్షణ అందజేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు రవిని అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా ప్రశంసించారు. జాతీయస్థాయి క్రీడా పోటీలకు ముగ్గురు విద్యార్థులు, రాష్ట్రస్థాయి పోటీలకు 26 మంది ఎంపికైనట్లు రవి తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వి.తేజ, ఎస్.తులసి, ఎస్.షణ్ముఖ ప్రియలకు ఎంపిక పత్రాలను స్పీకర్ తన చేతుల మీదుగా అందజేశారు.

# పాలక్కాడ్ ఐఐటిలో అడుగుపెట్టిన స్వరూపరాణి




నక్కపల్లి, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రాంతానికి చెందిన పేద విద్యార్థిని చి.స్వరూపరాణి ఐఐటి పాలక్కాడ్, కేరళ లో మొదటి అడుగు వేసింది. తన విద్యార్థి జీవితంలో ఇంకెన్నో తీరాలు చేరాలని ఆశీస్సులు అందిస్తూ వెన్ను దన్నుగా నిలబడిన ప్రిన్సిపాల్ రాజేశ్వరి, విశ్రాంతి ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ, కుటుంబ సభ్యులకు డిసిఓతో పాటు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మెగా తల్లిదండ్రుల సమావేశం

(నక్కపల్లి, ప్రభాతవార్త)




మండలంలోని రాజయ్యపేట గ్రామంలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో రాజయ్యపేట కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), టీడీపీ యూనిట్ ఇన్‌చార్జ్ వాసుపల్లి శివాజీ, మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, చేపల రామకృష్ణ తదితరులు పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.

25skl13:25skl13.qxd 25-07-2026 00:05 Page 1



## కృత్రిమ మేధస్సుపై అధ్యాపకులకు శిక్షణ ముగింపు!



టెక్కలి, జూలై 24, ప్రభాతవార్త :

టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఐతం) కళాశాల డేటా సైన్స్ విభాగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై ఐదు రోజుల అధ్యాపకాభివృద్ధి శిక్షణ శుక్రవారం ముగిసింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎనఐటిటిటిఆర్), చండీగఢ్ ఆధ్వర్యంలో, ఇంటెల్ సహకారంతో జూలై 20 నుంచి 24 వరకు నిర్వహించిన ఈ శిక్షణలో దేశంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. శిక్షణలో కృత్రిమ మేధస్సు, జనరేటివ్ ఏఐ, భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు, బోధనలో ఏఐ వినియోగం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అధ్యాపకులు ప్రాయోగిక అంశాలతో కూడిన శిక్షణ పొందగా, కార్యక్రమం ముగింపులో వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఐతం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్.శ్రీనివాసరావు, డేటా సైన్స్ విభాగాధిపతి డా. టి.నరేష్ పాల్గొన్నారు.

## ఊరుని, బడిని కాపాడుకోవాలి



### -మెగా పేరెంట్స్ డేలో ఎమ్మెల్యే అశోక్ బాబు

కంచిలి, జూలై 24, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో రాణించి ఊరుని బడిని కాపాడుకోవాలని ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ డే సందర్భంగా శ్రీరాంపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. అలాగే బూరగాం, జలంత్రకోట, కేసరపడ జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలో కూడా మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, బంగారు కురయ్య, ఎంపీడీవో వి.తిరుమలరావు, ఎంఈఓలు ఎస్.శివరాం ప్రసాద్, చిట్టిబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ బాధితునికి చేయూత



కవిటి, జూలై 24, ప్రభాతవార్త :

కవిటి గ్రామానికి చెందిన ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కి గురైన సదానంద సాహూ (టైలర్) ఆరోగ్య పరిస్థితిని అనుసరించి అతని వైద్య సహాయం నిమిత్తం పాండవ శేఖర్ మరియు మొర్రి గోపి ఆధ్వర్యంలో 21000 రూపాయలు సేకరించి ఆ మొత్తాన్ని ఆ కుటుంబానికి మాజీ జడ్పీటీసీ బెందాళం, రమేష్ ఉషోదయ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఆరంగి మధు, పాండవ శేఖర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మొగిలిపురి సీతారాం, తెప్పల మోహన్‌రావు, బావన రవి, మొగలిపురి ఢిల్లేశ్వరరావు, నెయ్యిల శ్రీధర్, మొర్రి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సవరించాలి



ఇచ్ఛాపురం, జూలై 24, ప్రభాతవార్త :

నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను సవరించాలని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌లను రేషనలైజేషన్ చేయాలని వాటికి సంబంధించిన వైస్సార్సీపీ తరుపున గుర్తించిన వివరాలను ఎలక్ట్రారల్ రిజిస్ట్రేషన్ వారి కార్యాలయంనకు అందజేశారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే పోలింగ్ కేంద్రాలను ప్రజలకు ఇబ్బందులు తగ్గించే విధంగా దూరాభారం లేకుండా ఏర్పాటు చేయాలని కోరారు.

## రుక్మిణి సహిత పాండురంగ స్వామి కళ్యాణం



ఇచ్ఛాపురం, జూలై 24, ప్రభాతవార్త:

మండలం మశాకపురం గ్రామంలో పాండురంగ స్వామి వారి దేవస్థానంలో ఆషాడ మాసం జ్యేష్ఠ ఏకాదశి త్రి దిన మహోత్సవాలు సందర్భంగా దశమి శుక్రవారం స్వామివారికి ఉదయం నుంచి విశేష పూజలు, అంగరంగ వైభవంగా కళ్యాణ వైభోగం రుక్మిణి సహిత పాండురంగ స్వామివారికి వేద పండితులు ఫణి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రసాదం, అన్న ప్రసాదం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి రుక్మిణి సహిత పాండురంగ స్వామి పాదుకులను పల్లకిలో మేళ తాళాలు, కోలాటల కోలాహాలతో ఘనంగా తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ , తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌ను తలదన్నేలా సర్కార్ విద్యాలయాలు



### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, జూలై 24, ప్రభాతవార్త :

కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా సర్కార్ విద్యాసంస్థలు విద్యా కుసుమాలతో మెరిసిపోతున్నాయని ఇటు ప్రభుత్వ దృష్టితో పాటు అటు అధ్యాపకుల కృషి కూడా ఎంతో ప్రశంసనీయమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం అనేక ఆలోచనలతో ముందుకు వెళ్తుందన్నారు. నేడు కార్పొరేట్ బడులకు తీసిపోని విధంగా సర్కారు పాఠశాలలు తీర్చిదిద్దిన విధానం అద్భుతం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ బోధనతోపాటు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచడం కోసం షైనింగ్ స్టార్స్ అనే కాన్సెప్ట్ తీసుకొచ్చారన్నారు. 10, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్‌గా ప్రభుత్వం సత్కరిస్తుందన్నారు. కార్యక్రమంలో డిఐఈఓ డాక్టర్ వి.హరగోపాల్ ఎంపీడీవో బి.వెంకటరమణ ఎంఈఓ ఆర్.ఆనందరావు ప్రిన్సిపాల్ డిజిఎస్‌వి.త్రినాథ్ మాజీ ఏఎంసీ ఛైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, యువ నాయకులు ఉదయాన ఉదయ భాస్కర్, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు, తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, వీరఘట్టం పట్టణ సీనియర్ నాయకులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమా మహేశ్వరరావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లే గౌరునాయుడు వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్, జనసేన నాయకులు శ్రీనివాసరావు, చుక్కా శ్రీనివాసరావు, అచ్చుతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించండి : డీఎంహెచ్‌వో



వీరఘట్టం, జూలై 24, ప్రభాతవార్త :

ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించి పని చేయాలని ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకోసం ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. ముందస్తు ప్రణాళికలతో ముందుకెళ్లి ప్రజల రోగాలను ముందుగానే గుర్తించి వారికి ఆరోగ్యపరంగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవలపై రోగులతో మాట్లాడి ఆమె స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం వీరఘట్టం-2 సచివాలయంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొని వారికి తగు సలహాలు సూచనలను అందజేశారు. అనంతరం బీసీ కాలనీ సమీపంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్యాధికారి డాక్టర్ బి.ప్రదీప్ కుమార్, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యం



లావేరు, జూలై 24 ప్రభాతవార్త :

విద్యతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యపడుతుందని ఆదిశగా ప్రతీ విద్యార్థి కృషి చేయాలని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వడ్డిపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని బెజ్జిపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంటు టీచర్ సమావేశం 4.0 (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం) ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఇజ్జాడ సన్యాసినాయుడు, మేడూరి రామారావు, పిన్నింటి కృష్ణ, ఇజ్జాడ విశ్వనాథం, సురేష్, జాని, నాగేశ్వరరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నలందా పబ్లిక్ స్కూల్‌లో 4.0 మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం



మెళియాపుట్టి, జూలై 24, ప్రభాతవార్త :

స్థానిక నలందా పబ్లిక్ స్కూల్ ఆవరణలో 4.0 మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దల మధ్య చక్కని వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ జె.జె.ఎస్.ప్రతాప్ అధ్యక్ష ఉపన్యాసముతో ప్రారంభమైనది. ఇందులో భాగంగా తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు పురోగతిని ఆకాంక్షించి కృషి చేసే యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు. స్థానిక పీ.హెచ్.సి. డాక్టర్ కిషోర్, కిరణ్ , మెలియాపుట్టి పంచాయతీ సెక్రెటరీ కిషోర్‌బాబు, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీ ప్రతినిధి పోలాకి జై మోహన్ రావు, పోట్నూరు మోహన్, బైరిసింగి ధరణి, నౌపాడ భాస్కర్ రావు, దుక్క లక్ష్మీకాంతరెడ్డి, వటుకుల్లా చక్రి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అనపాన రాజశేఖర్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలకు సంబంధించిన వస్తువులు, స్పోర్ట్స్ కిట్, చిన్నపిల్లలకు ఉపయోగించే ప్లేయింగ్ ఐటమ్స్, క్రికెట్ కిట్టు వాలీబాల్ మొదలైన ఆటల వస్తువులను పాఠశాల యాజమాన్యానికి అందజేయడం జరిగింది. మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలు మెలియాపుట్టి హై స్కూల్ కస్తూరిబా స్కూల్ విద్యా సంస్థలు నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



సరుబుజ్జిలి, జూలై 24, ప్రభాతవార్త:

మండలంలోని గోనిపాడు, సరుబుజ్జిలి, కొత్తకోట, రొట్టవలస మరియు చిన్నకాగితపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మరియు విజయరాంపురం, నందికొండ, విరభద్రాపురం ఎంపియూపీ పాఠశాలలలో మెగా పేరెంట్స్ మీట్ 4.0 నిర్వహించారు. గోనుపాడు పాఠశాలలో విద్యార్థుల తల్లితండ్రులకు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం వివరించారు. పిల్లల నడవడికకు ముఖ్య కారకులైన తల్లిదండ్రుల ఉద్దేశించి పలు సూక్తులు తెలియజేశారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి విద్యార్థుల, వారి తల్లితండ్రులు సహకరించాలని అన్నారు. మద్యపాన, దూమపణం వంటి అలవాట్లు వల్ల వాటి ప్రభావం పిల్లల పైన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల తల్లితండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మీ అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం



కంచిలి, జూలై 24 ప్రభాతవార్త :

కంచిలి పంచాయతీ మఠం కంచిలిలో గల జగన్నాథ స్వామి ఆవరణలో లక్ష్మీ అమ్మవారి ఆలయం ప్రతిష్ఠ కార్యక్ర మం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం వేదపండితుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. దుర్గాపండా, జానకి రాందాస్, పాపున్ మహంతి, అభిమన్యు మహంతి. పాల్గొన్నారు.

## నేడు బిటివాడ గ్రామానికి కలెక్టర్

వీరఘట్టం, జూలై 24, ప్రభాతవార్త :

ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని బిటివాడ గ్రామంలో ఈ నెల 25వ తేదీన పార్వతీపురం మన్యం కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డితో పాటు పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణలు పర్యటించనున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు పాల్గొని వారి సమస్యలను వారికి తెలిపి పరిష్కారం పొందవచ్చు.

## ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలి



రణస్థలం, జూలై 24 ప్రభాతవార్త :

ప్రతి రైతు తప్పనిసరిగా పంట భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి డి.విజయ్ భాస్కర్ సూచించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పంటలను ఆయన పరిశీలించారు. రైతులు వ్యవసాయంలో ఎదురయ్యే ప్రకృతి వైపరీత్యాల నష్టాల నుంచి విముక్తి పొందేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా పంట భీమా చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులను కోరారు. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంపై రైతులకు అవగాహన కల్పించారు.

## డిజి పురం పాఠశాలలో మెగా పీటీఎం



సంతబొమ్మాళి, జులై 24, ప్రభాతవార్త :

దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు "మెగా పి టి ఎం 4.0" అనే ఆంగ్ల అక్షరాకృతిలో కూర్చొని కార్యక్రమం పట్ల తమ ఉత్సాహాన్ని తెలియజేశారు. ఉదయం పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులును పుష్పాలు చల్లుతూ సాధనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 258 మంది విద్యార్థులు 214మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు మండల విద్యాశాఖాధికారులు చిన్నవాడు, అర్జునుడు, మెడికల్ ఆఫీసర్ విశ్వనాథం , ఎంపీడీఓ తహసీల్దార్, గ్రామ పెద్దలు అట్టాడ తిరుపతిరావు, వసంతరావు, అశోక్, అరుణ్ కుమార్, అప్పలస్వామి, చక్రవర్తి, ఇందిరా, రామకృష్ణ, పాఠశాల కమిటీ ఛైర్మన్ భారతి, వైస్ ఛైర్మన్ బాలరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో మెగా పీటీఎం 4.0



సంతకవిటి, జూలై 24, ప్రభాతవార్త :

మండలంలో చుట్టుపక్కల పాఠశాలల్లో మెగా పిటి మీటింగ్ 4.0 నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థినికి తల్లిదండ్రులకి ఉపాధ్యాయునికి మధ్య సంభాషణ తర్వాత తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో తల్లికి వందన కార్యక్రమం గురించి చెప్పడం జరిగింది. ప్రతి తల్లికి అకౌంట్లో డబ్బులు పడ్డాయో లేవు చెక్ చేసుకోమని చెప్పడం జరిగింది. డబ్బులు పడని వారికి సచివాలయంకి వెళ్లి దరఖాస్తు పెట్టుకోవాల్సింది చెప్పడం జరిగింది . ప్రతి విద్యార్థిని ఇంటిదగ్గర చదువుతున్నట్టు చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు లేని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థినికి ఏ పౌష్టికాహారం అందిస్తున్నారో అదే ఆహారం విద్యార్థులు తల్లిదండ్రులు కలిపి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు

కోటబొమ్మాళి, జూలై 24, ప్రభాతవార్త:

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించారు. దీనిలో భాగంగా తిలారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం వీటిని నిర్వహిస్తోందని అన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి నాటి కేంద్ర మంత్రి దివంగత కింజరాపు ఎర్ర నాయుడు నుంచి నేటి కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు ఎనలేని కృషి చేశారని అన్నారు.

## నేరడి బ్యారేజీకి రూ.641 కోట్ల మంజూరుపై హర్షం



కొత్తూరు, జులై 24, ప్రభాతవార్త:

నెరడి బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.641 కోట్ల నిధులు మంజూరు చేయడంపై కొత్తూరు మండలం మెట్టూరు గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తయితే పాతపట్నం నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతులకు శాశ్వత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు పాల్గొన్నారు.

## పొన్నూటూరు పాఠశాలకు రామరాజు ట్రస్ట్ చేయూత

కొత్తూరు, జులై 24 (ప్రభాత వార్త):



పొన్నూటూరు ప్రాథమిక ఉన్నత పాఠశాల అభివృద్ధికి రామరాజు చారిటబుల్ ట్రస్ట్ రూ.25 వేల ఆర్థిక సహాయం అందించింది. ట్రస్ట్ అధ్యక్షుడు పతివాడ లక్ష్మీనారాయణ తన తల్లి కాంతమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందించగా, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా పాఠశాల ప్రతినిధులకు చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ట్రస్ట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## బడులు బలోపేతానికి తల్లిదండ్రులు భాగస్వామ్యం కీలకం



ఆమదాలవలస, జూలై 24, (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అవగాహన పెంచాలన్న ఉద్దేశంతో 1996లో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా కమిటీలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రస్తుత మెగా పేటీఎంల ద్వారా తల్లిదండ్రులను నేరుగా విద్యావ్యవస్థలో భాగస్వాములను చేస్తున్నట్లు అన్నారు. తల్లిదండ్రులు పాఠశాలలకు వచ్చి తమ పిల్లలను ఎప్పటికప్పుడు చర్చించుకోవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిఈఓ రేగ సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ బి శ్యాంసుందర్, కమిషనర్ రవి, ఎంపీడీవో వైకుంఠ రావు, కళాశాల పిఓ జలుమూరు రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రకృతి సేద్యం అధికారుల పర్యటన



వీరఘట్టం, జూలై 24, ప్రభాతవార్త :

ప్రకృతి సేద్యంకు సంబంధించి ఆర్టీఎం రీజనల్ అధికారులు టి ప్రకాష్, హేమ సుందర్, డి పి ఎం శ్రావణ్ కుమార్, వీరఘట్టంలో కంబర, తలవరం, రేగులపాడు, దశమంతపురం గ్రామాలలో శుక్రవారం పర్యటించి పీఎండిఎస్ సాగు, మిశ్రమ పంటల సాగు పరిశీలించారు. పీఎండిఎస్ సాగులో 5/5 సిసి ఎక్స్‌పర్‌మెంట్ నిర్వహించారు. 5/5 విస్తీర్ణంలో 50 కేజీల పచ్చిరొట్ట రావడం జరిగింది మొత్తం ఎకరానికి ఈ విధంగా 7 టన్నుల బయోమాస్‌ను నవధాన్యాలు సాగు ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పశువుల మేత, గోంగూర, సజ్జ, తోటకూర, వంటి అదనపు ఆదాయాన్ని కూడా రైతులు తీసుకోవడం జరిగిందని ఆర్టిఎల్ ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ కె.రత్నకుమారి, ఏవో జక్కు సౌజన్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు తల్లిదండ్రులు కీలకం



కవిటి, జూలై 24 ప్రభాతవార్త :

కవిటి మండలం బి గొనపపుట్టుగ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ ప్రస్తుత విద్యాభ్యాసంలో విద్యార్థుల బాగోగులకు ప్రభుత్వాలు అన్ని రకాల వస్తువులు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే తల్లిదండ్రులే కీలకమని అన్నారు. ముందుగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో నూతనంగా చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంచార్జ్ హెచఎం బాబురావు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దల సమక్షంలో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంపీటీసీ కృష్ణారావు, ఎసఎంసి చైర్మన్ జోగారావు, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి సర్వేశ్వరరావు, బెందాళం కృష్ణారావు ఈరోజు భోజనం ఏర్పాటు చేసిన లాలసాగర్ గ్రామ పంచాయతీ పెద్దలు తల్లులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అభ్యసించడమే ప్రభుత్వ లక్ష్యం



జలుమూరు, జూలై 24, ప్రభాతవార్త :

మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో, పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అభ్యసించడమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సహకారము అందజేయడం జరుగుతుందన్నారు. ఒక్కో విద్యార్థికి 15000 చొప్పున కేటాయిస్తూ, అందులో 3000 రూపాయలును పాఠశాల నిర్వహణకు కేటాయిస్తున్నామన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరము కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకమును ప్రవేశపెట్టిందన్నారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ పథకము ద్వారా కళాశాలు, స్కూలు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకమును అందిస్తుందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామన్నారు. జడ్పీహెచఎస్ లింగాలవలసలో ప్రత్యేక ఆహ్వానితునిగా చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, జడ్పీహెచఎస్ హెచఎం రామకృష్ణ మాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మొజ్జాడ శ్యామలరావు, రంగనాథం మాస్టారు, ఎంపీడీవో చిన్నమ్మడు, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్, ఎసఎంసి చైర్మన్, కమిటీ మెంబర్స్, విద్యార్థినీలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్న, సన్నకారు రైతులకు ఎరువుల పంపిణీ



సంతబొమ్మాళి, జులై 24, ప్రభాతవార్త :

50సెంట్ల కంటే తక్కువ సాగుభూమి ఉన్న చిన్నసన్నకారు రైతులకు కూడా పారదర్శకంగా ఎరువుల పంపిణీకి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్నామని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్ళపేట అప్పారావు తెలిపారు. మండలంలోని కొత్తలింగుడు, మేఘవరం రైతుసేవా కేంద్రాల్లో యూరియా పంపిణీని పర్యవేక్షించి మాట్లాడారు. 10 నుండి 20సెంట్ల వరకు ఉన్న 5 మందిని గాని 20 నుండి 30సెంట్ల వరకు ముగ్గురు రైతులు గాని, మరియు 30 నుండి 50సెంట్ల వరకు ఇద్దరు రైతులను గాని ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ అప్లికేషన్ ద్వారా బృందంగా చేసి యూరియా పంపిణీ జరగడం వలన చిన్న సన్నకారు రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వి.ఏ.ఏలు సంజీవి ఆనంద్, గిన్నీ భీమారెడ్డి, మంచాల లలిత, బడగల బలచంద్ర, కూన శశిభూషణరావు, లోళ్ళ సుప్రియ, ప్రధాన శివ, డొంకన రామరాజు, లింగుబేరి దివాకర్, మాదిన సమన్వయి, పొన్నాడ మృదుల మరియు పి.ఏ.సి.ఎస్ సిబ్బంది రాము, మధు, తిరుపతి, తరుణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మిత్తి బట్టిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

ఆమదాలవలస, జులై 24, (ప్రభాతవార్త)




మిత్తి బట్టిపై వైకాపా నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని నారాయణపురం ఆనకట్టు చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు అన్నారు. గత రెండు రోజుల నుంచి మిత్తి బట్టి పై వైకాపా ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ ఎమ్మెల్యే రవికుమార్‌పై లేని పోనీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలకు పూర్తి వివరాలు అందించాలని ఉద్దేశంతో మిత్తి బట్టి దగ్గర ప్రజలకు వాస్తవాలను అందించాలని ఉద్దేశంతో నారాయణపురం ఆనకట్టు చైర్మన్‌గా తమ బాధ్యతని అన్నారు. శుక్రవారం కొత్త రోడ్డు సమీపంలో మిత్తి మట్టి దగ్గర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిత్తి బట్టిలో ఎటువంటి ఆక్రమణలు జరగలేదన్నారు. ఒక చైర్మన్‌గా అక్రమాలు జరిగితే రైతుల కలిసి పోరాటం చేస్తానని అన్నారు. ఈ మిత్తి పెట్టి ద్వారా సుమారు 2 వందల ఎకరాలు రైతుల యొక్క భూములు ఉన్నాయని అన్నారు. చింతాడ రవికుమార్ తమ ఉనికి కోసము టిడిపి నాయకుల పై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు ఎవరు సహించరని హెచ్చరించారు.

### ఉన్నత భవిష్యత్‌కు విద్యే మార్గం

రణస్థలం, జూలై 24 ప్రభాతవార్త :

ఉన్నత భవిష్యత్‌కు విద్యే మార్గమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు అన్నారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం పైడిభీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.



25 -7Pg9th cheli 1.qxd:25 -7Pg9th cheli 1.qxd 1/1/02 6:23 AM Page 1



ఫ్యాషన్ ఫ్యాషన్

# చీర అందానికి బ్లౌజ్ ముఖ్యం



అమ్మాయిలు మళ్లీ సింపుల్‌గా తయారవుతున్నారు. సాదా నెక్, సింపుల్ స్లీవ్ డిజైన్లకు ఓటేస్తున్నారు. అమ్మలు, బామ్మల కాలంనాటి డిజైన్లలా తోస్తున్నాయి. ఏ డిజైన్ నెక్, చేతులెలా అంటూ తెగ ఆలోచిస్తుంటారు అమ్మాయిలు. కొందరు అమ్మాయిలు భారీ భారీ వర్కులు చేయిస్తుంటారు. రూ.వేలల్లో వెచ్చించేవారికీ కొదవలేదు. ఒకరిని చేసి మరొకరు అనుసరించేస్తున్నారు. బుట్ట చేతులు చిన్న మెలిక, జోడించిన పూసలు.. చిన్నచిన్నవే అయితేనేం ఆకట్టుకుంటున్నాయి అనేవాస్తవం. డిజైన్లకు ఓటేస్తున్నారు. ఎంత ఖరీదువైనా, పట్టు చీరలైనా ఇదే మంత్రం పాటిస్తున్నారు. కొందరు సింపుల్‌గా సిద్ధమై.. భలే బాగున్నారు అనిపించుకుంటున్నారు.



# తొలి ఏకాదశి పూజ

భారతీయ సంప్రదాయంలో పండుగలకు ఉండే ప్రాధాన్యత అంతా ఇంతకాదు. ప్రతి పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉంది. ఊరు వాడ దరూ ఒకటిగా చేరి పసుపుతో కుటుంబంలోని వ్యక్తులులాగా ఎంతో సంబరంగా జరుపుకుంటాం. వాతావరణంలో కలిగే మార్పులను ఆస్వాదిస్తూ, దైవాన్ని ఆరాధిస్తూ పండుగలను ఆహ్వానిస్తాం. ఆ రోజులను పర్వదినాలుగా ఎంతో వైభవంగా జరుపుకుంటాం. చైత్రమాసం వసంతాన్ని ఆహ్వానిస్తే, ఆషాఢం తొలకరి చినుకుల తో పాటు లోగిళ్లలో సరికొత్త అందాలని విరబూయిస్తుంది. ఈ రోజు వలసరించుకుంటూ పుడమి తల్లి పులకరించి పోయే రోజు. ఇది ముఖ్యంగా రైతన్నల పండగ. పొలాలు, పారా, నాగలి పట్టి అన్నదాత ఏరువాక సాగే రోజు. ఈ పనిముట్లకు పూజలు చేస్తారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు పోటు చేసుకోకూడదని, పైరుకు ఎలాంటి చీడపీడలు తెగులు సోకకూడదని, ఏ మంచి పని ప్రారంభించిన ఈ తొలి ఏకాదశి కోసం ఎదురుచూడడం మన తెలుగువారి సంప్రదాయం. తెలుగు పండుగలకు ఆహ్వానం పలికే రోజు ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజు ఈ పండుగను జరుపుకుంటాం. ఆషాఢం లోనే తొలకరి వస్తుంది కాబట్టి ఈ ఏకాదశి తొలి ఏకాదశి అని పేరు వచ్చింది. ఇంకా దీనినే విష్ణుశయని ఏకాదశి అని, చైత్ర ఏకాదశి అని హరివాసరం అని పేలాల పండుగ అని కూడా పిలుస్తారు. తిథులలో ఏకాదశి తిథి చాలా మందికి అందునా తొలి ఏకాదశి మరింత పవిత్రమైనది, అందుకే ఈ రోజున గొప్ప పర్వదినంగా జరుపుకుంటారు. అలాగే ప్రతి నెలలోనూ కృష్ణపక్షంలో ఒకటి శుక్లపక్షంలో మరొకటి ఇలా రెండు ఏకాదశులు వస్తాయి. సంవత్సరం మొత్తం మీద 24 ఏకాదశులు ఉన్నాయి. 24 ఏకాదశులు ఏదో ఒక ప్రాధాన్యత ఉంది. ఈ పండుగకు ఎందుకు ప్రత్యేకత ఉంది అంటే ఏకాదశి అంటేనే 11 అని అర్థం. మనకి ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రి యాలు ఐదు కర్మేంద్రియాలు వీటిని పని చేసేటు వంటి అంతరేంద్రియమైనటువంటి మనసు మొత్తం కలిపితే 11. ఈ 11 ఏకోన్ముఖంగా పనిచేసేటు వంటి సమయం ఏకాదశి. ఈ రోజు సూర్యుడు, చంద్రుడు భూమి లంబకోణంలో ఉంటారు. ఈ రోజు చేసేటువంటి సాధన ఏదైనా చక్కని ఫలితాన్ని ఇస్తుంది. 24 ఏకాదశులలో ఏదో ఒక రకంగా సాధన చేస్తే మనం పురోభివృద్ధి చెందడానికి సానుకూలంగా ఉంటాయి. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పముపె నాలుగు తలల పాటు శయనిస్తారు. తిరిగి మళ్లీ కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి రోజున మేటుకొంటారు. ఈ నాలుగు నెలలు కూడా దాతుర్మాసాలుగా వ్యవహరింస్తారు. ఈ నాలుగు నెలలు



స్వామి వారు పాతాళాలోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి తిరిగి వస్తారు. ఆషాడమాసం శుక్లపక్షం ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాల కడలిపై యోగ నిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా చెప్పవచ్చు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీసక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలి ఏకాదశికి సంబంధించినటు వంటి పురాణా కాలానికి సంబంధించి మరో కథ కూడా ఉంది. కృత యుగంలో మురాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలను రాక్షసు లను, ఋషులను చిత్రహింసలకు గురి చేసేవాడు. ఆ రాక్షసుడితో శ్రీ మహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, పోరాడి అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుండి ఓ కన్య ఆవిర్భవించి ఆ రాక్షసుడిని అంతం చేసిందని పురాణాలు చెబుతున్నాయి. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకునే విధంగా వరం అడిగింది. ఆనాటి నుండి ఆ కన్య ఏకాదశి తిథిగా ప్రచుర్యం పొందింది. అప్పటి నుండి సాధువులు, భక్తులు కూడా ఏకాదశి వ్రతం ఆచరించి విష్ణు సాన్నిధ్యాన్ని పొందారు. ఈ రోజు ఉపవాసం ఉండాలనుకునే వారు దశమిరోజు రాత్రి అల్పాహారం తీసుకోవాలి. ఇలా చేస్తే మన జీర్ణ వ్యవస్థ ఏకాదశి ఉపవాసానికి సిద్ధం చేయమే ఏకాదశి రోజు సూర్యోదయానికి ముందే నిద్ర లేచి ఇల్లు, వాకిళ్లు శుభ్రం చేసుకుని తల స్నానం చేయాలి. ఆ రోజంతా నిష్టగా ఉపవాసం ఉండటమే కాకుండా విష్ణు మూర్తిని ఆరాధించాలి. తులసి దళాలలతో స్వామిని పూజించి విష్ణు సహస్రనామం, నారాయణ కవచం వంటి స్తోత్రాలతో ఆరాధించాలి. ఉపవాసం ఉంటే మనసు నిశ్చలంగా మారిపోతుంది. ఇలా స్థిరంగా ఉన్న మనసుని మరింత జాగృతం చేసేందుకు ఈ రోజు రాత్రి జాగారం చేస్తే మంచిది. భగవన్నా మస్మరణలో ఈ ఉపవాస జాగారణ పూర్తయ్యాక మరుసటి రోజు ఉదయాన్నే తలస్నానం చేసి దగ్గర్లోని విష్ణువు ఆలయాన్ని కానీ వెకంటటేశ్వర స్వామి ఆలయాన్ని కానీ దర్శించుకోవాలి. ఆ తర్వాత పిండి వంటలతో షడ్రసోపేత భోజనం తయారు చేయాలి. పూజా మందిరం ముందు పసుపుగుడ్డ పరచి కూర్చోవాలి. స్వామివారి పటానికి పూలు, పసుపు, కుంకుమ, గంధంతో అలంకరించి పూజించాలి. మొదట పసుపు గణపతిని పూజించాలి. తులసి దళాలతో పూజ చేయాలి. ఆపై దూప, దీపం నైవేద్యాలు స్వామికి సమర్పించాలి. నైవేద్యంతోపాటు బెల్లం కలిపిన పేలాల పిండిని స్వామివారికి సమర్పించాలి. పేలాల పిండితో ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయి. తింటే ఎంతో మంచిది. విష్ణు సహస్రనామం, అష్టోత్తర శతనామాలు చదువుతూ పూజ చేయాలి. నివేదన అనతరం భోజనం చేస్తే ఉపవాస దీక్ష పూర్తయి చక్కని సత్ఫలితాలు చేకూరతాయి.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# వెజ్ రోల్స్



కావలసిన పదార్థాలు :
మైదా: అరకప్పు, కార్న్‌ఫ్లోర్: రెండు టేబుల్ స్పూన్లు, టమాట, క్యారెట్, ఆలుగడ్డ, క్యాప్సికమ్ ముక్కలు: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, నూనె: పావు కప్పు, ఉప్పు: తగినంత, కారం: ఒక టీస్పూన్, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, గరం మసాలా: పావు టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:** పాన్‌లోని నూనె వేడయ్యాక సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ వేయాలి. అవన్నీ వేగాక క్యారెట్, ఆలు, క్యాప్సికమ్, టమాట ముక్కలు వేసి బాగా వేయించాలి. కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, గరం మసాలా, కొత్తిమీర తురుము జోడించి మరో మూడు నిమిషాలు వేయించి దించి చల్లార్చుకోవాలి. ఒక గిన్నెలో మైదా, కార్న్‌ఫ్లోర్, ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి బాగా కలిపి, తగినన్ని నీళ్లు పోసుకుని ముద్దలా చేసుకుని పావు గంటపాటు నాన బెట్టాలి. పిండిని కొద్దికొద్దిగా తీసుకుని పలుచని చపాతీల్లా చేసుకోవాలి. స్టవ్ మీద పెనం పెట్టి చపాతీలను పది సెకన్లపాటు రెండు వైపులా కాల్చి తీసేయాలి. ఇప్పుడు ఒక్కో చపాతీ మధ్యలో కూరగాయల మిశ్రమం పెట్టి అన్నివైపులా మూసి రోల్స్‌లా చుట్టుకుని చివర్లను మైదా నీళ్లతో అంటించాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనె పోసి వేడయ్యాక చుట్టి ఉంచిన రోల్స్ వేసి దోరగా కాల్చుకుంటే కరకరలాడే వెజ్ రోల్స్ రెడీ.

# యాక్టివ్ 'టీ'

. క్రీ.పూ. 59వ శతాబ్దంలోనే టీ గురించిన ప్రస్థావన ఉంది. పురాణాల ప్రకారం 2732 బిసిలో చక్రవర్తి షెన్‌నంగ్ ఒక అడవి చెట్టు నుండి ఆకులు తనవేడి నీటి కుండలోకి పడినప్పుడు వాటి రంగు, రుచి, వాసనలో తేడా రావడమే గాకుండా, వాటిని త్రాగినపుడు శారీరక, మానసిక ఉత్తేజన్ని కల్గిస్తుందని తెలుసుకున్నాడు.



దేశంలో అత్యధికులు తాగే పానీయం తేనీరు' 63% మంది ప్రజలు టీ త్రాగుతారు. దీనికి చారిత్రక నేపథ్యం ప్రత్యేక సంస్కృతి ఉందిఇండియాలో పశ్చిమబెంగాల్, అస్సాం, కేరళ, తమిళనాడు, హిమచలప్రదేశ్ అరుణాచలప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల్లో విరివిగా పండిస్తారు. టీ ఆకుల్ని చదివే కళని టాస్సోగ్రఫీ అంటారు. 4వ శతాబ్దంలో ఒక చైనా వైద్యుడు మెదట టీ డికాక్షన్ తయారు చేస్తే 15వ శతాబ్దంలో దీనికి పాలు, చక్కెర కలిపి నాగరిక ప్రపంచంలోటీ త్రాగడం, ఫ్యాషన్‌గా అలవాటుగా మారింది. దేశాన్ని, ప్రాంతాన్ని బట్టి టీలోని ఇతర రకాలు. ఇవి చాలా పాపులర్ చెందినవి. తేయాకుని నీటిలో మరిగించి వచ్చిన ద్రావకాన్ని 'తేనీరు' అంటారు.

**ఆరోగ్య ప్రయోజనాలు :** దీనిలో 21% ఫ్లోరైడ్ తక్కువగా ఉండడం వల్ల దంతాలు, ఎముకలు ధృఢపడేందుకు సహాయపడుతుంది. దీని వల్ల దంతక్షయం, ఎనామిల్ (పంటిపైపొర) దెబ్బతినదు. టీలోని ఫేవనాయిడ్స్ గుండె ఆరోగ్యవంతంగా పనిచేయడానికి పనికొస్తాయి. రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. ఎల్ థయానైన్ ఒత్తిడిని తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. ఆంటీ ఆక్సిడెంట్స్ కేన్సర్ రాకుండా చేస్తుంది. లివర్, రొమ్ము, ప్రోస్టేట్ కొలోరెక్టల్ కేన్సర్ రాకుండా కాపాడుతుంది. కేన్సర్ కారకాల్ని తగ్గిస్తుంది కణాలకి హాని కల్గించే ఫ్రీరాడికల్స్‌ని తగ్గిస్తుంది. పాడైన జీవకణాల్ని ఉత్తేజపరుస్తుంది. జీర్ణాశయ, లివర్ వ్యవస్థల పనితీరు మెరుగుపరు స్తుంది. ట్యూమర్స్ కల్గించే ఎంజైమ్స్‌ని తటస్థపరు స్తుంది. ఆంటి ఇన్‌ఫ్లమేటరీగా శ్వాస మార్గాల్ని శుభ్రపరు స్తుంది. షుగర్ వ్యాధిగ్రస్తుల్లో గ్లైసిమిక్ రెస్పాన్స్‌ని నియంత్రిస్తుంది డయాబేటిక్ రిస్కుని తగ్గిస్తుంది. బ్యాడ్ కలెస్ట్రాల్‌ని తగ్గించి కారిడయో వాస్కు లార్ హెల్త్‌ని ఇంప్రూవ్ చేస్తుంది. స్ట్రోక్, గుండె జబ్బులు తగ్గుతాయి. ఫ్లూ జ్వరాలు, వైరల్ ఫీవర్స్ త్వరగా రావు. డిప్రెషన్, అలసట రానీయదు. ఒత్తిడి, ఆందోళన తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్. బ్లడ్ ప్రెషర్‌ని తగ్గిస్తుంది. బాడీపెయిన్స్‌ని తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్తి అపానవాయువుల్ని, ఇరిటబుల్ బవెల్‌సిండ్రోమ్‌ని తగ్గిస్తుంది గట్‌హెల్త్‌ని కాపాడుతుంది. తలనొప్పి, మైగ్రేన్, పార్కిన్సన్, ఆల్జీమర్స్ డిసీజ్‌ని తగ్గిస్తుంది. బాక్టీరియా, వైరస్‌ల నుంచి కాపాడి రక్షణ వ్యవస్థని పటిష్టపరిచి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. నీటిద్వారా వచ్చే ఇన్ఫెక్షన్స్‌ని తగ్గిస్తుంది. జలుబు, దగ్గుల్ని తగ్గిస్తుంది. బహిష్టు సమయంలో వచ్చే కడుపునొప్పి, నడుంనొప్పిని తగ్గిస్తుంది. ప్లేగువ్యాధి, ఎలర్జీలు తగ్గి రక్త ప్రసరణని ఇంప్రూవ్ చేస్తుంది. చర్మ, కేశ సౌందర్యానికి మంచిది. చర్మం ముడతలు పడకుండా అకా వ్యార్ధక్యాన్ని తగ్గిస్తుంది. కెఫిన్‌క్రాష్‌ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఆంటి ఆక్సిడెంట్స్ కెఫిన్ శోషణని నెమ్మదించేలా చేస్తాయి.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# 'కర్మాఖ్య' ట్రైలర్ అద్భుతంగా ఉంది : లేడీ సూపర్ స్టార్ విజయశాంతి



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న థ్రిల్లింగ్ 'కర్మాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ PVT LTD బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. జూలై 31న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ... ఈ సినిమా టైటిల్ నాకు చాలా నచ్చింది. మొదట ఖకామాఖ్యఖ అనే టైటిల్ చెప్పినప్పుడు చాలా పవర్‌ఫుల్‌గా అనిపించింది. కామాఖ్య అమ్మవారు పవర్ ఫుల్. ఖచ్చితంగా విజయం సాధిస్తుందని అనుకున్నాను. మధు యాష్కీ మాట్లాడుతూ... లేడీ సూపర్ స్టార్ విజయశాంతిఈ కార్యక్రమానికి వచ్చి బ్లెస్సింగ్స్ అందించడం నిజంగా ఈ టీమ్ మొత్తానికి గొప్ప ప్రోత్సాహం. ఈ సినిమా చాలా ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. నేను సినిమాలను తరచుగా చూస్తుంటాను. నాకు సినిమా మంచి కాలక్షేపం. మంచి సినిమా వస్తే తప్పకుండా చూడాలని పిస్తుంది. 'కర్మాఖ్య' ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. దర్శకుడు అభినయ కృష్ణకు, టీమ్ మొత్తానికి ఆల్ ది వెరీ బెస్ట్. దర్శకుడు అభినయ కృష్ణ మాట్లాడుతూ... మా లేడీ సూపర్ స్టార్ విజయశాంతికి ధన్యవాదాలు. 'కర్తవ్యం' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. ఆమె చిత్రాలు నాకు ఎంతగానో స్ఫూర్తినిచ్చాయి. అలాగే మధు యాష్కీ గారికి కూడా ధన్యవాదాలు. మీ అందరికీ ట్రైలర్ నచ్చడం చాలా ఆనందంగా ఉంది.సమైరా మాట్లాడుతూ... విజయశాంతి మేడమ్‌కి థ్యాంక్యూ. వారు మా సినిమా కార్యక్రమానికి వచ్చి మమ్మల్ని బ్లెస్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా తొలి సినిమా. నా తొలి ట్రైలర్ లాంచ్ కూడా. అందుకే ఇది నాకు చాలా స్పెషల్ మూమెంట్. నటి కావాలనేది నా కల. అది ఈ సినిమాతో నెరవేరినందుకు చాలా ఆనందంగా ఉంది.

# 'అబ్జెక్షన్ మై లార్డ్' ట్రైలర్ విడుదల



వినూత్నమైన కంటెంట్‌తో అన్నీ వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ అందరి హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకున్న మోస్ట్ పాపులర్ ఒటీటీ ఫ్లాట్‌ఫామ్ జీ5 నుంచి మరో ఒరిజినల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే అబ్జెక్షన్ మై లార్డ్. శ్రీకాంత్, అనన్యశర్మ, ముఖేష్ రుషి, స్నేహాల్, సమీర్ ప్రధాన పాత్రధారు లుగా నటించారు. 'నోటరీ పరశురాం' ట్యాగ్ లైన్. ఈ సిరీస్ ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు.సంతోష్ అయ్యప్పన్ దర్శకత్వంలో డ్రీమ్ హౌస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్‌కుమార్ ఆకెళ్ల ఈ సిరీస్‌ను రూపొందించారు. 7 ఎపిసోడ్స్‌తో ఎమోషనల్ కోర్ట్ రూమ్ డ్రామాగా రూపొందిన ఈ ఒరిజినల్ జూలై 31 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. కోర్ట్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ ట్రైలర్‌ను గమనిస్తే..ఓ లేడీ వాయిస్‌తో ట్రైలర్ మొదలవుతుంది.. ఆయన ప్రాబ్లెమ్ ఏంటి సర్? అని యంగ్ లేడీ లాయర్ అనన్య శ్రీకాంత్ గురించి మరో లాయర్‌ను అడుగుతుంది. దానికి ఆయన ప్రాబ్లమ్ కేసు గురించి కాదు..ప్లేస్ గురించి.. ఆయన ప్రాణం పోయినా ఏ బ్లాక్ వైపు వెళ్లద్దు అని సమాధాన మిస్తాడు. మరో లాయర్ మాట్లాడు తాడు. నా 20 ఏళ్ల సర్వీసులో ఆ నోటరీని ఈ కోర్టులో ఎప్పుడూ చూడలేద్దు అంటాడు.ఈ క్రమంలోనే లాయర్ వేషధారణలోని శ్రీకాంత్ పాత్రకు సంబంధించిన కొన్ని సీన్స్‌ను చూపిస్తారు.తర్వాత సీన్‌లో కనిపించకుండా పోయిన కూతురు సమీర కోసం కోర్ట్ ప్రాంగణంలో నారాయణ అనే వ్యక్తి ఆత్మాహుతి చేసుకుం టాడు. దాంతో కోర్టులోని వారందరూ షాక వుతారు. నిజానికి నారాయ ణది సూసైడే కాదు మర్డర్ అంటుంటారు అనే విష యాలు తెలుసు కోవాలంటే.. అబ్జెక్షన్ మై లార్డ్ ఒరిజినల్ చూడా ల్సిందే నంటున్నారు మేకర్స్. ట్రైలర్‌తో సిరీస్‌పై అంచనాలు పెరిగాయి.

# తెర

## VenkyAnil5 ( NkrAR2)తొలి షెడ్యూల్ పూర్తి



విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న VenkyAnil5 ( NkrAR2) చిత్రం కోసం జతకట్టారు. 'షైన్ స్క్రీన్స్' బ్యానర్‌పై సాహు గారపాటి భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. ఈ సినిమా తొలి షెడ్యూల్ విజయవంతంగా పూర్తైంది. ఈ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్‌లో నిర్మించారు. వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, కీర్తి సురేష్ కృతి శెట్టి షూటింగ్‌లో పాల్గొన్నారు.ఈ షెడ్యూల్‌లో కీలకమైన టాకీ పార్ట్‌తో పాటు ఓ అద్భుతమైన పాటను చిత్రీకరించారు. చాలా ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కించారు. ఈ ఎపిసోడ్స్ సినిమాలో హైలైట్‌గా నిలవను న్నాయి. ఇప్పటికే విడుదల చేసిన కళ్యాణ్ రామ్ పోస్టర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే అనిల్ రావిపూడి తనదైన క్రియేటివ్ ప్రమోషన్స్ ఇప్పటికే అంచనాలు పెంచారు. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తుండగా, కల్యాణ్ రామ్ సరసన కృతి శెట్టి నటిస్తోంది.ఈ చిత్రానికి బలమైన సాంకేతిక బృందం పని చేస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటింగ్, ఎ.ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

# ఆగస్ట్ 1న 'రక్త చరిత్ర 2' రీ రిలీజ్



హీరో సూర్య బర్త్ డే సందర్భంగా రిలీజ్ అయిన ట్రైలర్ .మాఫియా, హారర్, సస్పెన్స్ చిత్రాలను తీయడంతో పాటు యథార్థ ఘటనల నేపథ్య చిత్రాలను తెరకెక్కించడంలో రామ్ గోపాల్ వర్మది ఓ ప్రత్యేక శైలి. ఒకప్పుడు రాయలసీమ ఫ్యాక్షనిజంలో బద్ధ శత్రువులైన రెండు వేర్వేరు గ్రూపులకు చెందిన పరిటాల రవి, మద్దెల చెరువు సూరిలకు సంబం ధించిన యథార్థ ఘటనల ఆధారంగా రామ్ గోపాల్ వర్మ గతంలో 'రక్త చరిత్ర' చిత్రాన్ని రెండు పార్ట్ లుగా తెరకెక్కించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎలాంటి ఒత్తిడులు, భయాలకు లొంగకుండా రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు సంచలనం సృష్టించాయి. నటీ నటులు తమ, తమ పాత్రలలో ఒదిగిపోయిన విధానం, రామ్ గోపాల్ వర్మ టేకింగ్ , అప్పట్లో ఆయన ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీ ఈ చిత్రాలకు ఆయువు పట్టుగా నిలిచాయి. ఈ రెండు పార్ట్ చిత్రాలు ఒకే ఏడాది అనగా 2010లో వరుసగా విడుదలైన విషయం గుర్తుండే ఉంటుంది. దాదాపు 16 ఏళ్ల తర్వాత రక్త చరిత్ర పార్ట్1 చిత్రాన్ని ఇటీవలే రీ రిలీజ్ చేయగా...హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో మంచి స్పందన రావడంతో ఇప్పుడు రక్త చరిత్ర పార్ట్2 చిత్రాన్ని ఆగస్ట్ 1న థియేటర్స్‌లో రీ రిలీజ్ చేయబోతున్నారు. వివేక్ ఒబెరాయ్, సూర్య, రాధికా ఆప్టే, ప్రియమణి ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రంలో రక్తసిక్త వర్ణమైన తరతరాల రక్తచరిత్ర అంటూ సాగే నేపథ్య గీతంతో పాటు కత్తులతో సావాసం నెత్తుటితో సమాప్తం అనే మరో పాటతో కలుపుకుని కథానుసారం సందర్భానుసారమైన రెండు పాటలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయమని చాలా రోజులుగా ప్రేక్షకులు కోరుతుండటంతో పాటు నేటితరం యూత్ కు కూడా వాస్తవిక కథతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని చూపించాలనే ఉద్దేశ్యంతో రామ్ గోపాల్ వర్మ రీ రిలీజ్ చేయాలని నిర్ణయించారు.

# '35 చిన్న కథ కాదు'కు ఉత్తమ బాలల చిత్రంగా జాతీయ అవార్డు రావడం సంతోషం:



నందకిశోర్ 2024 సంవత్సరానికి గాను '35 చిన్న కథ కాదు' చిత్రం ఉత్తమ బాలల చిత్రం విభాగంలో జాతీయ పురస్కారానికి ఎంపికైంది. అలాగే ఈ చిత్రంలో నటించిన అరుణ్‌దేవ్ పోతుల ఉత్తమ బాలనటుడు విభాగంలో జాతీయ అవార్డు సొంతం చేసుకున్నారు. 2024లో విడుదలైన '35 చిన్న కథ కాదు' చిత్రంలో నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వ దేవ్ ప్రధాన పాత్రలు పోషించారు. నందకిశోర్ ఈమాని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సృజన యర్రబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిం చారు. దర్శకుడు నందకిశోర్ మాట్లా డుతూ... 2018లో 35 చిన్న కథ కాదు ఒక ఆలోచనతో మొదలైంది. 2026కి ఇక్కడివరకు వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు పడిన కష్టం, దాన్ని దాటుకుని వచ్చిన అనుభవం... కాలం గడిచే కొద్దీ మధుర జ్ఞాపకంగా మారు తుంది. ఇక్కడివరకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉంది. హీరో విశ్వదేవ్ మాట్లా డుతూ... సురేష్ బాబుకి, స్పిరిట్ మీడియాకు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రెండు సంవత్సరాల తర్వాత కూడా ఈ సినిమా గురించి ఇంతగా మాట్లాడు కుంటున్నారు అంటే, 35 చిన్న కథ కాదు చేసిన మ్యాజిక్ అది. నందకిశోర్ ఆలోచనతో మొదలైన ఈ ప్రయాణం ఈరోజు ఢిల్లీ వరకు వెళ్లింది. దర్శకుడు సజీవ్ మాట్లాడుతూ... మా సినిమా టీమ్ అందరికీ ఇది చాలా ప్రౌడ్ మూమెంట్.చైల్డ్ ఆర్టిస్ట్ అరుణ్ దేవ్ మాటా డుతూ... ఈరోజు చాలా ఆనందంగా ఉంది. నా తొలి సినిమాలోనే మోస్ట్ సీనియర్ భాగ్యరాజ్, గౌతమి మేడంతో కలిసి నటించడం చాలా హ్యాపీగా అనిపించింది. జాతీయ అవార్డు రావడం మరింత ఆనందంగా ఉంది. అందరికీ థ్యాంక్యూ సో మచ్.

# 'శ్రీ విష్ణు Xశ్రీరామ్ అబ్బరాజు2' లో సాక్షి మడోల్కర్



హిలేరియస్ బ్లాక్‌బస్టర్ సామజవరగమనను అందించిన తర్వాత కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి జతకట్టారు. ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్‌ను షేర్ చేశారు. ఈ చిత్రంలో సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమెకు టీమ్‌లోకి వెల్‌కమ్ చెబుతూ విడుదల చేసిన వీడియోలో షూటింగ్ స్పాట్‌లోని ఫన్ వైబ్‌ను చూపించారు. టీమ్ మొత్తం సరదాగా గడిపిన మూమెంట్స్‌తో ఈ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'శ్రీ విష్ణు Xరామ్ అబ్బరాజు 2 కంప్లీట్ డిఫరెంట్ స్టయిల్ లో కొత్త కథాంశంతో కూడిన ఫ్రెష్ స్క్రిప్ట్. కాన్సెప్ట్, హైవోల్టేజ్ హ్యూమర్ ఎక్కువగా వుండే కథనంతో, ఈ చిత్రం నాన్‌స్టాప్ వినోదాన్ని అందించబోతోంది.నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బలమైన తారాగణం, టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది.సామజవరగమనకి పని చేసిన రైటర్స్ భాను భోగవరపు, నందు సావిరిగణ మరోసారి స్క్రిప్ట్ రాయడానికి చేతులు కలిపారు. వారి కొలాబరేషన్ మరో మెమరబుల్ మూవీని అందించబోతోంది. త్వరలో మేకర్స్ మిగతా వివరాలు తెలియజేస్తారు.

25vzm15:25vzm15.qxd 24-07-2026 22:57 Page 1



## రూ.223.72 కోట్ల ఆదాయం వచ్చింది



బొబ్బిలి, జూలై 24, ప్రభాతవార్త:

2025 – 26 ఆర్థిక సంవత్సరం రూ. 22 3.72 కోట్ల రెవెన్యూ వచ్చిందని పోస్టల్ విశాఖ రీజియన్ అధికారి వివిఎస్ జె శంకర్ తెలియజేశారు. బొబ్బిలి హెడ్ పోస్ట్ ఆఫీస్ శుక్రవారం సందర్శించారు. వచ్చిన కస్టమర్లతో మాట్లాడి మా పోస్టల్ శాఖ పనితీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ సిబ్బందికి మరింత ప్రజలకు చేరువయ్యే విధంగా మీ యొక్క పనితీరు ఉండాలని ఆదేశించారు. మెయిల్ ఆపరేషన్ ద్వారా 3.93 కోట్ల సాధించమన్నారు. పి ఎల్ ఐ ఆర్ పి ఎల్ ఐ ద్వారా9.91 రూ. కోట్ల రూపాయలు రెవెన్యూ సాధించమన్నారు. 121 ఆధార్ సెంటర్ ద్వారా 88 539 ట్రాన్సక్షన్ చేయడం జరిగిందన్నారు. ఇంకా అదనంగా పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. డివిజనల్ స్థాయిలో ఇన్సూరెన్స్ అత్యధిక పాలసీలు చేసిన వారికి ఘనంగా సన్మానించారు. పార్వతీపురం డివిజనల్ సూపర్ ఇండెంట్ 141000 పాలసీలు చేసి ప్రతిభ కనపరిచారు అన్నారు. 60 కోట్లు కొత్త ఇన్సూరెన్స్ పాలసీలు చేసి నందు గాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్యనారాయణ బాబూరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## భూమి నుంచి భవిష్యత్ వరకు

### భోగాపురం విమానాశ్రయంపై విస్తృత ప్రచార కార్యక్రమం
### అనుసంధాన యాత్రను విజయవంతం చేయాలని జేసీ పిలుపు

విజయనగరం, (భోగాపురం), జూలై 24:

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా "భూమి నుండి భవిష్యత్ వరకు" అన్న పేరుతో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్ ఆదేశించారు. ఇందులో భాగంగా "మన ఎయిర్ పోర్ట్ – మన భవిష్యత్" నినాదంతో శనివారం నిర్వహిస్తున్న భోగాపురం విమానాశ్రయ అనుసంధాన యాత్ర ను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ 25వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటలకు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకు కనెక్టివిటీ యాత్ర వాహనాల ర్యాలీ ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆగష్టు 1వ తేదీన ప్రధానమంత్రి ప్రారంభించనున్నారని ఈ సందర్భంగా "భూమి నుండి భవిష్యత్ కొరకు" ప్రచార కార్యక్ర మంలో భాగంగా "మన ఎయిర్ పోర్ట్ – మన భవిష్యత్" నినాదంతో శనివారం నిర్వహిస్తున్న ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ వేడుకలో భాగంగా ఫ్లైట్ వాల్ ఏర్పాటు చేయాలని, భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రధాన అంశంతో పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్, ప్రసంగ పోటీలు నిర్వహించాలని, యువతకు ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. పర్యాటక ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, థీమ్ ను ప్రచారం చేసే బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, యాత్రను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, డి ఐ పి ఆర్ ఒ గోవిందరాజులు, డి ఇ ఇంద్రావతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, ట్రైబల్ వెల్ఫేర్, టూరిజం, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గురువుబిల్లిలో మెగా పిటిఎం 4.0

మెరకముడిదాం, జూలై 24, ప్రభాత వార్త :



మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పీటీఎం 4.0 ను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గరుగుబిల్లి గ్రామంలో ప్రధానోపా ధ్యాయులు ఆదినారాయణ మూర్తి మరియు ఎం. పి. పి. స్. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. పార్వతీశం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పి.టి.ఎం 4.0కు తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎం పి టీ సీ. చంద్ర చిరంజీవి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు లీప్ యాప్ డౌన్లోడ్ చేసుకుని తమ పిల్లల ప్రగతిని పరిశీలించుకోవాల్సిందిగా సూచించారు. లీప్, దీక్ష యాప్ వల్ల ప్రయోజనాలను ప్రధానోపాధ్యాయులు వివరించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం మరియు పరిశుభ్రత గూర్చి వివరించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తన, చెడు స్నేహాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావలసిందిగా కోరారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం చేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నవోదయలో భూఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం

శృంగవరపుకోట,జూలై24, ప్రభాతవార్త :

మండలంలోని కిల్తంపాలెం నవోదయ స్కూల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల స్థాయి భూఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి పి.నిర్మల పాల్గొని నేల ఆరోగ్యం,భూసంరక్షణ,నేల ఆరోగ్య ప్రాముఖ్యత,నేల నమూనా సేకరణ విధానం ఎస్ హెచ్సీ పోర్టల్,ఎస్ హెచ్సీ మొబైల్ యాప్ పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.వ్యవసాయ అధికారి కెజి. హర్షలత నేల నమూనా సేకరణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బి.కేశవ ప్రసాద్,సైన్స్ ఉపాధ్యాయులు ఎం.సురేష్,వ్యవసాయ సహాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని కులాలు వర్గాలకు సామాజిక న్యాయం జరగాలి

### ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట,జూలై24,ప్రభాతవార్త :

రాజకీయాల్లో అన్ని కులాలు వర్గాలకు సమానంగా సామాజిక న్యాయం జరగాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.శుక్రవారం ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ రఘురాజు అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు,కుల సంఘ నాయకులు,రాజకీయ విశ్లేషకులు, పెద్దలతో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై సామాజిక న్యాయం-అందరికీ అవకాశం అనే దానిపై రౌండ్ టేబుల్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్నో ఏళ్లుగా వారసత్వ రాజకీయాలు నడుస్తున్నాయని వాటికి స్వస్తి పలకాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రస్తుతం కుల గణన అంశం బాగోలేదని బీసీ,ఓసీ,ఎస్సీ,ఎస్టీ అని పైపైనే మాత్రమే ఇస్తున్నారని బీసీలలో ఎన్నో అంతర్గత కులాలు ఉన్నాయని వాటి అధికారికంగా బయటకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.నేడు ఎన్నో కులాల్లో సమర్ధవంతమైన నాయకులు,విద్యా వేత్తలు ఉన్నప్పటికీ వారికి తగిన గుర్తింపు లేదన్నారు.వచ్చేనెల ఆగష్టులో నియోజకవర్గ స్థాయిలో సామాజిక న్యాయం కోసం విశృతస్థాయి సమావేశం నిర్వహించేందుకు మీ అభిప్రాయాలను తెలపాలని ఆయన కోరారు.దీంతో పలు పార్టీల ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ అభిప్రాయానికి మద్దతు తెలిపారు.సామాజిక న్యాయం కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఏకతాటిపై నిలుద్దామని వాగ్దానం చేశారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ, జూలై 24, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ పరిధిలో 11కేవీ దుగ్గేరు ఫీడర్‌లో ఆర్ డి ఎస్ ఎస్ పనులు నిర్వహిస్తున్న కారణంగా ఫీడర్ పరిధిలో ఉన్నటువంటి సరాయివలస , తురుమామిడి, కోన, గోపాలపురం, దబ్బగడ్డ, శాంతేశ్వరం ,డబ్బురువలస, బంగారువలస, కొండ బుచ్చంపేట తదితర గ్రామాలకు శనివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ రామ నాయుడు వెల్లడించారు. వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## 27,28 తేదీల్లో గరివిడి పశువైద్య కళాశాల తనిఖీ



గరివిడి, జూలై 24, ప్రభాత వార్త:

గరివిడి పశువైద్య కళాశాల ను ఈ నెల 27,28 తేదీల్లో వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(న్యూ ఢిల్లీ) బృందం తనిఖీ నిర్వహించనుంది. గరివిడి పశు వైద్య కళాశాల ప్రారంభమై ఆరేళ్ళ గడిచినా కళాశాల కు పశు వైద్య మండలి అనుమతులు మంజూరు కాలేదు.మౌలిక సౌకర్యాలు లేమి, అవసరం మేరకు ప్రొఫెసర్లు లేకపోవడం ,తదితర కారణాలు నేపథ్యంలో ఇక్కడ కళాశాలకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులు మంజూరు కాలేదు. ఇంటర్ షిప్ కి వెళ్లే గరివిడి పశు వైద్య విద్యార్థులు వి సి ఐ అనుమతులు ఉన్న గన్నవరం, తిరుపతి, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల కు వెళ్లి అక్కడ చదివి నట్లు సర్టిఫికేట్ లు ఇంత కాలం పొందుతున్నారు. గత ఆరేళ్ళు లో పలుమార్లు వి సి ఐ బృందం గరివిడి పశువైద్య కళాశాల ను తనిఖీ నిర్వహించి అనుమతులు నిరాకరించిన విసిఐ బృందం ఈ నెల 27,28 తేదీల్లో నిర్వహించే తనిఖీ లోనైనా అనుమతులు మంజూరు చేస్తుందో లేదోనని విద్యార్థులు ఆసక్తిగా నిరీకిస్తూ ఉన్నారు.

## ఘనంగా పూర్ణాహుతి

### -ముగిసిన వారాహి అమ్మవారి నవరాత్రులు



నెల్లిమర్ల, జూలై 24 ప్రభాతవార్త :

పట్టణంలోని బృందావన్ వ్యాలీ లేఅవుట్లో ఉన్న శ్రీ వారాహి అమ్మవారి సన్నిధిలో పూర్ణాహుతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడి అమ్మవారి పీఠంలో గత తొమ్మిది రోజులుగా గుప్త నవరాత్రులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఉత్సవాల ముగింపు సందర్భంగా అర్చకులు సంతోష్ కుమార్ శర్మ పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరిపించారు. దీనికి ముందు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన జరిపించారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 4200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

కురుపాం,జూలై 24, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఒడిస్సా పోలీసుల సహకారం తో సంయుక్త దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు . శుక్రవారం నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా ఎక్సైజ్ పార్వతీపురం టాస్క్ ఫోర్స్ ఏ ఇ ఎస్. ఎ సంతోష్ ఆధ్వర్యం లో ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన సందుబడి మరియు తంబలబాయు గ్రామాలలో ఒడిస్సా పోలీస్ అధికారులతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించగా నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 4,200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### టూరిజం డైరెక్టర్ సుధారాణి



శృంగవరపుకోట,జూలై24,ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి తెలిపారు.శుక్రవారం మండలంలోని బొడ్డవర ప్రభుత్వ ప్రాధమికోన్నత పాఠశాలలో మెగా పెరెంట్-టీచర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుధారాణి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.విద్యా శాఖామంత్రి లోకేష్ బాబు నాయకత్వంలో ప్రయివేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.మాజీ సర్పంచ్ ఇందుకూరి దేవరాయలు,టీడీపీ నాయకులు ఇందుకూరి శ్రీనురాజు,పెద్దలు రవీంద్ర ప్రసాద్,కేత వీరన్నలు మాట్లాడుతూ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయులు బృందం బాధ్యతయుతంగా పనిచేస్తూ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమం అనంతరం ప్రతీ క్లాసులో బాగా చదివిన విద్యార్థులలో ఇద్దరకు బహుమతులు అందజేశారు.అలాగే తల్లిదండ్రులుకు కుర్చీ ఆటలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.కార్యక్రమలన్నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందుకూరి అశోక్ రాజు ఆధ్వర్యంలో జరిగాయి.ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతుల వెల్లువ




గరివిడి, జూలై 24, ప్రభాత వార్త:

గరివిడి మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వినతుల వెల్లువెత్తాయి. మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు వేర్వేరు సమస్యల పై 54 వినతులు పీజీఆర్ ఎస్ కి అందించారు. కొండ పాలెం పంచాయతీ రామేశ్వర కాలనీ లో శిథిలావస్థకు చేరిన బడి గది పునర్నిర్మాణం చేపట్టాలని,వాటర్ ట్యాంక్ ,మోటార్ల మరమ్మతులు చేపట్టాలని తదితర సమస్యల పై స్థానిక దేశం నాయకులు శీరపు శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, పాకలపాటి వర్మ రాజు, వట్టిగల సత్యం,తూట శ్రీను తదితర దేశం నాయకులు కోరారు. వెదుళ్ళవలసలో శిథిలావస్థకు చేరిన మంచి నీటి పథకం స్థానంలో కొత్త పథకానికి శ్రీకారం చుట్టాలని బిజెపి నాయకులు మన్నెపురి శ్రీనివాసరావు తదితరులు వినతులు ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కార వేదికగా నిలిచే పి జిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిపి పైల బలరాం, ఎంపిపి మీసాల విజయ లక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు లు కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు, డెప్యూటీ ఎంపిడిఓలు ఎల్ .పుష్పాంజలి, ఎస్.నాగ మణి,ఆర్ ఐ కె.అచ్చుత రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సంబరంగా మెగా పిటీఎం

నెల్లిమర్ల, జూలై 24:



మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ శుక్రవారం మెగా పిటిఎం 4.0 సంబరంగా జరిగాయి. మండల విద్యాశాఖ అధికారి 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి సతివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల విద్యాశాఖ అధికారి 2 సిద్ధాంతం త్రినాధరావు పారసాం ఉన్నత పాఠశాలలోనూ జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. సతివాడ ఆదర్శ పాఠశాలలో మెగా పేటీఎం వేడుకగా జరిగింది. ప్రిన్సిపాల్ ఏ. పద్మలత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గడచిన విద్యా సంవత్సరం ఇంటర్, టెన్త్ పరీక్షల్లో ఉత్తమ మాటలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకుంది.కార్యక్రమంలో పి ఎం సి కమిటీ చైర్మన్ కెల్ల సత్తిబాబు, గ్రామ పెద్దలు చింతపల్లి శ్రీనివాసరావు,ఆల్తీ నల్లిబాబు, బెనర్జీ, కరుమజ్జి గోవిందరావు, రామచంద్ర, కోరాడ శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కొండగుంపాం లో జరిగిన కార్యక్రమం లో పి ఎ సి ఎస్ డైరెక్టర్ పతివాడ గోవిందరావు పాల్గొని ప్రసంగించారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి.

## ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటకు దీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



పార్వతీపురం, జూలై 24, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్య మైన విద్యను అందించి, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థల కు దీటుగా తీర్చిదిద్దడమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలం నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలు, మధ్యాహ్న భోజన వంటశాల, ఇతర మౌలిక వసతులను పరిశీలిం చి, విద్యార్థుల అభ్యాస పరిస్థితులు, పాఠశాల అవసరాలపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడు తూ విద్యా రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ప్రపంచ స్థాయి విద్య అందించాలనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి లోకేష్ చారిత్రాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు.

## ఘనంగా రథయాత్ర మహోత్సవం

బలిజిపేట జూలై 24 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా రథయాత్ర మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో జగన్నాథ్ స్వామి బలబద్ధుడు సుభద్ర దేవి సమేత స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకు న్నారు. అనంతరం యాత్రలో త్రినాల మహోత్సవం ఎంతో అంగరంగ వైభవంగా ధర్మకర్త శ్రీకాంత్ ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అధిక సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై కే. రాజేష్ తెలిపారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడడమే మా జేయమని తెలిపారు.


LICHFL LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్.ఐ.సి. ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం - 530004. ఫోన్ : 0891-2746480

(రూల్ 8 (1) స్వాధీనతా ప్రకటన U/s.13(4) SARFAESI చట్టం 2002 ప్రకారం
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సదరు చట్టంలోని రూల్ (3) యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీ చేసినారు దిగువ పేర్కొనబడిన బకాయి సొమ్ము సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరడమైనది.

1) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి చరలక్ష్మి యడ్ల మరియు శ్రీ అప్పల నాయుడు యడ్ల
లోన్ ఖాతా నెం.: 720200000471-720200001525 (ఏరియా ఆఫీస్ : విజయనగరం), డిమాండ్ నోటీసు తేది: 17.04.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 22.07.2026, బకాయి మొత్తం : తేది.15.04.2026 నాటికి రూ.11,81,240.10 పై. (అక్షరాల పదకొండు లక్షల ఎనభై ఒక వేల రెండు వందల నలభై రూపాయల పది పైసలు మాత్రమే) తేది.16.04.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు : ఐటెమ్ నెం.1: విజయనగరం, కుకలమెట లక్ష్మీ పురం అగ్రహారం అలియాస్ కె.ఎల్.పురం, టి.డి.నెం.984, పాత సర్వే నెం.88 పార్టు, ఆర్ ఎస్.నెం.172/7లోని 125 చ॥గ॥లు లేదా 104.41 చ॥మీ॥లు స్థలం. హద్దులు: తూర్పు: కోరాడ బాబ్జీ మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: కాకర్లపూడి వెంకటనరసింహరాజు గారి ఆస్తి, పడమర : భూపతిరాజు సత్యనారాయణరాజు గారి ఆస్తి, ఉత్తరం : మండల పెద్ద సూర్యనారాయణ గారి ఆస్తి. ఐటెమ్ నెం.2: విజయనగరం, కుకలమెట లక్ష్మీ పురం అగ్రహారం అలియాస్ కె.ఎల్.పురం, టి.డి.నెం.984, పాత సర్వే నెం.88 పార్టు, ఆర్ ఎస్.నెం.172/7లోని 28.16 చ॥గ॥లు లేదా 23.65 చ॥మీ॥లు స్థలం. హద్దులు: తూర్పు: భూపతి సత్యనారాయణ రాజు గారి ఆస్తి, దక్షిణం: కాకర్లపూడి వెంకటనరసింహరాజు గారి ఆస్తి, పడమర : లంక అప్పారావు మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : మండల పెద్ద సూర్యనారాయణ గారి ఆస్తి. కంబైన్డ్ షెడ్యూల్ & హద్దులు: విజయనగరం మున్సిపాలిటీ, కుకలమెట లక్ష్మీ పురం అగ్రహారం అలియాస్ కె.ఎల్.పురం, టి.డి.నెం.984, పాత సర్వే నెం.88 పార్టు, ఆర్ ఎస్.నెం.172/7లోని 148 చ॥గ॥లు లేదా 123.67 చ॥మీ॥లు స్థలం హద్దులు: తూర్పు: కోరాడ బాబ్జీ గారి ఆస్తి, దక్షిణం: 10 అ॥ల వెడల్పు దారి, పడమర : లంక అప్పారావు గారి ఇల్లు, ఉత్తరం : మండల పెద్ద సూర్యనారాయణ గారి ఆస్తి.

2) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ కొండ కామరాజు & శ్రీమతి కొండ మోహిని, వీరిద్దరి చిరునామా: ఇ/126/3, టైప్-1, పలాస, రైల్వే క్వార్టర్స్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532221. వేరొక చిరునామా: డి.నెం.2-1-106, వార్డు నెం.2, పద్మనాభపురం, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532221
లోన్ ఖాతా నెం.: 720200000876 (ఏరియా ఆఫీస్ : విజయనగరం), డిమాండ్ నోటీసు తేది: 21.04.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 22.07.2026, బకాయి మొత్తం : తేది.21.04.2026 నాటికి రూ.12,69,801.72 (అక్షరాల పన్నెండులక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఒక్క రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) తేది.22.04.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు :షెడ్యూల్-ఎ ఆస్తి: విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, విజయనగరం మున్సిపాలిటీ, ధర్మపురి, సర్వే నెంలు.37/1, 37/2, 37/3, 37/4, 37/5, 37/6, 37/8, 37/9, 37/10, 37/11 మరియు 37/12లోని మొత్తం 8876 చ॥గ॥లు లేదా 7420.336 చ॥మీ॥ల విస్తీర్ణంల భూమి అందు 21 చ॥గ॥లు లేదా 17.55 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం. హద్దులు: తూర్పు: ఎస్.నెం.35 భూమి, దక్షిణం: ఎస్.నెం.37/7 నల్లా, పడమర : ఎస్.నెం.50 భూమి, ఉత్తరం : ఎస్.నెం.36 భూమి.
షెడ్యూల్-బి ఆస్తి: పైన పేర్కొన్న షెడ్యూల్ బిలో "వసంత్ విహార్ అపార్ట్‌మెంట్స్", 5వ అంతస్తులోని 450 చ॥అ॥లు (40.905 చ॥మీ॥లు) ప్లింత్ ఏరియా, 190 చ॥అ॥లు కామన్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.ఇ-503. 5వ అంతస్తులోని ఇ 503కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.ఇ504, పడమర: ఫ్లాట్ నెం.ఇ-502, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : 6'6" కారిడార్.

3) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ సోమశేఖర్ బాదంపూడి మరియు శ్రీమతి శ్రీ లలితా బాదంపూడి.
లోన్ ఖాతా నెం.: 7003020002065 (ఏరియా ఆఫీస్ : విజయనగరం), డిమాండ్ నోటీసు తేది: 15.04.2026
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 22.07.2026, బకాయి మొత్తం : తేది.15.04.2026 నాటికి రూ.41,75,469.20 (అక్షరాల నలభై ఒక లక్షల డెబ్బై అయిదు వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయల ఇరవై పైసలు మాత్రమే) తేది.16.04.2026 నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలెను. (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో మినహాయించబడును).
స్థిరాస్తి వివరములు: విజయనగరం జిల్లా, విజయనగరం జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు (ఆర్.ఓ), విజయనగరం కార్పొరేషన్, జమ్మునారాయణపురం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.49/1లోని 205 చ॥గ॥లు విస్తీర్ణంల స్థలం అందు 51.25 చ॥గ॥లు లేదా 42.85 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "శ్రీ రమణ ఎన్‌క్లేవ్", రెండవ అంతస్తులోని 1450 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్‌పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.10. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1307/2021, తేది: 22.02.2021 ప్రకారం హద్దులు: తూర్పు: ప్లాటు నెం.11 ఖాళీ స్థలం. దక్షిణం: ప్లాటు నెం.22 ఖాళీ స్థలం, పడమర : ప్లాటు నెం.9 ఖాళీ స్థలం, ఉత్తరం : లేఅవుట్ రోడ్డు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కారిడార్ లిఫ్ట్ & మెట్లు.

సదరు మొత్తాన్ని ఋణగ్రహీతలు సొమ్ము తిరిగి చెల్లించడంలో విఫలమయినందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించినది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువుకొనవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు పైన తెలిపిన ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనత తీసుకొని ఉన్నారు.
కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ పైన పేర్కొనబడిన విధంగా చెల్లించవలసిన బకాయి సొమ్ములకు మరియు ఖర్చులు దాని మీద భవిష్య వడ్డీతో సహా ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
తేది.22.07.2026న నా స్వహస్తములతో కంపెనీ ముద్రతో జారీచేయబడినది.

తేది : 22.07.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విశాఖపట్నం ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భోగాపురం బ్రాంచ్ (28521)
రాజుల వీధి, NH-16, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా, ఆం.ప్ర-535216.
ఫోన్ : 08965-240455, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి : ubin0828521@unionbankofindia.bank.in

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

టు,
ఋణగ్రహీత: 1) శ్రీమతి దాడి సుష్మ, భర్త: దాడి సాయి త్రినాధ్ నాయుడు, 55-2-37/3, పాత వెంకోజీపాలెం, H B కాలనీ, M V V ప్రెసిడెన్సీ ఎదురుగా, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 022.
సహ-ఋణగ్రహీతలు: 2) శ్రీ దాడి సాయి త్రినాద నాయుడు, తండ్రి: లేటు పరదేశి నాయుడు, 55-2-37/3, పాత వెంకోజీపాలెం, H B కాలనీ, M V V ప్రెసిడెన్సీ ఎదురుగా, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 022. 3) శ్రీ అదాడి వెంకట రమణ, తండ్రి: ఎ. సముద్రాల నాయుడు, 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్ట్ దగ్గర, సెక్టార్-5, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 077. 4) శ్రీమతి అదాడి ఆది మంగేశ్వరి దేవి, భర్త: ఎ. వెంకట రమణ, 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్ట్ దగ్గర, సెక్టార్-5, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్-530 077.
డియర్ సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.
పైన తెలిపిన చిరునామాదారులు నెం.1, 2, 3 & 4 అయిన మీరు మా భోగాపురం (28521) బ్రాంచ్ లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది.29.06.2026 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. మీ నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది.15.07.2026 నాటికి రూ.23,76,121.53 (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఇరవై ఒక్క రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ URI మరియు ఖర్చులతో కలిపి మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.
పైన పేర్కొన్న చిరునామాదారు నెం.1, 2, 3 & 4 వారికి సంబంధించి బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి వివరములు దిగువున తెలుపబడినవి:

| ఋణ సౌకర్యం | అకౌంట్ నెంబరు | బకాయి మొత్తం రూ.లలో | వర్తించని వడ్డీ రూ.లలో | బ్యాంకు విధించిన ఖర్చు/ఛార్జీలు | మొత్తం బకాయిలు (రూ.లలో) |
| --- | --- | --- | --- | --- | --- |
| PROPERTY TERM LOAN (ABPTL) | 285230100007480 | 22,86,005.65 | 90,115.88 | 0.00 | 23,76,121.53 |
| మొత్తం బకాయి | | | | | 23,76,121.53 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీమతి దాడి సుష్మ, శ్రీ దాడి సాయి త్రినాద నాయుడు & శ్రీ అదాడి వెంకట రమణ వారు తేది.17.10.2017 న దిగువ పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంక్ ఇండియా వారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

స్థిరాస్తుల వివరములు
ఆస్తి-1: షెడ్యూల్-ఎ: విజయనగరం SRO మరియు విజయనగరం మున్సిపాలిటీ యొక్క పరిధి, కాస్పా వార్డు, కనుకుర్తి వీధి వద్ద టి ఎస్ నెం.334 & 335 నందు మొత్తం విస్తీర్ణం 511 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఏరియా 41.88 చ॥గ॥లులోని ఖాళీ భూమి పాత డి నెంలు.19-5-31, 19-5-32B & 19-5-32 తో కలదు. హద్దులు: ఉత్తరం: కనుకుర్తివారి వీధి, తూర్పు: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, దక్షిణం: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, పడమర: శ్రీ K S మాధవ రావు మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ ఆస్తిలో నిర్మించిన "సాయి సుందరం" అను రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో సహా) RCC రూఫ్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.302 కలదు. హద్దులు: ఉత్తరం: మెట్లు, తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.303, పడమర: ఓపెన్ టు స్కై.
ఆస్తి-2: షెడ్యూల్-ఎ: విజయనగరం SRO మరియు విజయనగరం మున్సిపాలిటీ యొక్క పరిధి, కాస్పా వార్డు, కనుకుర్తి వీధి వద్ద టి ఎస్ నెం.334 & 335 నందు మొత్తం విస్తీర్ణం 511 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఏరియా 52.55 చ॥గ॥లులోని ఖాళీ భూమి పాత డి నెంలు.19-5-31, 19-5-32B & 19-5-32 తో కలదు. హద్దులు: ఉత్తరం: కనుకుర్తివారి వీధి, తూర్పు: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, దక్షిణం: M/s కృష్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్ వారి స్థలం, పడమర: శ్రీ K S మాధవ రావు మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ ఆస్తిలో నిర్మించిన "సాయి సుందరం" అను రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1380 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో సహా) RCC రూఫ్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301 కలదు. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై.
ఆస్తి-3: షెడ్యూల్: విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం ఎస్.ఆర్.ఓ., గాజువాక మండలం, జి.వి.ఎమ్.సి. పరిధి, అగనంపూడి గ్రామం మరియు తాలూకా, సర్వే నెం.36/28 వద్ద విస్తీర్ణం 650 చ॥గ॥లులోని ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: మట్ట చిన్నమ్మి మరియు ఇతరుల మిగిలిన స్థలం, తూర్పు: ఎ.ఎస్. సత్యనారాయణ గారి ఆర్.సి.సి. ఇల్లు, దక్షిణం: మట్ట చిన్నమ్మి మరియు ఇతరుల మిగిలిన స్థలం, పడమర: 40 అ॥ల వెడల్పు గల రోడ్డు.
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.23,76,121.53 (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఇరవై ఒక్క రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ URI మరియు ఖర్చులతో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై మీరు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.
తేది: 15.07.2026, స్థలం: భోగాపురం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

25-7pg10.qxd:25-7pg10.qxd 1/1/02 6:17 AM Page 1



# నేడు జింబాబ్వేతో రెండో టి20



## యువ ప్లేయర్‌పై వేటు
## భారత్ తుది జట్టులో ముగ్గురికి నిరాశే

**న్యూఢిల్లీ:** జింబాబ్వే పర్యటనను విజయంతో ఘనంగా ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఈ నెల 25వ తేదీన హరారే వేదికగా జరిగే రెండో టి20లో ఆతిథ్య జింబాబ్వేతో అమీతుమీ తేల్చుకోనుంది. తొలి టి20 తరహాలోనే ఏకపక్ష విజయంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో భారత్ ఉంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలని భారత్ భావిస్తోంది. మరోవైపు రెండో ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉంచుకోవాలనే పట్టుదలతో జింబాబ్వే ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి టి20 జరిగిన హరారే వేదికగానే ఈ మ్యాచ్ జరగనుండటంతో టీమిండియా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కానీ తన అరంగేట్ర మ్యాచ్‌లో విఫలమైన అశోక్ శర్మ(0/29)ను తప్పించి మరో యువ పేసర్ యశ్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వొచ్చు. ఈ ఒక్కటి మినహా ఎలాంటి మార్పు జరిగే అవకాశం లేదు. దాంతో సూర్యాన్ష్ షెడ్గే, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, హర్ష్ దూబేలకు నిరాశే ఎదురు కానుంది. అభిషేక్ శర్మ మాత్రం తొలి టి20లో దారుణంగా విఫలమయ్యాడు. అతను సత్తా చాటాల్సి ఉంది. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ పర్వాలేదనిపించగా, మిగతా బ్యాటర్లకు అవకాశం దక్కలేదు. తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్ లోయరార్డర్‌లో ఆడనున్నారు. మయాంక్ యాదవ్ పేస్ విభాగాన్ని నడిపించనున్నాడు. రెండేళ్ల విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన మయాంక్ యాదవ్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతనికి తోడుగా ప్రిన్స్ యాదవ్ కూడా సత్తా చాటాడు. కానీ తొలి మ్యాచ్ అనే బెరుకో ఏమో కానీ అశోక్ శర్మ ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. అతనికి మరో అవకాశం ఇస్తారా? లేక యశ్ ఠాకూర్ ఆడిస్తారా? అనేది చూడాలి. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రవి బిష్ణోయ్ ఆడనున్నాడు.

**కాగా భారత్‌తో రెండో టి20 తుది జట్టు(అంచనా)**
అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, అశోక్ శర్మ/యశ్ ఠాకూర్.

## వరల్డ్ కప్‌లో.. మహిళల ఎయిర్ పిస్టల్‌లో భారత్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ రైఫిల్/పిస్టల్/షాట్‌గన్ టోర్నమెంట్‌లో, మహిళల పిస్టల్ ఈవెంట్‌లో షూటర్ టీమ్ రజత పతకాన్ని కైవసం చేసుకుని, ఈ టోర్నమెంట్‌లో భారతదేశానికి తొలి పతకాన్ని అందించింది. శుక్రవారం చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో భారత్ టీం ఈ విజయాన్ని సాధించింది. 22 యేళ్ల క్రీడాకారిణి ఫైనల్‌లో 243.4 పాయింట్లు సాధించి, చైనాకు చెందిన ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ కియాన్‌క్సున్ యావో (243.6 పాయింట్లు) చేతిలో 0.2 పాయింట్ల తేడాతో ఓడిపోయింది. ఇరాన్‌కు చెందిన హనియే రోస్తామియాన్ కాంస్యం గెలుచుకుంది. ఈలోగా, 137.6 పాయింట్లతో ఏడవ స్థానంలో నిలవడంతో సురుచి ఫోగట్ వరల్డ్ కప్ సర్క్యూట్‌లో తన విజయ పరంపరకు తెరపడింది. గతేడాది నుంచి ఆమె నాలుగు వరల్డ్ కప్, వరల్డ్ కప్ ఫైనల్ టైటిళ్లను గెలుచుకుంది. అంతకుముందు, రెండుసార్లు ఒలింపియన్‌గా నిలిచిన మను భాకర్, ఆర్‌పిఒ అథ్లెట్‌గా పోటీపడి, క్వాలిఫికేషన్ రౌండ్‌లో 582 పాయింట్ల స్కోరుతో ఓవరాల్‌గా నాలుగో స్థానంలో నిలిచింది. 579 పాయింట్లతో ఫైనల్స్‌కు అర్హత సాధించిన సురుచి టీమ్ వరుసగా ఏడవ, ఎనిమిదవ స్థానాల్లో నిలిచారు. తొలి ఐదుషాట్ల సిరీస్ తర్వాత, అనుభవజ్ఞురాలైన సురుచి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉండగా, సైన్యం ఐదవ స్థానంలోనిలిచింది. అయితే, ఐదు షాట్‌ల రెండవ సిరీస్‌లో అద్భుతమైన 51.9 స్కోరు సాధించడంతో, సైన్యామ్ 101.6 పాయింట్ల ఓవరాల్ స్కోరుతో యావోతో కలిసి అగ్రస్థానానికి చేరుకుంది. ఆ తర్వాత 16 షాట్‌ల తర్వాత, సైన్యామ్ యావో కంటే 1.2 పాయింట్లు వెనుకబడింది. కానీ అద్భుతమైన సంయమనం ప్రదర్శించి ఆ అంతరాన్ని క్రమంగా తగ్గించుకుంటూ వచ్చి, చివరికి కేవలం 0.2 పాయింట్ల తేడాతో వెనుకబడి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.

## ప్రపంచ స్క్వాష్.. సెమీఫైనల్స్‌కు అనాహాత్



**న్యూఢిల్లీ:** భారత టాప్ సీడ్ అనాహత్ సింగ్, ఈజిప్టుకు చెందిన హబీబా రిజ్క్‌ను ఓడించి, 2026 ప్రపంచ జూనియర్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లలో తన అద్భుతమైన ప్రచారాన్ని కొనసాగిస్తూ సెమీ ఫైనల్స్‌లో అర్హతతో స్థానం సంపాదించుకుంది. మహిళల ప్రపంచ 20వ ర్యాంకర్ అనాహత్ శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో హబీబాను 11-7, 11-5, 6-11, 11-9 తేడాతో ఓడించింది. ఆమె ప్రపంచ జూనియర్స్ టోర్నమెంట్‌లో వరుసగా రెండు సెమీఫైనల్స్‌కు చేరిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలవడమే కాకుండా, టైటిల్ గెలుచుకోవడానికి బలమైన ఫేవరెట్‌గా నిలిచింది. మరోవైపు, చైనాకు చెందిన హాంకాంగ్ క్రీడాకారిణి హెలెన్ టాంగ్, బెల్జియం క్రీడాకారిణి సవన్నా మోక్సామ్‌లపై వరుస గేమ్‌లలో విజయం సాధించిన తర్వాత బార్బ్ సమేహ్, మాలికా ఎల్కరక్సీ ముందంజ వేశారు. అలాగే, ఈజిప్ట్‌కు చెందిన రెండో సీడ్ ఆడమ్ హవాల్, సౌదీ అరేబియాకు చెందిన మహమ్మద్ అల్నాస్‌ఫాన్‌పై 3-1 తేడాతో గెలిచి ముందంజ వేశాడు.

పురుషుల విభాగంలో, ఫ్రాన్స్‌కు చెందిన అమీర్ ఖలీద్‌జౌసెలిన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో ఈజిప్ట్‌కు చెందిన మర్వాన్ అస్సల్ చివరి నాలుగు స్థానాల్లోకి ప్రవేశించాడు. అతనితో పాటు, అతని స్వదేశీయుడు మరియు నెం. 2 సీడ్ అయిన రుఖయ్యా సలేం కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. మలేషియాకు చెందిన విట్నీ విల్సన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో ఐదు గేమ్‌ల పాటు సాగిన మ్యాచ్‌లో సలేం ముందంజ వేసింది.

## కామన్వెల్త్ గేమ్స్.. సెమీఫైనల్‌కు శ్రీహరి



**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ 2026లో శ్రీహరి నటరాజ్ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. గ్లాస్గోలో శుక్రవారం జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్‌లో భారత క్రీడాకారుడు శ్రీహరి సెమీఫైనల్‌కు అర్హత సాధిం చాడు. 25 ఏళ్ల అతను తన హీట్‌లో 25.52 సమయంతో ఐదవ స్థానంలో నిలిచాడు, కానీ ఐదు హీట్‌ల మొత్తం పాయింట్లలో 14వ స్థానంలో నిలిచి తదుపరి దశకు అర్హత సాధించాడు. ఇంగ్లాండ్‌కు చెందిన ఆలివర్ మోర్గాన్ 24.91 సెకన్ల సమయంతో నటరాజ్ హీట్ 4ను గెలుచుకున్నాడు. దక్షిణాఫ్రికాకు చెందిన పీటర్ కోట్జీ 24.45 సెకన్ల గేమ్స్ రికార్డు సమయంతో మొదటి రౌండ్ తర్వాత అత్యంత వేగంగా నిలిచాడు. అంతకుముందు, భారత క్రీడాకారులు ఆర్వీవీబీకే బుడిగిన, ఇమామ్ అలీ పురుషుల 100 ఫ్రీస్టైల్ ఎస్13 హీట్స్‌లో వరుసగా మూడవ, ఎనిమిదవ స్థానాల్లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. బుడిగిన 57.10 సమయంతో ముగించగా, అతని సహచరుడు అలీ 1:05.32 సమయాన్ని నమోదు చేశాడు. స్కాట్లాండ్‌కు చెందిన స్టీఫెన్ క్లెగ్ 56.57 సమయంతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ హీట్‌లో పాల్గొన్న ఎనిమిది మంది ఫైనల్‌కు అర్హత సాధించారు.

## పురుషుల పారా పవర్ లిఫ్టింగ్.. నాలుగో స్థానంలో అశోక్



**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ 2026 రెండవ రోజున జరిగిన పురుషుల లైట్‌వెయిట్ పారా పవర్‌లిఫ్టింగ్ ఈవెంట్‌లో భారత క్రీడాకారుడు అశోక్ నాలుగో స్థానంలో నిలిచి, పతకాన్ని తృటిలో కోల్పోయాడు. గ్లాస్గోలో శుక్రవారం భారతదేశానికి తొలి పతకాలు అందించే ఈవెంట్లలో ఒకదానిలో పోటీపడిన అశోక్, తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 200 కేజీల బరువును ఎత్తి, 143.8 పాయింట్లను సాధించి, పతకానికి కొద్ది దూరంలో నిలిచాడు. అతను మొదట 195 కిలోల బరువును విజయవంతంగా ఎత్తి, రెండవ ప్రయత్నంలో 200 కిలోలకు పెంచాడు. ఆ భారత క్రీడాకారుడు 205 కిలోల వద్ద చివరి ప్రయత్నం చేసినప్పటికీ, ఆ బరువును ఎత్తలేకపోయాడు. స్వదేశీయుడైన పరంజీత్ కుమార్ తన తొలి ప్రయత్నంలో 176 కేజీలు ఎత్తి 135.6 పాయింట్లతో ఏడవ స్థానంలో నిలిచాడు. అతను 179 కేజీల వద్ద తన రెండవ మరియు మూడవ ప్రయత్నాలలో విఫలమై, కేవలం ఒకే చెల్లుబాటు అయ్యే లిఫ్ట్‌తో పోటీని ముగించాడు. ఈ ఈవెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిలో ఇంగ్లండ్‌కు చెందిన మార్క్ స్వాన్ ఒకరు. అతను 222 కిలోల బరువును విజయవంతంగా ఎత్తి కొత్త యూరోపియన్ రికార్డును నెలకొల్పాడు. మరోవైపు, టీమ్ ఫైనల్‌లో భారత పురుషుల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ జట్టు తమ అద్భుత ప్రదర్శనను కొనసాగించింది. తపన్ మొహంతి, యోగేశ్వర్ సింగ్, తాపేశ్వర్నాథ్ దాస్ మరియు స్వాతిష్ కేపీల బృందం ఫ్లోర్ ఎక్సర్‌సైజ్ (32.250), పోమెల్ హార్స్ (31.250), రింగ్స్ (36.050) మరియు వాల్ట్ (37.750) విభాగాలలో తమ ఉపవిభాగాలను పూర్తి చేసిన జట్లలో అగ్రస్థానంలో నిలిచారు,

## మార్కెట్లలో వరుసగా ఐదో రోజు నష్టాలు

### సెన్సెక్స్ 332 పాయింట్లు, నిఫ్టీ 102 పాయింట్లు డౌన్



**ముంబయి,జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ట్రేడింగ్‌లో ఇంట్రాడే కనిష్ట స్థాయిల నుంచి కొంత కోలుకున్నప్పటికీ, చివరికి వరుసగా ఐదో రోజు నష్టాలతో ముగిశాయి. ముడి చమురు ధరలపై ఆందోళనలు, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్ఇ సెన్సెక్స్ 331.62 పాయింట్లు లేదా 0.43 శాతం క్షీణించి 76,059.77 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 102.15 పాయింట్లు పడిపోయి 23,767.45 వద్ద స్థిరపడింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ మొత్తం 2.67 శాతం, నిఫ్టీ 2.32 శాతం మేర నష్టపోయాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.16 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 0.23 శాతం కీణించాయి. మార్కెట్ బ్రెడ్త్ మాత్రం సానుకూలంగా నమోదైంది. ఎన్ఎస్ఇలో 1,703 షేర్లు లాభపడగా, 1,596 షేర్లు నష్టపోయాయి. 126 షేర్లు యథాతథంగా ముగిశాయి. కమోడిటీ మార్కెట్లో సెప్టెంబర్ డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 97.48 డాలర్లకు తగ్గింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. గత ముగింపు 96.73 తో పోలిస్తే 96.56కు బలపడింది. బంగారం ధరలు ఎంసిఎక్స్‌లో స్వల్ప లాభాలతో ట్రేడయ్యాయి. 0.3శాతం బలపడి రూ.1,43,308కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. యూరప్ మార్కెట్లు లాభాల్లో ట్రేడవగా, ఆసియా మార్కెట్లు ఎక్కువగా నష్టాల్లో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు, ఎర్ర సముద్రంలో హౌతీ మిలిటెంట్ల దాడులు, హార్ముజ్ జలసంధిపై ఉద్రిక్తతలు ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. ఇదే సమయంలో అమెరికాఇరాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణలు, అమెరికా విధించిన కొత్త దిగుమతి సుంకాలు కూడా ఇన్వెస్టర్లలో ఆందోళన పెంచుతున్నాయి.కార్పొరేట్ రంగంలో ఇన్ఫోసిస్ షేరు 0.80 శాతం పడిపోయింది. కంపెనీ తొలి త్రైమాసిక నికర లాభం తగ్గినా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుల్లో బలమైన ఆర్డర్లు లభించాయని యాజమాన్యం తెలిపింది. లారస్‌ల్యాబ్స్, వెండ్ట్, అతుల్, ఐఈఎక్స్, ఎపిఎఆర్ ఇండస్ట్రీస్ వంటి కంపెనీల షేర్లు లాభపడగా, మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, రూట్ మొబైల్, ఫ్రాక్టల్ అనలిటిక్స్ షేర్లు గణనీయంగా పడిపోయాయి.

## మార్కెట్‌లోకి బ్రెజ్జా కొత్త వెర్షన్



**ముంబయి,జులై 24:** మారుతి సుజుకి భారత మార్కెట్లో కొత్త బ్రెజ్జా ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను అధికారికంగా విడుదల చేసింది. కొత్త డిజైన్, మరిన్ని ప్రీమియం ఫీచర్లు, మెరుగైన భద్రతా వ్యవస్థతో ఈ ఎస్‌యూవీని తీసుకొచ్చింది. బ్రెజ్జా ఎల్ఎక్స్‌ఐ, విఎక్స్‌ఐ, జడ్ఎక్స్‌ఐ అనే నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. రూ.11,000 టోకెన్‌తో బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. డిజైన్ పరంగా ముందు భాగంలో కొత్త గ్రిల్, రీడిజైన్‌చేసిన బంపర్, కొత్త ఎల్ఇడి హెడ్‌ల్యాంప్స్, డీఆర్ఎల్స్ ఆకట్టుకుంటున్నాయి. కొత్త అలాయ్ వీల్స్‌తో పాటు వెనక భాగంలో టెయిల్ ల్యాంప్ డిజైన్‌ను కూడా మార్చారు. క్యాబిన్‌లో బ్లాక్‌బ్రౌన్ డ్యూయల్ టోన్ థీమ్‌ను కొనసాగిస్తూ 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, అలెక్సా సపోర్ట్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, ఆటో క్లైమేట్ కంట్రోల్, 360 డిగ్రీ కెమెరా వంటి ప్రీమియం ఫీచర్లను జోడించారు. భద్రతకు కూడా కంపెనీ పెద్దపీట వేసింది. అన్ని వేరియంట్లలో 6 ఎయిర్‌బ్యాగ్స్, ఇఎస్‌పి, హిల్ హోల్డ్ అసిస్ట్, ఎబిఎస్‌ఇబిడి, చైల్డ్ సీట్ మౌంట్స్, టిపిఎంఎస్, బ్లైండ్ స్పాట్ వార్నింగ్, రియర్ క్రాస్ ట్రాఫిక్ అలర్ట్, సేఫ్ ఎగ్జిట్ వార్నింగ్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సర్లు వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ కొత్త బ్రెజ్జాకు భారత్ ఎన్‌సిఎపిలో 5స్టార్ సేఫ్టీ రేటింగ్ కూడా లభించింది. ఇంజిన్ పరంగా 1.5లీటర్ పెట్రోల్, 1.0లీటర్ టర్బో పెట్రోల్, సీఎన్‌జీ అనే మూడు ఆప్షన్లు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. పెట్రోల్ మోడళ్లకు 6స్పీడ్ మాన్యువల్, 6స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌లు అందుబాటులో ఉంటాయి. సిఎన్‌జీ వేరియంట్‌కు మాన్యువల్ గేర్‌బాక్స్ మాత్రమే ఉంటుంది.

## శ్రీరామ్ ఫైనాన్స్ లాభం రూ.3,445 కోట్లు




**ముంబయి,జులై 24:** ప్రైవేట్ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థ శ్రీరామ్ ఫైనాన్స్ తొలి త్రైమాసికం బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. కంపెనీ ఏకీకృత నికర లాభం, నికర వడ్డీ ఆదాయం గణనీయంగా పెరగగా, ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. వ్యాపార అవసరాల కోసం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో రుణ పత్రాల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.జూన్‌తో ముగిసిన త్రైమా సికంలో కంపెనీ స్టాండ్‌అలోన్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 59.8శాతం పెరిగి రూ.3,445 కోట్లకు చేరింది. గత యేడాది ఇదే కాలంలో ఇది రూ.2,156 కోట్లు కాగా, గత త్రైమాసికంలోని రూ.3,014 కోట్లతో పోలిస్తే 14.3 శాతం వృద్ధి నమోదైంది.కంపెనీ నికర వడ్డీ ఆదాయం గత యేడాది రూ.6,026 కోట్ల నుంచి 33.7 శాతం పెరిగి రూ.8,056 కోట్లకుచేరింది. గత త్రైమాసికం లోని రూ.6,899 కోట్లతో పోలిస్తే 16.8 శాతం అధికంగా నమోదైంది. సమయంలో నికర వడ్డీ మార్జిన్ గత యేడాది 8.11 శాతం నుంచి 9.04 శాతానికి పెరిగింది. మార్చి త్రైమాసికంలో ఇది 8.61 శాతంగా నమోదైంది.కంపెనీ ఆపరేటింగ్ లాభం కూడా వార్షిక ప్రాతిపదికన 45.2 శాతం పెరిగి రూ.6,085 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.4,192 కోట్లు కాగా, గత త్రైమాసికంతో పోలిస్తే 14.3 శాతం వృద్ధి నమోదైంది. స్థూల నిరర్థక ఆస్తులు 4.64 శాతంగా నమోదయ్యాయి. గత యేడాది ఇదే కాలంలో ఇవి 4.53 శాతం, మార్చి త్రైమాసికంలో 4.58 శాతంగా ఉన్నాయి.నికర నిరర్థక ఆస్తులు గత యేడాది 2.57 శాతం నుంచి 2.33 శాతానికి మెరుగుపడ్డాయి. మార్చి త్రైమాసికంతో పోలిస్తే ఈ స్థాయి యథాతథంగా కొనసాగింది. రుణ పత్రాల ద్వారా నిధుల సమీకరణకు బోర్డు ఆమోదంవ్యాపార విస్తరణ, నిధుల అవసరాల దృష్ట్యా ఆగస్టు 1 నుంచి అక్టోబర్ 31 వరకు దేశీయ, విదేశీ మార్కెట్లలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో రిడీమబుల్ నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్లు (ఎన్సీడీ), సబార్డినేటెడ్ డిబెంచర్లు, బాండ్లు, నోట్లు మరియు ఇతర రుణ సాధనాల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రణాళికకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.అదనంగా, జపాన్‌కు చెందిన ఎంయుఎఫ్‌జి సంస్థకు చేసిన ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.37,451 కోట్లను కంపెనీ ఈ త్రైమాసికంలో వినియోగించినట్లు వెల్లడించింది. మిగిలిన రూ.2,167 కోట్లను లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టినట్లు తెలిపింది.

## రూ.81 వేల కోట్లతో ఆర్గనాన్ కొనుగోలుకు సన్‌ఫార్మా డీల్

**ముంబయి,జులై 24:** భారత ఔషధ దిగ్గజం సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ ప్రతిపాదించిన అమెరికాకు చెందిన ఔషధ సంస్థ ఆర్గనాన్ కొనుగోలు ఒప్పందానికి ఆ సంస్థ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపారు. దీంతో సన్ ఫార్మా చరిత్రలోనే అతిపెద్ద కొనుగోలు ప్రక్రియ పూర్తి దిశగా మరో కీలక ముందడుగు పడింది.ఈయేడాది ఏప్రిల్‌లో ప్రకటించిన ఈ ఒప్పందం మొత్తం విలువ అప్పులతో కలిపి సుమారు 9.4 బిలియన్ డాలర్లు అంటే సుమారు దాదాపు రూ.81 వేలకోట్లకు పైగా ఉంది. అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు సహా మిగిలిన అన్ని ప్రక్రియలు పూర్తయితే ఈ కొనుగోలు 2027 ఆరంభంలో పూర్తయ్యే అవకాశం ఉందని సన్ ఫార్మా తెలిపింది. ప్రస్తుతం ఈ గడువులో ఎలాంటి మార్పు లేదని కంపెనీ స్పష్టం చేసింది.2014లో రాన్‌బాక్సీ ల్యాబొరేటరీస్ కొనుగోలును అధిగమిస్తూ, ఆర్గనాన్ కొనుగోలు సన్ ఫార్మా చరిత్రలోనే అతిపెద్ద విలీన ఒప్పందంగా నిలవనుంది.ప్రత్యేక ఔషధాలు, జనరిక్ మందులకే పరిమితమైన వ్యాపారాన్ని మరింత విస్తరించి, ప్రపంచ వ్యాప్తంగా తమ ఉనికిని బలోపేతం చేయడమే ఈ కొనుగోలు వెనుక ప్రధాన ఉద్దేశమని సంస్థపేర్కొంది. ముఖ్యంగా మహిళల ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, ఇప్పటికే మార్కెట్లో స్థిరంగా ఉన్న ఔషధ విభాగాల్లో సన్ ఫార్మా మరింత బలమైన స్థానాన్ని సంపాదించనుంది. అలాగే అభివృద్ధి చెందినదేశాల మార్కెట్లలో కంపెనీఉనికి మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.మెర్క్ అండ్ కో. నుంచి 2021లో విడిపోయిన ఆర్గనాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా మహిళల ఆరోగ్య ఉత్పత్తులు, బయోసిమిలర్లు, ఇప్పటికే స్థిరపడిన పలు బ్రాండ్ ఔషధాలను విక్రయిస్తోంది.

## దేశీయ మార్కెట్‌కు హోండా 10 కొత్త టూవీలర్లు




**ముంబయి,జులై 24:** భారత మార్కెట్‌లో పట్టు మరింత పెంచేందుకు హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ఒకేసారి 10 కొత్త టూవీలర్లను ప్రకటించింది. వీటిలో ఏడు పూర్తిగా కొత్త మోడళ్లు, మూడు అప్‌డేటెడ్ బైక్‌లు ఉన్నాయి. స్కూటర్, రోడ్‌స్టర్, క్రూజర్, అడ్వెంచర్, ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇలా దాదాపు అన్ని సెగ్మెంట్లలోనూ కొత్త ఉత్పత్తులను తీసుకొచ్చింది. ధరలు, విడుదల తేదీలను దశలవారీగా ప్రకటించనున్నది. నగర ప్రయాణాలతో పాటు అడ్వెంచర్ రైడింగ్‌కు అనువుగా రూపొందించిన 160 సిసి స్కూటర్. 27 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్, 8.1 లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్ దీని ప్రత్యేకతలు. ఈ85 ఇంధనానికి సపోర్ట్ చేసే భారత తొలి స్కూటర్‌గా హోండా పేర్కొంది. సిబి 500 రెట్రో డిజైన్‌తో కూడిన ప్రీమియం రోడ్‌స్టర్. 501 సిసి సింగిల్ సిలిండర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాయ్, స్పోక్ ట్యూబ్‌లెస్, గ్రాఫిక్స్‌తో కూడిన స్పోక్ ట్యూబ్‌లెస్ అనే మూడు వేరియంట్లలో అందుబాటులోకి రానుంది. లైఫ్‌స్టైల్ క్రూజర్‌గా రూపొందించిన ఈ బైక్‌లో 286 సిసి లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ఉంది. స్టాండర్డ్, ఈక్లచ్ వేరియంట్లలో విడుదల కానుంది. రెబెల్ 300 డిజైన్‌కే పెద్ద ఇంజిన్‌ను జోడించారు. ఇందులో 471 సిసి ట్విన్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ఉంటుంది. ఎక్కువ పవర్ కోరుకునే క్రూజర్ ప్రియులను లక్ష్యంగా రూపొందించారు. ఆఫ్‌రోడ్, రోజువారీ ప్రయాణాలకు సరిపోయే డ్యూయల్ పర్పస్ బైక్. 293.5 సిసి ఇంజిన్, లాంగ్ ట్రావెల్ సస్పెన్షన్‌తో వస్తుంది. తక్కువ బరువు, సులభమైన హ్యాండ్లింగ్ దీని ప్రత్యేకత. ఎక్స్‌ఆర్300 ర్యాలీ బైక్ అడ్వెంచర్ టూరింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోడల్. క్యూసీ3 ఎలక్ట్రిక్ స్కూటర్‌తో కుటుంబ అవసరాలకు అనువైన ఈవీ స్కూటర్. 151 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్, 32 లీటర్ల స్టోరేజ్ సామర్థంతో వస్తుంది. అదనంగా సీబీ350, సీబీ350సీ, సిబి 350ఆర్ఎస్ మోడళ్లను కొత్త రంగులతో అప్‌డేట్ చేసింది.

## డిసిబి బ్యాంక్ నికర లాభం 35.5 శాతం పెరుగుదల




**ముంబయి,జులై 24:** ప్రైవేట్ రంగంలోని డిసిబి బ్యాంక్ మెరుగైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. రుణ నష్టాల కోసం చేసిన కేటాయింపులు (ప్రొవిజన్లు) గణనీయంగా తగ్గడం, నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎలు) నాణ్యత మెరుగుపడటంతో బ్యాంక్ లాభదాయకత పెరిగింది. ఈ త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం రూ.213 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.157 కోట్లతో పోలిస్తే 35.5 శాతం వృద్ధి సాధించింది. బ్యాంక్‌కు ప్రధాన ఆదాయ వనరైన నికర వడ్డీ ఆదాయం కూడా 17.7 శాతం పెరిగి రూ.684 కోట్లకు చేరింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.581 కోట్లుగా ఉంది.ఆస్తుల నాణ్యతలో కూడా మెరుగుదల కనిపించింది. స్థూల నిరర్థక ఆస్తుల (గ్రాస్ ఎన్‌పిఎ) నిష్పత్తి మార్చి చివరినాటి 2.45 శాతం నుంచి 2.43 శాతానికి తగ్గింది. అలాగే నికర ఎన్‌పిఎ నిష్పత్తి 0.89 శాతం నుంచి 0.84 శాతానికి తగ్గి బ్యాంక్ రుణాల నాణ్యత మెరుగుపడినట్లు వెల్లడించింది. రుణ నష్టాల కోసం చేసిన ప్రొవిజన్లు గత యేడాది రూ.115 కోట్ల నుంచి ఈసారి రూ.57 కోట్లకు తగ్గాయి. గత త్రైమాసికంలో నమోదైన రూ.69 కోట్లతో పోల్చినా ఇవి తగ్గడం బ్యాంక్ లాభాల పెరుగుదలకు తోడ్పడింది.వ్యాపార వృద్ధి కూడా బలంగా కొనసాగిందని బ్యాంక్ తెలిపింది. రుణాల పంపిణీ వార్షిక ప్రాతిపదికన 17 శాతం, డిపాజిట్లు 20 శాతం పెరిగాయి. బాసెల్3 ప్రమాణాల ప్రకారం మూలధన సమృద్ధి నిష్పత్తి 17.03 శాతంగా నమోదై, బ్యాంక్ ఆర్థిక స్థితి బలంగా ఉందని వెల్లడించింది. డిసిబి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ప్రవీణ్ కుట్టి మాట్లాడుతూ, డిపాజిట్లు, రుణాల వృద్ధి బలంగా కొనసాగుతోందన్నారు.

లాభదాయకతకు సంబంధించిన దాదాపు అన్ని సూచీల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందని, గత యేడాదితో పోలిస్తే పన్నుల అనంతర లాభం 36 శాతం పెరిగిందని తెలిపారు. అంతేకాకుండా, తక్కువ క్రెడిట్ ఖర్చులు, మెరుగైన రుణాల నాణ్యత కారణంగా బ్యాంక్ వరుసగా నాలుగో త్రైమాసికంలోనూ అత్యధిక త్రైమాసిక లాభాన్ని నమోదు చేసిందని, ఈక్విటీపై రాబడి కూడా మెరుగుపడిందని ఆయన వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.